



జ్ఞాన యోగం


విచారణ

భూమానంద భోధ ప్రకాశిక








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018966

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

శ్రీగురుపాదుకాభ్యాన్నమః

భూమానందబోధప్రకాశిక.

ఇది

సకలముముక్షుజనులకు నత్యంతోపకారముగా
విద్యారణ్య ప్రణీతపంచదశి జీవన్ముక్తప్రకాశిక
వాసిష్టరామాయణాది శ్రుతిస్మృతేతిహాస
పురాణరత్నముల సహాయముగాగొని
నెల్లజనులును బ్రహ్మవిద్య విస్పష్టంబుగాదెలిసి
సర్వసందేహముల నివారణముగునట్టుల శ్రీమత్ పరమ
హంసపరివ్రాజకాచార్య శ్రీమద్బ్రహ్మవాసిష్ట
సిద్ధాంత నిర్ధారకులగు
భూమానంద అవధూతస్వాములకున్ను
భూమానంద కనుపర్తి-వేంకటరామవిద్యానందనాథులకున్ను
ప్రియశిష్యుండగు హైదరాబాద్-గోషామహల్ నివాసులగు
బుద్ధవరపు- కోండలరాయచిదానంద
యోగులచే రచియింపబడి

చెన్నపురి
వావిళ్ల - సుబ్బరామయ్య అండుసన్ గార్ల
హిందూరత్నాకర ముద్రాక్షరశాలయందు
ముద్రింపింపంబడి ప్రకటింపంబడినె.

౧౯౦౧ - సం॥

వెల అణాలు - ౭.

శ్రీ ర స్తు.

శ్రీగురుపాదుకాభ్యాంనమః.

భూమానంద బోధ ప్రకాశిక.

హరిః ఓం॥ శ్రీమత్సదానంద మచింత్య మవ్యయం శ్రీమత్సదానంద మఖండ మద్వయం। శ్రీమత్సదానంద మనంతమచ్యుతం శ్రీత్సదానంద గురుంస్మరామి॥ *

ఇష్టదేవతానమస్కారము.

ఓంకార పంజరశుకీ ఓంకారార్థస్వరూపిణీ। కోండలరాయత్సిదానందం కరోతు ధవమంగళం ॥ ౧ ॥ భూమానందలహరి పరబ్రహ్మ స్వరూపిణి। కోండలరాయ త్సిదానందం కరోతు ధవమంగళం॥ ౨॥ అమ్నాయ భూతపరమ హంసరాజ శిఖామణే। కోండలరాయ త్సిదానందం కరోతు ధవమంగళం ॥ ౩ ॥ వేంకటరామ త్సిదానందం వేద వేదాంత భూషణం। కోండలరాయ త్సిదానందం కరోతు ధవమంగళం ॥ ౪ ॥ సనకాది సమారాధ్యా సర్వకామ్యార్థ దాయినీ। జననీతవ దాసానాం కరోతు ధవమంగళం॥ *

పారంపర్య గురుస్తోత్రము.

సత్సిదానంద రూపాయ సత్త్యైశ్వర్య ప్రదాయకా। వేదవేదాంత సూర్యాయ వసిష్ఠాఖ్య గురుంభజే॥ చైతన్య మేకంబ్రహ్మాంసర్వభూతాంత రాత్మకం। సర్వశృతి సిరోరత్నం కృష్ణంవందేజగద్గురుం॥ అజ్ఞానమూల హరణం అష్టైశ్వర్య ప్రదాయకం। అచ్యుతం బప్రమేయం శ్రీశంకరార్య గురుంభజే॥ విద్యానందం వేద్యరూపం విద్యాకారా వినాశినం। విద్యాప్రదం విద్యనిధిం విద్యారణ్య గురుంభజే॥ *

శ్రీమదఖిల వేదాగమ శ్రుతి స్మృతేతిహాస సత్ శాస్త్రార్థ సార

మనుగ్రహించి ముముక్షు జనోపకారముగా సర్వజనులకు స్పష్టముగా దెలియునట్లాంధ్ర భాషయందు ప్రబంధ రూపంబుగా భూమానంద బోధ ప్రకాశికయను గ్రంథము శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమద్బ్రహ్మ ద్వావిష్ఠ సిద్ధాంత నిర్ధారణులైన భూమానంద అన్నావధూత స్వాములకున్ను భూమానంద వేంకటరామ విద్యానంద నాథులకున్ను శిష్యుడగు కొండలరాయ శివానందయోగిచే రచియింపంబడి మోక్షైక ప్రధానమగు వైరాగ్య ప్రకరణము ముందుగా నారంభింపబడియె॥

వైరాగ్య ప్రకరణము.

సత్య జ్ఞానానందాద్వయ బ్రహ్మనిష్ఠయందుండు గురురాయని పాదపద్మములసన్నిధికి పూర్వజన్మ సుకృత పరిపాకంబున నొకసజ్జనుండు సకలమైన వేదశాస్త్రములం జదివి దేనిచేత తృప్తిగానక దైవ వశంబున స్వేచ్ఛగా నేతెంచి చూచి ఈమహానుభావునివలన నీసంసార సాగరమును తరింతునని యతనికి నిష్కాపట్య భక్తియుక్తుండై సాష్టాంగ నమస్కారముంజేసి లేచినిలచి నిటలతట ఘటితాంజలిపుటుండైయున్న శిష్యుని కరుణారస సముద్రుండగు గురుండు మెల్లన చల్లని చూపులంజూచి కూర్చుండ నియోగించి యోవత్సా నీభక్తి విశ్వాసంబులకు [illegible] సంతోషంబయ్యె నీవు మాసన్నిధికి యేమి యపేక్షించి వచ్చితివో వేడు మిచ్చెదమనిన శిష్యుండిట్లనియె. హే పరమగురూ ఈసంసార సాగరమందు బహుకాలమునుండి మునుగుచుం దేలుచుం దరిగానక శ్రమఁబొంది నేటికి భవసాగర తరణోపాయమగు తమపాదారవిందముల నాశ్రయించినవాడను నామొరవిని రక్షించెదుకర్తదేవరవారేయని త్రికరణ శుద్ధిగా చతుర్విధ శుశ్రూషలంజేయు శిష్యునింజూచి అవిద్యావరణ రహితవచనాన్నట్లు నాశీర్వదించి॥ శ్రుతి॥ తరతిశోకమాత్మవిత్॥ అని శ్రుతిప్రమాణము గనుక నాత్మజ్ఞానముచే దుఃఖమను సాగరము తరింతురని ప్రమాణము ఇందుకు జ్ఞానోపదేశమే చేయువలయును॥ శ్రుతి॥ జ్ఞానమేవా మోక్షః యాసియు॥ జ్ఞానంవినామె క్షో

నసిధ్యతి అనియు శ్రుతులు పలుకును ॥ యిందుకు సాధనము భక్తి వైరాగ్యములు గనుక యిందు వైరాగ్యము దెలియునా యనిన శిష్యుం డిట్లనియె. స్వామీ జ్ఞానమెరుంగ భక్తినెరుంగ వైరాగ్యమునెరుంగ దేవరవారే తెలిపి కడతేర్చ వలయుననిన శ్రీగురుం డిట్లనియె. ఓశిష్యా, మావాక్యములయందు మనస్సునుంచి ఇతరసంకల్పములనువిడిచి మేము చెప్పిన యర్థమువిని సంశయముగలచోట యడిగి తెలుసుకొనును నేకాగ్రచిత్తముగలవాడవైవినుము. వైరాగ్యమనగా ఈషణత్రయవర్జితుండై దేహాభిమానాది వాసనలను విడుచుటయే వైరాగ్యం బనంబడును. ఈషణత్రయమనగా ధనేషణ, ధారేషణ, పుత్రేషణ లనంబడును. ధనేషణ యెట్టిదనిన, ధనములేనికాలమందు లేకపోయెనను దుఃఖము, ధనార్జనకాలమందును దుఃఖము, వ్యయకాలమందు మిక్కిలి దుఃఖము, రాజచోర ధారాపుత్రాదు లెక్కడ నపహరింతురోయని సర్వదాదుఃఖము, కాబట్టి ఓయిశిష్యా ఈధనేషణ దుఃఖమును నివారింపజేయు వివేకము వాసిష్ఠరామాయణము ఉపశమప్రకరణములో జనకమహారాజు చేత చూపింప బడినది.

శ్లో॥ అద్యమే మహతాంమూర్ధ్ని తేదినైర్నిపతంత్యధః।
హంతవిత్త మహత్తాయాః క్వైషావిశ్వ స్తతాతవ॥

తా॥ ఈకాలమందు ధనసమృద్ధిచేత నధికులగు వారికంటె హెచ్చుగానుండు పురుషులు మరికొంచదినములకే ధనమంతనశించిపరమదరిద్రులై యుందురు అప్రకారముగా మనము చూచుచున్నాము గనుక ఓచిత్తమా నీకు ధనాధిక్యమందింత నమ్మకమెందుకు కలుగవలయును ఓచిత్తమా ఈధనమును శాశ్వతమనినమ్మి విఱ్ఱవీగతగదని భావము॥

శ్లో॥ క్వధనాని మహీపాలాం బ్రాహ్మణఃక్వ జగంతివా।
ప్రాక్తనాని ప్రయాతాని కేయంవిశ్వ స్తతాతవ॥

తా॥ నల హరిశ్చంద్ర మహారాజులయొక్క ధనసమృద్ధులు యెంతహెచ్చుగా నుండెను బ్రహ్మచేత నిదివరకు పుట్టింపబడిన లోకములు యెంతబాగా యుండెను అవియన్నియు యిప్పుడు యెక్కడికి

బోయెను వాటిలో కొంచమైన యిప్పుడు కానబడవుగదా గనుక యిప్పుడు కనబడే ఈధనమందు ఓమూర్ఖచిత్తమా నీకు యింత విశ్వాసమెందుకు ఈధనము స్వల్పకాలములోనే నశించిపోవును॥

శ్లో॥ కోటయో బ్రాహ్మణాంయాతాః గతాఃసర్గ పరంపరాః।
ప్రయతాః పాంశువ ద్భూపాః కాధృతి ర్మమ జీవితే॥

తా॥ అనేకలక్షల యుగములు జీవించుబ్రహ్మలు యింతవరకు అనేకకోట్లు నశించి పోయినారు అనేకకోట్ల సంవత్సరములు స్థిరముగానుండు బ్రహ్మాండములు లెక్కలేనివి నశించిపోయినవి యికను నలనహుష హరిశ్చంద్రాది రాజులు అనేకకోట్లు దుమ్మువలె యెగిరిపోయినారు ఈలాగునుండగా నాబ్రతుకు యెంతకాలము నిలచును దీనియందు నేను యెందుకు విశ్వాసము చేయవలయునని శ్రీరాముడు విచారించెను కాబట్టి ఓయిశిష్యా మనజీవితమిట్లుండ ఈ అనిత్యమైన ద్రవ్యమందుండు నీకోరిక్కను మంటగలపి శాశ్వితుడైన పరమాత్మను దెలుసుకొమ్మన శిష్యుండిట్లనియె. స్వామీ ధారేషణంబెట్టిదో దెలుపమన ధారేషణ దెలుప నుద్యోగించి గురుం డిట్లనియె॥

ధారేషణవివరణము.

ధారేషణ యెట్టిదనిన కామాతురుడై రక్తమాంస, మల, మూత్ర దుర్గంధములచే నింపబడ్డ యంగములుగల స్త్రీభోగములం జిక్కుబడి దుఃఖమునే యనుభవించుచు సుఖమని మాటిమాటికి తలంచుచు వీరిని పోషించుటకై శునక సూకరాదులవలె సిగ్గువిడచి కృషి వాణిజ్య సేవకాది అధర్మ నీచవృత్తుల కొడంబడు మూఢు లయవివేకమే ధారేషణ మనంబడును. కాబట్టి ఓయిశిష్యా స్త్రీవిషయమైన సంతోషమును నివర్తింపజేయు వివేకము వాసిష్ఠరామాయణములో చెప్పియున్నారు॥

శ్లో॥ మాంసపాం చాలికాయాస్తు యంత్రలోలేంగపంజరే।
స్నాయ్వస్థి గ్రంథిశాలిన్యాః స్త్రియాః కిమివశోభనం॥

తా॥ నరములు యెముకలు వీటియొక్క గ్రంధులుగల స్త్రీయనే మాంసపు బొమ్మయొక్క యంత్రముచేత చలించు శరీర పంజర

మందు యేమి మంచికలదు దీనిచూచి యేల మోహించెదరు అని చెప్పి యున్నారు॥

శ్లో॥ త్వఙ్మాంస రక్తభాష్పాంబు పృథక్కృత్వా విలోచనే ।
సమాలోకయ రమ్యంచే త్కింముదా పరిముహ్యసి ॥

తా॥ ఓరిమూర్ఖుడా స్త్రీలయొక్క నేత్రములను చూచి మిగుల మురియుచున్నావు ఈనేత్రముయొక్క స్వరూపమును విచారించి చూడుము ఈనేత్రము చర్మము, మాంసము, రక్తము, నీరు, వీటియొక్క సంయోగముచేత నేర్పడినవి ఈవస్తువులను ప్రత్యేకముగా విచారించితే యేమైన మంచియున్నదా అంతయు అసహ్యముగానే యుండును గనుక కనులనుజూచి మోహమును పొందకుము॥

శ్లో॥ మేరుశృంగతటోల్లాసి గంగాజలరయోరమా । దృష్ట్వా యస్మిన్ స్తనేముక్తా హారస్యోల్లాసశాలితా । స్మశానేషుదిగంతేషుస్సఏవలలనా స్తనః। శ్వభిరాస్వాద్య తేకాలే లఘుపిండఇవాంధసః॥

తా॥ మేరుపర్వతముయొక్క శిఖరమందు ఆకాశగంగాప్రవాహము యేప్రకారము ప్రకాసించుచుండునో నాప్రకారమే స్త్రీలయొక్క స్తనమండలమందు ముత్యాలహారము ప్రకాశించుచున్నదని చూచి నిండా ఆనందమునుపొందుచున్నావు ఈస్త్రీ స్తనమేచివరకు స్మశానములోపడి అన్నపుముద్దవలె కుక్కలచేత కవిశికవిశి ఘాతింపబడును యిట్టిఅంత్యపు స్థితిని ఆలోచించగా స్త్రీ స్తనమందు ఏమిసుందరమున్నదో తెలియవలయును॥

శ్లో॥ కేశకజ్జలధారిణ్యోదుస్స్పర్శాలోచనప్రియాః । దుష్కృతాగ్నిశిఖానార్యోదహంతితృణవన్నరం॥

తా॥ జనులయొక్క పాపములచేత సంపాదింపబడిన దీపజ్వాలలేస్త్రీలు దీపములకు నల్లనికొనలున్నట్లుఈస్త్రీలకు నల్లనిదలవెంట్రుకలుకలవు దీపములుముట్టుకుంటె కాల్చును స్త్రీలుముట్టుకుంటె అంటుకొనివచ్చి బ్రతికినంతకాలము బాధించుచుందురు. సామాన్యముగాను

కునప్పుడు దీపములవలె సొగసుగాకనపడుచుందురు తమతోచేరినమ
నుష్యులను దీపములు గడ్డికుప్పలనుదహించినట్లు కాల్చుచుందురు॥

శ్లో॥ జ్వలతామతిదూరేపి సరసాలపినీరసాః । స్త్రియో
హినరకాగ్నీనా మింధనంచారుధారుణం॥ *

తా॥ అతిదూరమందనగా యమలోకమునందు మండుచుండె
నరకములనే యగ్నులకుస్త్రీలనేపదార్థములు తడిగలిగినవిగా నున్నప్ప
టికి వెంటనేపోయిన మంచికట్టెలని నెంచతగియున్నవి అనగా నరకా
గ్నులను మండింపజేయుటకు స్త్రీలుమంచియెండుకట్టెలవంటివారని భా
వము॥

శ్లో॥ కామన్మహాకిరాతేనవికీర్ణానుగ్ధచేతసాం। నార్యోనర
విహంగానా మంగబంధనవాగురాః॥ *

తా॥ మన్మథుడనేకిరాతునిచేత తెలివిలేనిమనుష్యులనే పక్షుల
నుపట్టుటకుగాను స్త్రీలనే వలలు అంతటవ్యాపింపబడినవి అనగాస్త్రీల
యందాసక్తిగలవారు వలలోజిక్కినపక్షులవలె నిండాబాధపడి స్వ
రూపమునునశింపజేసుకొందురుగనుక యెంతమాత్రము స్త్రీలయందా
సక్తిని పొందకూడదనిభావము॥

శ్లో॥ సర్వేషాందోషరత్నానాం । సుసముద్గికమానయా।
దుఃఖశృంఖలయానిత్యామలమస్తుమమస్త్రియా॥ *

తా॥ రత్నములకుభరణివలెనె సమస్తపాపములకు నిధానమ
గుస్త్రీలు దుఃఖమువలనపుట్టినకాలి సంకెలలవంటివారు యిట్టిస్త్రీలతో
పొత్తుచాలును వీరితోపొత్తుచాయగూడదు॥

శ్లో॥ ఇతోమాంసమితోరక్త । మితో స్త్రీనతివాసరైః ।
బ్రహ్మాన్కతిపయ్యైరేవ । యాతిస్త్రీవిశరారుతాం॥

తా॥ యిచ్చటరక్తమున్నది యిచ్చటమాంసమున్నది యిచ్చట
యెముకలున్నవిఅని ఈప్రకారంవిచారించగా కొన్నిదినములలోనె స్త్రీ
శరీరమువిషమువలె భయమునుకలుగజేయును॥

శ్లో॥ యస్యస్త్రీతస్యభోగేచ్ఛ । నిస్త్రీకస్యక్వభోగభూః ।
స్త్రీయంత్యక్త్వాజగత్యక్తం। జగత్యక్త్వాసుఖీభవేత్॥

తా॥ యవనికిస్త్రీకలదో వానికిభోగమునందభిలాషయుండును స్త్రీలేనివానికి భోగవాంచవుండనేరదు స్త్రీనివిడిచినపక్షమునకు ప్రపంచమునంతా విడిచినవాడౌను.యనియిట్లు శ్రీరాములవారిచే విచారింపబడెను గాబట్టి నీవు ఈవివేకముగలిగి పరబ్రహ్మమునుపొందుమన నాశిష్యుండుస్వామి పుత్రేషణ యెట్టిదో తెల్పుమన దయాసముద్రుండగు గురుమూర్తియిట్లనిచెప్పందొణంగె. ఓరిపుత్రా ఈపుత్రేషణవిషయమందు బ్రహ్మవేత్తలకు వినహాయితరులైన కొందరుపండితులును పామరులును వేదశాస్త్రేతిహాసపురాణాదులయందుగల ॥ పుత్రేణలోకాన్జయతి అపుత్రస్యగతిర్నాస్తి పున్నామ్నోనరకాత్త్రాయత. ఇతిపుత్రః॥ పున్నామ్నోనరకాద్యస్మాత్ పితరంత్రాయతేస్వయం॥ స్మాపుత్రఇతిప్రోక్త స్స్వయమేవస్వయంభువః॥

క॥ వినుగార్హపత్యమనునఘ్యనలము । విహరింపబడితరాహవనీయం । బనవెలుగునట్లువెలుగును। జనకుండాబుత్రుడైనజన్మతితోడన్॥

క॥ తానతనసీడసీళ్లులలోనేర్పడదోచునట్లులోకస్తుత । తల్చూలుజనకుండుచూచి మహానందముబొందునతిశయప్రీతిమెయిన్॥

క॥ నీపుణ్యాతనువువలననయీపుత్రకుడుద్భవిల్లి । యెంతయునొప్పెన్ । దీపంబువలననొండొక దీపముప్రభవిల్లినట్లు । దేజంబెసగన్॥

మ॥ విపరీతప్రతిభాషలేమిటికి నుర్వీనాథఈపుత్ర । గాత్రపరిష్వంగసుఖంబుజేకొనుము । ముక్తాహారకర్పూర సాంద్రపరాగప్రసరంబుచందనము చంద్రజ్యోత్స్నయున్ । పుత్రగాత్రపరిష్వంగమునట్లుజీవులకుహృద్యంబేకడున్శీతమే॥

క॥ అనుదినసంతోషణములు జనితశ్రమతాపదుఃఖసంశోషణముల్ తనయులసంభాషణములు। జనకులకును కర్ణయుగళసద్భూషణముల్॥

అనుశ్రుతులనుస్మృతులను పద్యములను చదివియునువానికినిజమైన అర్థమును తెలియక విపరీతార్థములను నూహించి అవేసత్యములని

పుత్రులుగలవారికే యిహపరలోకములయందు సుఖముగలదని లేనివా రికి సుఖములేదని పుత్రులుతల్లిదండ్రి వంశమువారినెల్ల పుణ్యలోకముల కు పంపుదురని పుత్రులవలననేగాని పితృఋణంబుతీరదని తామభ్రమిం చుటయేగాక లోకులనుసహితము భ్రమపెట్టుచున్నారు కాబట్టి పు త్రులవలన ఈలోకమందును స్వర్గమందును మోక్షమందును ప్రయో జనమేమాత్రములేకపోవుటను పుత్రులులేనివారు సహితము పుణ్యలోక ప్రాప్తికలిగి ముక్తులగుటయు పుత్రులుగలిగియును వారుతమకంటెవేఱుం డుగావచ్చినతమతమపుణ్యకర్మయోగాభ్యాసములచేతనేసద్గతులనుపొం దుటను పుత్రులుపుట్టకమునుపును పుట్టినవెనుకను పుట్టివచ్చినతరువాత ను అధికదుఃఖములను గలిగించుటను చూచున్నారము కాబట్టి పుత్రశబ్ద మునకు నిజమైన అర్థమునువివరింపబడుచున్నది వినుము.

శ్లో॥ అలభ్యమాన స్తనయః పితరౌక్లేశయేచ్చిరం । లబ్ధోయి
గర్భపాతేన ప్రసవేనచబాధతే । జాతస్యాగ్రహరో
గాది । కుమారైస్యవధూర్తతా ॥ ఉపవీతేస్యవిద్య
త్వామనుద్వాహశ్చపండితే। యానశ్చపరదారాదిదా
రిద్ర్యంచకుటుంబినః । పుత్రదుఃఖస్యనాస్త్యంతో ధన
చెంద్రమృతేతథా। ఏవంవివిద్యపుత్రోసౌప్రీతింత్యక్త్వా
నిజాత్మని । నిచ్చిత్యపరమప్రతెంవీక్షతేతదహర్నిశం॥

తా॥ అనియాజ్ఞవల్క్యోపనిషత్తు ఘోషించుచుండుటంబట్టి పు త్రులుపుట్టియును పుట్టకయును తల్లిదండ్రులకు యెల్లప్పుడుదుఃఖమునొ యిచున్నారు యెట్లనగా పుత్రులులేనివారు అపుత్రులైతిమనేదుఃఖ ముచేత ఒకబ్రాహ్మణునిరావించి పెద్దగద్దియపైకూర్చుండబెట్టి మా టికిమాటికిదండములుపెట్టి స్వామిమాకు కొమారులులేకపోయిరేమా కేమిగతియని దుఃఖించుచున్నవారిని నతడుజూచి మీరుదుఃఖింపవల దని కొన్నిశాస్త్రములపారజూచి మీరుపాపాత్ములుకాబట్టి మీకుకొమా రులులేనివారైతిరి కావునకాశీరామేశ్వరాది పుణ్యతీర్థములసేవించిన మీ పాపములునశించి పుత్రవంతులగుదురని యతనిపంపించితీర్థయాత్రలను

బహుదినములుచేశి స్నానదానములుతిలహోమనులు సర్వశాంతులు నాగప్రతిష్టలు అశ్వత్థప్రదక్షిణములుమొదలైనవి మాటిమాటికిచేశిచేశివి సికివిసికి వేసరిదారినడచు బడలికచేతనుచక్కనిభోజనాదులులేకపోవుట చేతను కలిగెడిశరీరశ్రమమొదలగు సకలదుఃఖములును ననుభవించియు ను తమకోర్కెనెరవేరక మరియొకమంత్రశాస్త్రివేత్తనురావించి తమ అభిప్రాయమునుదెలిపి యిందుకేమైనా వుపాయంబుచెప్పుండనిన అత డుమీకుగ్రహములుపట్టియున్నవి కాబట్టి పెద్దగండదీపమునుపెట్టి మం త్రోచ్చారణమునుచేయించిమ్రుగ్గులువేసుకొని మంత్రించిపించిఆప్రతిబంధ ములను తొలించుకొంటిరేని పుత్రులుకలుగుదురనిచెప్పగా ఆమాటలు విని అందుకుతగిన యత్నములుచేయగా ఆమాంత్రికుడుపుట్టమ్మ మాచ కమ్మ మాతంగిసహాదేవి మొదలైనదేవతలకు తృప్తిచేయవలయునని వారిచేత విశేషధనముకర్చుచేయించి యికమీకు బిడ్డలుపుట్టుటకు ఆటం కములేదనిపోయెను అప్పుడు కొన్నిదినములుయెదురుచూచి సంతానము లేక దుఃఖములతో మునుగుచుండేలుచు ॥

శ్లో॥ కోటరాంతర్భహోవహ్నౌ తరుమేకందహిష్యతి ।
కుపుత్రస్తుకులేజాతఃస్వకులంనాశమేత్వరం॥ ✻

తా॥ అనియుండుటవలన సద్గుణసంపదగల పుత్రుడుగలుగవల యునని భగవంతునిప్రార్థించుచుందురు కాబట్టి పుట్టినిపుత్రులు తల్లిదం డ్రులను బహువిదముల దుఃఖములంబెట్టుచున్నారనుటకు సందేహము లేదు॥

ఇక పుట్టినపుత్రులు దుఃఖపెట్టుట యెట్లనిన సంతానకోర్కె గలవారికి దైవాధీనంబున తనంతటనే గర్భము నిలచి యెదియైన వాక కర్మమువలన కొన్నాళ్లకు కడుపు దిగబడును అందున తల్లిదండ్రులు దుఃఖింతురు ఆగర్భము పదినెలలసమాప్తి నిలచెనా ప్రసవకాలవేదన చేత మితిలేని బాధలుకలుగగా ఆబాధలు చూడజాలక మంత్రసాని మొదలగువారు అయ్యా వెంకంభట్లుగారు మీభార్య వేదనచేతమిక్కిలి బాధపడుచున్నది ప్రార్థనలేవైనా చేయుండన అప్పుడతను దుఃఖమున

ముసింగి అయ్యో నేను ప్రార్థనలను మునుపే చేసితిని ఈకుమారునికి
ఆశపడినందుకు కొండనాలుకకు మందుపెట్టితే వున్ననాలుక వూడి
పోయినట్లు పెద్దప్రాణమునకే హానివచ్చెను యిక నేనేమి చేయుదును
అదిబ్రతికితే వాడును దేవుడు మన్నును సకలవిధముల దుఃఖపెట్టుచు
న్నాడు గనుక ఓయిశిష్యా పెద్దప్రాణమునకు మోసమొచ్చెనేని అందు
వలన దుఃఖమే ప్రాప్తించుచున్నది అటుగాక సుఖముగా పుట్టినాపుట్టి
నవానికి పుట్టుదోషము పక్షిదోషము సందుకట్టులును పిశాచి మొద
లైన తొందరల్లు కలుగును అవిచూచి పుట్టినవానికి రక్షలుకట్టించి విభూ
తిమంత్రింపించి పడరానిశ్రమలనుపడి పెంచుదురు పిమ్మటగుండాగొయ్య
తనముచేసినను వుపనయనము కాకపోయినను విద్యరాకపోయినను వి
వాహము కాకపోయినను వానికి బిడ్డలులేకపోయినను బిడ్డలనుపోషింప
ధనములేకపోయినను పరస్త్రీగమనము చేసినను ఈతలిదండ్రులకుదుః
ఖమే ప్రాప్తించును మరియు తల్లిదండ్రులు యీకొమారుని కష్టముల
చూచి మిగుల విలపింతురు యిందువలన పుత్రుడు దుఃఖపెట్టినవాడే
యెను కాబట్టి పుత్రుడు కల్గిన లేకున్న తలిదండ్రులకు దుఃఖమే కలు,
గుట సర్వజనానుభవ సిద్ధము యీపుత్రునివలన సద్గతి గలుగుటయేమి
నిజము తలిదండ్రులు చచ్చినవారిని గురించి పుత్రులుచేయు దానములు
శ్రాద్ధములు తర్పణములు మొదలగునవి వారికి సద్గతిని తృప్తిని గలుగిం
చునని వేదశాస్త్రములు వక్కాణించును గనుక పుట్టి చచ్చినను పుత్రు
డేమేలను లోకోక్తినిపట్టి దుఃఖములెన్ని కల్గచేసినా పుత్రుడుండినాచా
లునని ఈకొడుకులుచేయు దానశ్రాద్ధాదులు తల్లిదండ్రులకు సద్గతిని
తృప్తిని కలిగించుననుట సత్యమైన పక్షమున తలిదండ్రులు బ్రతికియుం
డ పుత్రుడు వారిపేరు చెప్పికొందురు బ్రాహ్మణులకు షడ్రసోపేతము
గా యిష్టపదార్థములతో తుష్టిగా భోజనమును పెట్టి ఈతలిదండ్రులకు
భోజనముపెట్టనియెడల ఆబ్రాహ్మణులు భుజించి తృప్తిపొందినా యీ
తలిదండ్రులు తృప్తిపొందుటలేదు అట్లుండ వారు మరణించినవెనుక పు
త్రులుచేయు దానశ్రాద్ధాదికము వారికి సద్గతిని తృప్తినికలిగించుననుట

వాకట పరి టకటని చెప్పవకరరలేదనిన ఓగురుదేవా పితృదేవతలను గురించిచేయు దానశ్రాద్ధ ధర్మములు వ్యర్థములా యనిన ఓయి వత్సా కారణములేక కార్యంబీలోకమందు గలుగదుగావున వారిపేరుపెట్టిపుత్రుడుచేయు దానాదులు పుత్రునిసద్గతికే కారణంబులగుగాని వ్యర్థంబులుకావు మరియు కర్మకాండవిధులు స్థూలశరీరమునువిడిచి జీవుడు సూక్ష్మశరీరంబుతో చంద్రలోకంబుచేరి భోగములనుభవించి వెనుకమేఘములోపడి జలమై ఆజలము తనజన్మానుగుణమగు జంతువునకు ఆహారంబగు ధాన్యంబులోపడి అన్నమై ఆవల రక్తమై శుక్లమై స్త్రీగర్భంబునఁ ప్రవేశించి జన్మించునని జెప్పుదురు ఓయిశిష్యా వైరాగ్యపరతిగల జ్ఞానకాండవిదులు జీవుండు తేజోమార్గమున సూర్యలోకమునుబొందిఆవల బ్రహ్మలోకంబుచేరి బ్రహ్మతోడ ముక్తినొందుదురంమరుపరికొందరు జీవు డీశరీరంబునందుండియే వేరొక శరీరంబునందుజొచ్చి పూర్వశరీరమువిడుచు నందురు యిందుకు ప్రమాణములు.

సీ॥ మేనితోడనుబుట్టు మృత్యువుజనులకు నెల్లినేడైన నూరేండ్లకైన। డెల్లంబుమృత్యువు దేహంబుపంచత నొందగర్మానుగుడై శరీరి। మారుదేహముజొచ్చి మరితొంటిదేహంబు పాయునని॥ భాగవతము॥

శ్లో॥ జాతస్యహి ధృవోమృత్యుః ధృవంజన్మ మృతస్యచ।
అద్యవాబ్ధశతాంతేన మృత్యుర్వై ప్రాణినాంధ్రువః॥

అని భర్తృహరి వ్యాఖ్యానమందు గలదుగనుక తల్లిదండ్రులు మరల జననమెత్తినను లేక మోక్షము పొందినను పుత్రులువారినిగురించి చేయు పుణ్యకార్య ఫలములు వారినంటవు.

శ్లో॥ యస్మిన్ జాతే భగేపూర్వే తస్మిన్నేవ భగేరమే।
యామాతాసా పునర్భార్యా యాభార్యా జననీతథా॥
యఃపితాస్స పునః పుత్రో యఃపుత్రస్స పునఃపితా।
ఏవంసంసార చక్రేణ కూపయంత్ర ఘటాదివ॥ *

తా॥ జన్మాంతరములయందు తనతండ్రియే తనకు పుత్రుడై పుట్టునని తనపుత్రుడే తనకుతండ్రియగునని తనభార్యయే తనకుతల్లియగు

ఽని తనతల్లియే తనభార్యయగునని భర్తృహరి వ్యాఖ్యానమునందుగల దు గనుక తలిదండ్రులకు పుత్రులవలన ప్రయోజన మేమియు లేదని భావము.

మరియు వ్రతారర్కమునందు ఏకాదశీ గురువార వ్రతకల్పమున పూర్వజన్మ జ్ఞానముగల ఒకర్కబ్రాహ్మణదంపతులు తమపుత్రునియింట యెద్దుగాను కుకర్కగాను పుట్టియుండిరి ఆపుత్రుడు పితృశ్రాద్ధము వారి నిగురించి చేయుదినము ఆశ్రాద్ధపుసందడివలన ఆయెద్దునకు మేతవేయ మరచెను శ్రాద్ధమునకు తెచ్చియుంచినపాలలో పాము విషముక్రక్క గా ఆకుకర్కచూచి పాలనునేలత్రోసెను. అదిజూచి ఆమంటచేత కట్టె తోకొట్టి కట్టివేసి దానికి ఆహారము పెట్టకపోయెను ఆవల శునకవృష భరూపముల దాల్చిన వాని తలిదండ్రులు అర్ధరాత్రమున ఆకలివలన వ్యాకులపడి మనకొరకు వీడుపెట్టెడు. శ్రాద్ధమువలన మనకేమి తృప్తి గలిగెను వీడు మనకాహారము పెట్టకపోయెనని దుఃఖించుచుండ సకల జంతుభాషాజ్ఞానముగల ఆబ్రాహ్మణకుమారుండు ఆమాటలనువిని నొ చ్చికొనివానియాకలితీర్చెను. కాబట్టి ఓయిశిష్యా తలితండ్రులనుగురించి చేయుశ్రాద్ధాదులు తర్పణదానములు వారికి చెందుననుమాటలుయెటు ల సత్యములవును.

మరియును సనకుడు సనందనుడు సనత్కుమారుడు సనత్సుజా తుడు నారదుడు హనుమంతుడు మొదలగువారు పుత్రులులేకనే సద్గతి జెందిరని లోకప్రసిద్ధమేకదా.

శ్లో॥ ఐశ్వర్యం శంకరంచైవ ఆరోగ్యం భాస్కరం తథా।
ఆయుష్యం సృష్టికర్తారం మోక్షమిచ్ఛే జ్జనార్ధనం ॥

తా॥ అనియున్నస్మృతినిబట్టి ॥ శ్రీమహావిష్ణువైన కృష్ణుని కొ డుకుగాగన్న దేవకీవసుదేవులు కృష్ణుడు మరణించినవెనుక అర్జునునివలన ఆవార్తవిని పుత్రదుఃఖమనుభవించి మరణించి తమసుకృతవశమువలన నే సద్గతినిపొందిరి, ఓయిశిష్యా దేవకీవసుదేవులకు ఏమిలాభముకలిగె ను మరియు మహావిష్ణువగు శ్రీరామమూర్తిని పుత్రునిగాగన్న ధశరధ

మహారాజు పుత్రదుఃఖముచేతచచ్చి దేవేంద్రునిచేత గౌరవమునుబొం
దుచు రావణసంహారము తర్వాత బ్రహ్మ శివ దేవేంద్రాదిదేవతలు శ్రీ
రామునిజూడవచ్చునప్పుడు తానును వారితోవచ్చి శ్రీరామునిచేత
నమస్కరింపబడినట్లుశ్రీరామాయణమునందు చెప్పబడియున్నది గనుక
స్వర్గమునవసించుటయు శ్రేష్ఠులగు బ్రహ్మరుద్రాదులసేవించుటయు శ్రీ
రామునిపుత్రునిగాగనుటవలననేగదాయనిన ॥ శృతి ॥ జ్యోతిష్టోమోస్వ
ర్గకామోయజేత ॥ శృతియుండుటవలన ॥ ఓయిశిష్యా • ఈదశరథుడు
అశ్వమేధాదిక్రతువులుచేసినందువలనను తపస్సంపన్నులైన వసిష్టాది మ
హాఋషులను పూజించుటవలన స్వర్గలోకప్రాప్తియు బ్రహ్మాదిదేవతా
దర్శనంబును కలిగెనుగాని శ్రీరామునికొడుకుగాగనుటవలన కాదు: ఓయి
శిష్యా కొడుకుగాగనుటవలననేయనిన ॥ పునర్జన్మలేని పరమపదము
కలుగునుగాని తిరుగపుట్టుటకు హేతువగు స్వర్గలోకప్రాప్తికలుగదు
మరియు హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడను తనపుత్రునివలన బహుదుఃఖము
లననుభవించి తుదకు వానికారణంబునచచ్చెను। మరియు ధృతరాష్ట్రు
డు దుర్యోధనాది నూరుగురుకొడుకులగని వారందరు మరణించుట
వలన పుత్రదుఃఖమనుభవించి తమపుణ్యకర్మచేత సద్గతిపొందిరి ॥ మరి
కొందరు పుత్రదుఃఖముచేతచచ్చి నరకమునేబొందిరి ॥ ఓయిశిష్యా ఈ
పుత్రులవలన దుఃఖము మరణము నరకములును కల్గుననుట యెల్లవారికి
తెలిసిన విషయమేకదా ॥ ఓస్వామీ ॥ అపుత్రస్యగతిర్నాస్తి యనెడి
శృతికిగతియేమి ॥ ఓయిశిష్యా ఆశృతికినిజమైన అర్థమునుచెప్పుచున్నా
మువినుము ॥ పుం ॥ అనెడుఘోరనరకమునుండి తలిదండ్రులను లేవ
నెత్తి రక్షించువాడు పుత్రుడని ఆశృతికిఅర్థము నరకమనగాదుఃఖము
స్వర్గమనగా సంతోషమని పెద్దలయభిప్రాయము ॥ ఇందుకు। క॥ తన
సంతోషమెస్వర్గము తనదుఃఖమెనరకమండ్రు ॥ యనిసుమతిశతకముగ
నుక ॥ తానుఏదియైనమహాదుఃఖములోజిక్కి తెకటగొనిఆహారనిద్రలు
మాని ప్రాణముపోవలయునను నిశ్చయము గలిగియుండునపుడు తనకు
దేహముమొదలుగాగల సర్వప్రపంచముకల్లయని ప్రపంచవిలక్షణమైన

పరబ్రహ్మమేసత్యము ॥ అటువంటిపరబ్రహ్మమునగు నాకుదుఃఖములెకయుం
డిపిఅను దివ్యజ్ఞానముబుట్టించి ఆదుఃఖములనుండి తన్నుద్ధరించునదివిజ్ఞా
నముకనుక అట్టినిత్యానిత్యవస్తు విభాగజ్ఞానము కలుగుటయే పుత్రుడు
కలుగుట ॥ ఆవస్తుజ్ఞానములేకపోవుటయె పుత్రుడులేకపోవుట॥ కాబట్టి
ఓయిసుగుణశాలీ ఈపుత్రాదిసర్వదుఃఖముల విచారించి ॥ హటాపంచల
శేసి ఆత్మస్వరూపుడైన తనయందేప్రీతియుంచి నిష్టగలవాడవై చిత్తవి
శ్రాంతిగలిగి సమస్తవాసనారహితుడై యుండవలయునని వేదాంత
సిద్ధాంతము జ్ఞానవైరాగ్యములే ముఖ్యకారణములనుట.యందు ॥ శృతి॥
నకర్మణానప్రజయాధనేన త్యాగేనైకేమృతత్వమానసః ॥ అని ॥ ఉప
నిషత్తు ॥ జ్ఞానాదేవతుకైవల్యం ॥ యనిశృతియు ॥ పాకస్యవహ్నివత్
జ్ఞానం వినామోక్షోనసిధ్యతి ॥ అని ఆత్మబోధప్రకాశికయందును॥శ్లో॥
నహిజ్ఞానేనసదృశం పవిత్రమిహవిద్యతే ॥ అనిభగవద్గీత॥ శ్లో ॥ నకర్మ
ణామనుష్ఠానైర్నదానైతపసాపివా । కైవల్యంలభతేమర్త్యా । కింతు
జ్ఞానేనకేవలం ॥ అనిశివగీత॥కాబట్టి ఓయిశిష్యా ఈజ్ఞానవైరాగ్యముల
ను పురుషప్రయత్నముచేత పొందుమాయన శిష్యుండిట్లనియె స్వామీ
అయితేప్రారబ్ధకర్మచేతనే జీవన్ముక్తికలిగించుచుండగా పురుషప్రయ
త్నముతోటి ప్రయోజనములేదుగదాయని శంకించగా ఈలాగునశంకిం
చదగదు యిట్లు శంకజేశిన ప్రారబ్ధముచేతనే ధనపుత్రాదిలాభముక
లుగుచుండగా కృషివాణిజ్యాద పురషప్రయత్నముతోటి ప్రయోజనము
లేకపోవునుగనుక ప్రారబ్ధము ధనాదిఫలముల నిచ్చేసమయములో కృషి
వాణిజ్యాదిపురషయత్నమును ద్వారముగానుంచుకొని యిచ్చినట్లు జీ
వన్ముక్తియిచ్చేసమయములో యోగాభ్యాసములనే పురుషప్రయత్న
ములను ద్వారముగానుంచుకొనియిచ్చును కాబట్టి వాస్తవమునకు జీ
వన్ముక్తి ప్రారబ్ధకర్మఫలమేగాదు యోగాభ్యాసముయొక్కఫలము
తత్వజ్ఞానమునకంటే ప్రారబ్ధకర్మఏప్రకారము ప్రబలమో ఆప్రకా
రము ప్రారబ్ధకర్మకంటే యోగాబ్యాసముహెచ్చుగనుక యోగాబ్యా
సముచేత చిత్తవికారములు నిరోధింపబడును. గనుకనే యోగాభ్యాస

పరులకువీతహవ్యుడు ఉద్దాలకాది మహాఋషులు స్వేచ్ఛగా దేహత్యాగముచేసినట్లు ఇతిహాసములయందు చెప్పబడియున్నది అల్పఆయుష్యులమైన మనకు ఆమహాయోగముసంభవించకపోయినా కామక్రోధాది చిత్తవృత్తులనుమాత్రము నిరోధించుయోగము సులభముగానే సంభవించును శాస్త్రమందుచెప్పియున్న పురుషప్రయత్నమునకు ప్రారబ్ధముకంటే వున్నతత్వమును ఒప్పుకొనినయెడల వైద్యశాస్త్రముమొదలు వేదాంతశాస్త్రమువరకూ సర్వశాస్త్రములు నిష్ప్రయోజనములని చెప్పవలసియుండును ఈశాస్త్రములన్నియు ప్రారబ్ధకర్మఫలములగు రోగాదులకు నివర్తకములైన ఔషధశేవాది పురుషప్రయత్నములను విధించుచున్నవిగదా ఒకానొకపురుషప్రయత్నమునకు కొన్నిదేశకాలములయందు ప్రయోజనము కనుపడకపోయినమాత్రాన అన్నిపురుషప్రయత్నములకు యెన్నడునూ ప్రయోజనములేదని చెప్పగిట్టదు యెట్లన ఒకానొకరాజుయొక్క సైన్యము యుద్ధమందువాడిన సకలమైనరాజులు సేననుసంపాదించుటయందు ప్రీతిలేనివారైయుండరుగదా ఒక వైద్యుని యొకరోగికి బాగుచేయలేదని ఆవైద్యుని అందరూపిలువకుందురా కాబట్టి ఓయిశిష్యా ఈవిషయమందు ఆనందబోధాచార్యులువారుచెప్పియున్నారు॥

శ్లో॥ నహ్యజీర్ణభయా దాహారపరిత్యాగః॥ భిక్షుక భయా
ద్స్థాల్యానధిశ్రేయణం । యూకాభయా ద్వప్రా
వరణ పరిత్యాగః । అని చెప్పిరి॥

తా॥ ఒకప్పుడు భోజనముచేయగా నజీర్ణము చేసెనని యెప్పటికి భోజనము మానేదిలేదు ఒకవేళ బిక్షుకులు యెక్కువగా వచ్చిరనే భీతిచే నిత్యము అన్నమును వండుటకు పాత్రను పొయిమీదపెట్టుట మానేదిలేదు ఒకప్పుడు చీరపేలు పట్టెనభీతిచే నెప్పటికి పైవుత్తరీయము ధరించుట మానేదలేదని యర్థముగనుక పురుషప్రయత్నమగు యోగాభ్యాసముచేత జీవన్ముక్తి సంభవించునని సిద్ధము శాస్త్రోక్తమగు పురుష ప్రయత్నము ప్రారబ్ధముకంటె విశేషమని వాసిష్ఠరామాయణమం

దు వసిష్ఠ రామసంవాద వాక్యములవలన విస్పష్టముగాచెప్పబడెను అవి యెట్టులనిన॥

శ్లో॥ సర్వమేవేహ సదా సంసారే రఘునందనా ।
సమ్యక్ప్రయుక్తాత్సర్వేణ పౌరుషాత్సమవాప్యతే॥

తా॥ ఓరామా యీసంసారమునందు పుత్రులు ధనము స్వర్గలోకము బ్రహ్మలోకము మొదలగుఫలములు కృషివాణిజ్యములుజ్యోతిష్టోమాదియాగములు బ్రహ్మోపాసనము మొదలగుఫలములెల్లనుపౌరుషము సుప్రయత్నముచేత నిశ్చయముగాలభించును॥

శ్లో॥ ఉచ్ఛాస్త్రంశాస్త్రితంచేతి పౌరుషంద్వివిధంస్మృతం।
తత్రోచ్ఛాస్త్రమనర్థాయపరమార్థాయశాస్త్రితం॥

తా॥ పురుషప్రయత్నము శాస్త్రీయమని అశాస్త్రీయమని రెండువిధములు పరద్రవ్యాపహార పరస్త్రీగమన సురాపానాదులు అశాస్త్రీయపురుషప్రయత్నము॥

స్నానసంధ్యాద్యనుష్ఠాన ఈశ్వరప్రణిధానాదులు శాస్త్రీయపురుషప్రయత్నము యిందులో నశాస్త్రీయపురుషప్రయత్నము నరకమునకు కారణము శాస్త్రీయపురుషప్రయత్నము స్వర్గాదిపురుషార్థములకంటే నుత్తమమగు మోక్షమునకు కారణము కాబట్టి ఓయిశిష్యా నీచేనభ్యసించబడిన వేదాంతశాస్త్రాభ్యాస సత్పురుష సహవాసములు మొదలగు గుణములతోగూడిన పురుషప్రయత్నముచేత ఆమోక్షము సాధింపబడునని గురుమూర్తిచెప్పగా శిష్యుండడుగుచున్నాడు ఓస్వామీ నేను పూర్వజన్మలయందు చేశినపుణ్యపాపములయొక్క సంస్కారములనే వాసనలు నామనస్సునందుండి నన్నుయేప్రకారముగా ప్రేరణచేయునో ఆప్రకారముచేయువాడనేగాని అస్వతంత్రుడైన నేనేమి చేయగలనని శిష్యుడుపలుకగా ఓయిశిష్యా మంచిశంకచేసితివి యిందుకు శ్రీరాముండిట్లడుగ వసిష్ఠమహాముని ఉత్తరమునుచెప్పుచున్నారు॥

శ్లో॥ అతఏవహి హేరామా శ్రేయఃప్రాప్నోషి శాశ్వతం ।
స్వప్రయత్నోపనీతేన పౌరుషేణైవ నాన్యథా॥ *

తా॥ ఓ రామా యెందువలన నీవు వాసనలకు పరతంత్రుడవై యుంటివో అందువలననే కరణత్రయముచేత నుత్సాహముతో జేయు ప్రయత్నమువలన పారతంత్ర్యమును తప్పించుకొని శాశ్వతమైన మోక్షమును పొందగలవు మరియొకమార్గముచేత మోక్షము నుపొందజాలవు॥ ఓ పరమగురో ॥ ఏ ॥ వాసనలెటువంటివో వాటివలన నేమేగుణములు గల్గునో ఆగుణములనెట్లు పరిహారము జేయవలయునో నాయందు పరిపూర్ణ కరుణారసముంచి యివన్నియు దెలుపవేడుచున్న శ్రీగురుండిట్లనియె॥

ఓయిశిష్యా వాసిష్ఠ రామాయణమందు రామునకు వసిష్ఠగురునిచే చెప్పబడియెను॥

వాసనవిరూపణము.

శ్లో॥ ద్వివిధో వాసనావ్యూహో శుభశ్చైవా శుభశ్చతే।
ప్రాక్తనో విద్యతేరామ ద్వయోరకతరోభవ॥ *

తా॥ ఓ రామా పూర్వజన్మ సిద్ధములైన వాసనలు పుణ్యవాసనలని పాపవాసనలని రెండు నీకుకలవు. అందులో రెండువాసనలు నిన్ను ప్రేరణ చేయుచున్నవా? నొక విధమైన వాసనలు ప్రేరణచేయుచున్న పక్షమందు పుణ్యవాసనలా లేక పాపవాసనలా నీకు ప్రేరణచేయుచున్నవి॥

శ్లో॥ వాసనౌఘేన శుద్ధేన తత్రచే దపనీయసే।
తత్క్రమేణ శుభేనైవ పదంప్రాప్స్యసి శాశ్వతం॥

తా॥ ఈపక్షములు మూటిలో పుణ్యవాసనలు నిన్ను ప్రేరణ చేయుచున్న పక్షమందు ఆపుణ్యవాసనలచేత చేయించబడే అనుష్ఠాన ప్రయత్నముచేతనే బ్రహ్మపదమును పొందగలవు॥

శ్లో॥ అథచేద శుభోభావ త్వాంయోజయతిసంకటే।
ప్రాక్తన స్తదసౌయత్నా జ్జేతవ్యో భవతాస్వయం॥

తా॥ లేక పాపవాసనలు నిన్ను ప్రేరణచేయుపక్షమందు ఆ పూర్వజన్మ సిద్ధములైన పాపవాసనలను శాస్త్రమందు చెప్పిన సత్కర్మానుష్ఠానాది ప్రయత్నములచేత నీవు నశింపజేయుము॥

శ్లో॥ శుభాశుభాభ్యాం మార్గాభ్యాం వహంతి వాసనాసరిత్।
పౌరుషేణ ప్రయత్నేన యోజనీయా శుభేపథి॥ ✻

తా॥ పుణ్యపాప వాసనలు రెండు నిన్ను ప్రేరణచేయుచున్న పక్షమందు పుణ్యవాసనల నాప్రకారమేనిలపి పాపవాసనలను శాస్త్రోక్త సత్కర్మానుష్ఠాన సత్పురుషుల సహవాసాది ప్రయత్నముచేతనశింపచేసి పుణ్యవాసనలనే వృద్ధిపరచ వలయును॥

శ్లో॥ అశుభేషు సమావిష్టం శుభేష్వే వావతారయేత్।
స్వమనః పురుషార్థేన బలేన బలినాంవరా॥ ✻

తా॥ నీమనస్సు పరస్త్రీ పరద్రవ్యాభిలాష మొదలగు పాపములయందు చేరియుండెనా సచ్ఛాస్త్ర శ్రవణ దేవతా ధ్యానాది పుణ్యములయందు ప్రయత్నములచేత చేర్చవలయునని చెప్పియున్నారు. కాబట్టి ఓయిశిష్యా లోకములో నొకబాలుడు మట్టితినుచుండగా పండు తినడమును నేర్పి మట్టనితినుట ఏప్రకారము మాన్పవచ్చునో అటువలె నీచిత్తము పాపహేతువగు దుష్టసహవాసాదుల నాచరించుచుండగా సత్సహవాస సచ్ఛాస్త్ర శ్రవణాది పుణ్యకర్మలనేర్పి పాపములనుండి నీమనస్సును మరలింపవచ్చును. గనుక పురుషప్రయత్నమువలన చిత్తమును బలాత్కారముగా పాపములనుంచి మరలింపవలయును. యిందుకు మరియొక దృష్టాంతమును చెప్పెదవినుము. లోకమందు చపలమగు పశువును కట్టుమట్టుకు జేర్చుటకు రెండు వుపాయములు గలవు. ఒకటి మంచి పచ్చిగడ్డిని జూపుట రెండవది కఱ్ఱయెత్తి బెదరించుట యిందులో మొదటి వుపాయముచేత శీఘ్రముగా కట్టుచోటికి పశువు చేర్చబడును. రెండవ వుపాయముచేతనో అటూ ఇటూ బరువులిడి నెమ్మదిగా చేర్చబడును. యీప్రకారమే చిత్తమును శాంతినొందించుటకును రెండు

వుపాయములు. ఒకటి కామక్రోధములయందు సమబుద్ధిని బోధించుట. రెండవది ప్రాణాయామ ప్రత్యాహారాది హఠయోగము.

ఇందులో మొదటి వుపాయముచేత చిత్తమును శీఘ్రముగా శాంతి నొందించవలయును. రెండవదియగు హఠయోగముచేత శీఘ్రముగా శాంతినొందించ తగదు. కాబట్టి మృదువగు వుపాయముచేతచిత్తమందు పుణ్యవాసనలు బుట్టెనేని తన ప్రయత్నము సఫలమైనదని తలచవలయును. స్వల్పకాలమునకే యిటువంటి పుణ్యవాసనలు కలిగెనా యని సంశయించగూడదు. ఒకవేళ పుణ్యవాసనలు సంపూర్ణముగాబుట్టెనా లేదాయను సంశయము కలిగినపుడు తిరిగి పుణ్యవాసనలకు సాధనములగు నుపాయములను విడువక యభ్యసింపవలయును. అధిక ప్రయత్నముచేయుటవలన హానిలేదు. ఇట్లభ్యాస మేలచేయవలయుననిన. ఓయిశిష్యా నీవు పరమాత్మ స్వరూపమును మెరుగనందున నాపరమాత్మ స్వరూపమందు చేరని చిత్తవృత్తిగలవాడవై యెంతవరకు నుందువో నంతవరకు సద్గురూపదేశముచేత సచ్ఛాస్త్ర పరిశీలనముచేత పరమాత్మ తత్వమును విచారించుచుండును. అందువలననీకు భగవత్ భక్తత్వము అతివర్ణాశ్రమము కలుగుననిన ఓపరమగురో ఆభగవద్భక్తుని నడవళ్లునుఅభక్తియుకరుణించి తెలుపవేయనిన శ్రీగురుండిట్లనియె॥

భక్తిప్రకరణము.

ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ ॥ ఓ మితిబ్రహ్మ ॥ ఈప్రణవమే బ్రహ్మమని శ్రుతులు జెప్పును॥ ఈ ॥ ఓంకారము అకార ఉకార మకారములుచేరి ఓంకారమాయెను॥

ఓయిశిష్యా ఈమూడు మాత్రలయందు అకారమున కర్థమేమనిన॥ అకారమనగా వ్యష్టి సమష్టి స్థూలదేహములు వ్యష్టి సమష్టిజాగ్రదవస్థలు వ్యష్టి సమష్టి దేహావస్థాభిమానులైన విశ్వుడు విరాట్టు ఈఓంకారముయొక్క అవిద్యాపాదమగు అకారముయొక్క అర్థమగును. ఉకారమనగా వ్యష్టి సమష్టులయొక్క సూక్ష్మశరీరములును ఉభయ శరీరములయొక్క స్వప్నావస్థలును ఆదేహావస్థాభిమానులైన తైజసహి

రణ్య గర్భులును ప్రణవముయొక్క విద్యాపాదాత్మికమగు ఉకారము యొక్క అర్థమగును॥

ఈ మకారముయొక్క అర్థమేమనిన ॥ వ్యష్టి సమష్టులయొక్క కారణ శరీరములున్ను సుషుప్త్యావస్థలున్ను ప్రాజ్ఞసర్వేశ్వరులున్ను ఓంకారముయొక్క ఆనందపాదమగు॥ మకారముయొక్క అర్థము॥ కాబట్టి ఓయిశిష్యా ఈమూడు పాదములును వాచ్యార్థములు ఈఅవిద్యావిద్యా ఆనందపాదములు మూడును వాచ్యార్థమైన మాయాప్రపంచంబు గనుక ఎల్లప్పుడు సర్వవ్యాపకమై శాశ్వతమై జ్ఞానస్వరూపమై ఆనంద స్వరూపమైనఆత్మతత్వమే తురీయావస్థయగు బ్రహ్మస్వరూపముకాబట్టి ఈఓంకారోపాసనము చేయుటయే సగుణబ్రహ్మోపాసనమని ప్రశ్నోప నిషత్తులో చెప్పబడెను. యిదియునుంగాక॥

శ్రుతి ॥ సర్వంఖల్విదంబ్రహ్మ॥ పురుషాన్న పరంకించిత్॥ పురుష యేవేదగుం- సర్వం- ఏకోదేవ బహుధాసివిష్టః- ఏకంసాంతంబహుధా కల్పయంతి- అజాయమానో బహుధా విజాయతే తస్యధీరాపరిజానంతియోనిం- బ్రహ్మవేద బ్రహ్మైవభవతి - స్సబ్రహ్మస్సశివస్స హరిః సేంద్రసోక్షరః పరమస్స్వరాట్ - అని యుపనిషత్తులు ఘోషించుచుండును యీ ఓంకారార్థాను భవముగలిగి పదియారవ కలయగు తుర్య తురీయస్వరూపుడై యానందించువాడే భగవద్భక్తుడని చెప్పబడు ననిన. ఈ ఓంకారమును కరుణాసముద్రుండవగు ఓగురురాయ యెట్లుధ్యానించవలెనో దయజేసి చెప్ప వేయన గురుండిట్లని చెప్పందొడంగె॥

శ్లో॥ తచ్చింతనంతత్కథనం మన్యోన్యం తత్ప్రబోధనమ్ ।
ఏతదేకపరత్వంచ బ్రహ్మాభ్యాసంవిదుర్బుధాః॥ ✻

తా॥ ఓయిశిష్యాఆప్రత్యగ్బ్రహ్మస్వరూపముయొక్క చింతనంబును ఆబ్రహ్మస్వరూప విషయసంభాషణంబును గురుశిష్యాది సంవాద ద్వార ఆబ్రహ్మస్వరూపబోధనంబును ఈప్రత్యగాత్మయందు ముఖ్యమైన

పరతత్త్వబుద్ధియు బ్రహ్మాభ్యాసముగా బుధులెరింగిరని శ్రీవిద్యారణ్య స్వాములు చెప్పియున్నారు కాబట్టి॥

శ్లో॥ తమేవధీరోవిజ్ఞాయప్రజ్ఞాం కుర్వీతబ్రాహ్మణః । నాను
ధ్యాయబహూన్ శబ్దాన్ వాచోవిగ్లాపనంహితత్॥

తా॥ బ్రహ్మచర్యాదిసాధనసంపన్నుండగు ముముక్షువు ఆప్రత్యగ్రూపపరమాత్మనే ఎరిగి బ్రహ్మాత్మైక్యత్వజ్ఞానసంతానరూప చిత్తైకాగ్ర్యమును సంపాదించవలెనుగాని ప్రపంచసమ్మంధమైన శబ్దములను ధ్యానించుటచేత మనస్సునకు శ్రమగలుగుననియు అట్టిశబ్దోచ్చారణమువలన వాక్కునకు శ్రమగలుగునని చెప్పియున్నారు కాబట్టి యిప్పుడు పరమాత్మునియొక్క స్వరూపము తెలిసెనా లేదాయనిన స్వామీ నాకు ఆ పరబ్రహ్మస్వరూపము విస్పష్టముగా తెలియజేయుమనిన శ్రీగురుండు మందహాసంబుతోనిట్లనియె॥

ఓయిశిష్యా పురాణంబులయందును ఈపరబ్రహ్మమును చెప్పబడియున్నది॥

శ్లో॥ వృత్తేస్సాక్షితయావృత్తి ప్రాగభావస్యచస్థితః । బుభు
త్సాయాస్తధాజ్ఞోస్మి త్యాభాతాజ్ఞానవస్తునః॥ *

తా॥ కామాదివృత్తి ఉదయించుచుండగా ఆవృత్తికిసాక్షిత్వము చేతను ఆకామాదివృత్తి ఉదయించుటకుముందు, ఆవృత్తియొక్క ప్రాగభావమునకు సాక్షిత్వముచేతను, మరియు, జిజ్ఞాసకలుగుండగా, ఆ జిజ్ఞాసకు సాక్షిత్వముచేతను, అంతకుపూర్వమెరుగనివాడనైతిననియనుభవింపబడుచుండెడి, అజ్ఞానమునకు, సాక్షిత్వముచేతను, ఈప్రకారముగా, జ్ఞానస్వరూపమగు, పరబ్రహ్మమనకంతటను, స్థితిగలిగియున్నది॥ మరియును॥

శ్లో॥ అసత్యాలంబనత్వేన సత్యసర్వజడస్యతు।
సాధకత్వేనచిద్రూప సదాప్రేమాస్పదత్వతః॥

తా॥ మరియు ఆపత్యగాత్మయనెడి పరబ్రహ్మము అసత్యమగు సర్వజగంబునకు అదిష్టానత్వముగానుండుటచే సత్యస్వరూపుడగును మ

రియు సర్వజడపదార్థరాసిని ప్రకాసింపజేయుటవలన సాధకుడగుట చేత చిద్రూపుడగును సర్వదాప్రేమవిషయుడగుటవలన ఆనందరూపు డగునని సూతసంహిత మొదలగు పురాణములయందు జీవేశ్వరత్వాది కల్పనారహితుడైనట్టియు అద్వితీయుడయినట్టియు స్వప్రకాశచైతన్య రూపుడైనట్టియు సర్వదాశోభాయమానుడైనట్టి ఆపరబ్రహ్మమును దె లిసితివాయనిన విని శిష్యుండు పులకాంకితశరీరుండై యానందభాష్పం బులురాల శ్రీగురుండే భవతారకుండైన శ్రీమన్నారాయణుండని ప్ర దక్షిణనమస్కారములంజేసి శ్రీగురురాయా నేధన్యుండనైతి। నాభవబం ధంబులువీడెనని ప్రణుతిజేసి స్వామీ మీకరుణచే భక్తియోగంబుదెలిసె నిక భగవద్భక్తశబ్దముచేత వర్ణింపబడు యాభక్తుండు నేట్లునటించు నో యేమిజేయునో వారిగుణంబులన్నియు కరుణించి తెలియజేయవే యనిన శ్రీగురుండు ఓయిశిష్యా నిశ్చలచిత్తుండవై వినుమనియిట్లుజెప్పం దొడంగెను॥

ఈజీవన్ముక్తుడు భగవత్గీతాద్వాదశాధ్యాయమందు భగవత్ భక్తశబ్దముచేత వ్యవహరింపబడియున్నాడు. అదియెటువలెనంటే॥

శ్లో॥ అద్వేష్టాసర్వభూతానాం మైత్రీకరుణఏవచ । నిర్మ
మోనిరహంకార సమదుఃఖసుఖక్షమి । సంతుష్టం
సతతంయోగి యతాత్మాదృఢనిశ్చయః । మైయర్పిత
మనోబుద్ధిః యోమద్భక్తసమేప్రియః॥ ✻

తా॥ సమస్తభూతములయందూ ద్వేషములేనివాడును అన్ని భూతములను స్నేహితులుగాభావించువాడును యేభూతమునకైనా ప్రారబ్ధకర్మచేత దుఃఖముప్రాప్తించినప్పుడు ఆదుఃఖమునుజూచి స హించలేని మృదువైనచిత్తముగలవాడును భార్యాపుత్రగృహక్షేత్రాదు లయందు మమకారములేనివాడును దేహేంద్రియాదులయందహంకార ములేనివాడును చిత్తైకాగ్ర్యముగలిగి పరమేశ్వరార్పితచిత్తవృత్తిగలవా డౌటచేత హర్షవిషాదములు లేకపోవుటచేత సుఖదుఃఖములయందు స మత్వబుద్ధిగలవాడును శీతోష్ణాదిద్వంద్వములను సహించేస్వభావము

గలవాడును సర్వకాలములయందూ సర్వకామప్రాప్తిగలవానివలె యానందభరితుడై యుండువాడును చిత్తమును విషయములయందు ప్రవేశించకుండా చేయువాడును కుటిలయుక్తులచేత నిరాకరింపతగని దృఢమైన బ్రహ్మజ్ఞానముగలవాడును పరమేశ్వరునియందు చేర్చినమనోబుద్ధులుగలవాడును భగవద్భక్తుడనబడును॥

శ్లో॥ యస్మాన్నోద్విజతేలోకో లోకాన్నోద్విజతేచయః ।
హర్షామర్షభయోద్వేగై ర్ముక్తోయస్సచమేప్రియః॥ *

తా॥ సర్వభూతముల కభయమునిచ్చి పరమహంసాశ్రమంగీకరించినందున ఎవనివల్ల సర్వభూతములకూ భయములేదో నిష్కారణముగా దుష్టజనులవలన నెవడు పరమాత్మజ్ఞానముగలవాడగుటచే భయమునొందడో ప్రియవస్తువుయొక్క లాభమునందు సంతోషములేనివాడును నెదటివారియొక్క సంవృద్ధిని చూచిసహించలేని స్వభావములేనివాడును సర్పవ్యాఘ్రాదిజంతువులవల్ల భయములేనివాడును విజనస్థలమందు నేనుఒంటరిగా నెట్లునివసించగలననే బుద్ధిలేనివాడును నెవ్వపురుషుడో అతనుభగవద్భక్తుడనబడును॥

శ్లో॥ అనపేక్షశ్శుచిర్దక్ష ఉదాసీనోగతవ్యథః । సర్వారంభపరిత్యాగీ యోమద్భక్తసమేప్రియః॥ *

తా॥ అప్రయత్నముగా లభించిన భోగసాధనములయందు కోరికలేనివాడును బాహ్యాభ్యంతరశౌచముగలవాడును తెలుసుకోదగిన కార్యములను తెలుసుకోవడమునకు చేయడమునకు సామర్థ్యముగలవాడును తనశత్రుడు మిత్రుడు వివాదమునుబొందుచుండ తాను యేపక్షమును అవలంబించకయుండువాడును సుఖప్రాప్తియందును చిత్తవైకల్యము లేనివాడును ఇహలోక స్వర్గలోకఫలములుగల సర్వకర్మలను విడచినపురుషుడు భగవద్భక్తుడనబడును॥

శ్లో॥ యోనహృష్యతినద్వేష్టి నశోచతినకాంక్షతి । శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్యస్సమేప్రియః॥ *

తా॥ యిష్టవస్తుప్రాప్తియందు సంతోషమును అనిష్టప్రాప్తియందు కోపమునులభించిన ప్రియవస్తువులయొక్క నాశమునందు దుఃఖమును లేనటువంటి ప్రియవస్తువులయందు ఆశయును లేనివాడును సుఖదుఃఖములకు సాధనములగు శుభాశుభకర్మలనన్నిటిని సవాసనగా పరిత్యజించు స్వభావముకలవాడు భగవద్భక్తుడనబడును కాబట్టి ఓయి శిష్యా నీవు పరబ్రహ్మజ్ఞానముగలవాడవైనను నీచిత్తము విశ్రాంతిని గోరుచున్నదిగాబట్టి యీపైనచెప్పబడిన శ్రీకృష్ణభగవానులచే బోధింపబడిన చిత్తవిశ్రాంతిమార్గమును నీవుకూడా అభ్యాసముచేసి మెల్లమెల్లన నీచిత్తమును విశ్రాంతి నొందింపుమనిన శిష్యుండిట్లనియె. ఓపరమగురూ అతివర్ణాశ్రమ మన నెట్టువంటివో దెలుపుమన శ్రీగురుండు కరుణారసభరితుండై యిట్లని చెప్పందొడంగె॥

వర్ణాశ్రమప్రకరణం.

నిరాలంబోపనిషత్తు ॥ జాతిరితీచః । నరక్తస్య । నమాంసస్య । నస్థూలశరీరస్య । నానాజాత్యకళాన్మోహ । కల్పనీయః ॥ అనిచెప్పియున్నది ॥ గనుక జాతులు కల్పనలని యెరుంగునది ॥ ఓయిశిష్యా సత్వగుణము రజోగుణము తమోగుణము ననునీ త్రిగుణములయొక్క అల్పత్వాధికత్వములచేతనేగాని వేరుగాదు॥

ఇందుకు ప్రమాణము ॥ ౧౮ - అ ॥ ౪౧ - వ॥ శ్లో ॥

శ్లో॥ బ్రాహ్మణ క్షత్రియవిశాం శూద్రాణాంచ పరంతపః ।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావ ప్రభవైర్గుణైః ॥ *

తా॥ అని శ్రీకృష్ణ భగవానులు బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రవ్యాపారములు స్వభావసిద్ధములైన గుణములచేతనే భాగింప బడెనని యుపదేశించి యున్నారు॥ యనిన॥

ఓస్వామీ వర్ణంబు లెటువలె కల్పితము లాయెనో స్త్రీలకు శూద్రులకు మంత్రాధికారంబు లేదనియు నెన్నిసాధనములు చేసినా శూద్రత్వమునకు నివృత్తిలేదనియు ముఖమందుబుట్టినవారు బ్రాహ్మణులనియు భుజములందుపుట్టినవారు క్షత్రియులనియు తొడలయందుబుట్టిన

వారు వైశ్యులనియు పాదములంబుట్టినవారు శూద్రులనియు మంత్రాధికారులే బ్రాహ్మణులని చెప్పటచే నితరవర్ణంబులకు మోక్షములేదని పుట్టెడు సంశయమును నివర్తిచేయు దేవరవారేకర్తలని వేడుకొనిన శిష్యునిసంశయము నివర్తిచేయందలంచి గురుండిట్లనియె॥

ముఖమున బుట్టినవారే బ్రాహ్మణులనిన బ్రాహ్మణులకు నాదిపురుషుడగు బ్రహ్మ శ్రీహరినాభియందు బుట్టినటుల సర్వశాస్త్రములయందు జెప్పటజేసి బ్రహ్మకు బ్రాహ్మణత్వము లేకపోవుచున్నది. ఇదియునుంగాక శ్రీహరిపాదములందు బుట్టినగంగ జగత్తునుపావనముజేయుచు సర్వదేవతాభిషేకములకు మూలమై జగత్పూజ్యమైన గంగకును శూద్రత్వము సంభవింపుచున్నది. ఇందుకు భాగవతముతృతీయస్కంధములో

సీ॥ అరవింద సంభవు నంగుష్టమునదక్షు దూరువువలనను నారదుండు॥ యనిచెప్పియున్నది గనుక దక్షబ్రహ్మకున్ను శూద్రత్వముసంభవించు గాన ఇటులనగూడదు. అన్నట్లాయెనా ముఖమందుబుట్టినబ్రాహ్మణులొకరును లేరు. ఓయిశిష్యా క్షత్రియులు భుజములందు పుట్టిరంటివా క్షత్రియులందు సూర్యవంశమనియు చంద్రవంశమనియు రెండువంశములు లోకప్రసిద్ధములు సూర్యవంశమున కాదిసూర్యుడు కశ్యపబ్రహ్మకు బుట్టినటులశాస్త్రములయందు జెప్పబడుచున్నది. చ ద్రుడు అత్రిమహాఋషికిబుట్టినటుల శాస్త్రముల జెప్పియున్నదిగాని భుజములందు బుట్టినటుల జెప్పలేదుగాన వీరిద్దరు క్షత్రియులు కాకపోరు॥

శ్రుతి॥ బ్రాహ్మణోస్య ముఖమాసీత్॥ అనుశ్రుతులకర్థంబెట్లనిన॥

శ్రుతి॥ విశ్వం నారాయణం దేవ॥ మన గా భగవంతుడు విరాట్పురుషుడౌటచే ప్రపంచమే శరీరమాయెను. శరీరమునకు ముఖము ప్రధానమవుటచే నుత్తమమనియు భుజములు మధ్యములనియు తొడలు అధమములనియు పాదములు అధమాధమములనియు అందువలన ఈభగవత్ సృష్టిలో జనులందు శాంతి శమదమాది వివేకముగలిగి బ్రహ్మనిష్టగలవారు త్తములనియు అందు కనిష్టవివేకులు మధ్యములనియు అందు కొరతవివేకులు అధములనియు కేవల వివేకహీనులు శూద్రులనియు

చెప్పంబడెను. ఓయిశిష్యా ఈనాల్గువర్ణంబులు ఈశ్వరునకు నాల్గు యువయవములుగా విభజించిరి. అదెట్లనిన॥

శ్రుతి ॥ చంద్రమా మనసోజాతః చక్షోస్సూర్యఅజాయత। అని చంద్రుడు మనస్సున నేత్రముల సూర్యుడు బుట్టిరని యర్థము జేయునట్లైతే చంద్రుడు అత్రి కొమారుడనియు సూర్యుడు కశ్యపునకు బుట్టినటుల నెరుగునటుల బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు పుట్టిరనియన్న నటువలె యర్థము చేయరాదు॥

శ్లో॥ బ్రాహ్మణో భగవాన్రుద్రో క్షత్రియః పరమోహరిః।
వైశ్యః పితా మహశ్చైవ ఇంద్రశ్శూద్రశ్చ జాయతే॥ *

తా॥ అని ఇంద్రునకు శూద్రత్వము చెప్పుచున్నది. ఇటువలె నర్థము చేసినట్టాయెనా ఇట్టి శూద్రభోగ్యంబైన స్వర్గాదులకై బ్రాహ్మణులు జేయు యజ్ఞ యాగాది క్రతువులకు దోషము కల్గుచున్నది బ్రాహ్మణులకును శూద్రత్వము కల్గుచున్నది. కాబట్టి ఇట్లు అర్థముచేయరాదు. బ్రాహ్మణ శూద్రులనగా జ్ఞానాజ్ఞానములు కాబట్టి ఓయిశిష్యా ఈ పండిత పామరులు నిజమైన యర్థము దెలియక అభిమానము గలవారలై నరకకూపములందు గూలుచుందురు. కాబట్టి ఓయిశిష్యా బ్రాహ్మణశబ్దమునకు సత్యమైన యర్థము చెప్పుచున్నాము గాన సావధాన చిత్తముగలవాడవై వినుమని యిట్లు జెప్పందొడగె॥

వజ్రసూచోపనిషత్తు.

యః । కశ్చిదాత్మాన । మద్వితీయం । జాతిగుణక్రియాదిహీనం । షడూర్మి షడ్భావేత్యాది సర్వదోష రహితం । సత్యజ్ఞానానందానంత స్వరూపం । స్వయం । నిర్వికల్ప । మశేషకల్పాధార । మశేషభూతాంతర్యామిత్వేన । వర్తమాన । మంతర్బహి । శ్చాకాశవ । దనుస్యూత । మఖండానంద స్వభావ । మప్రమేయ । మనుభవైకవేద్య । మపరోక్షతయా । భాసమానం । కరతలామలకవత్ । సాక్షాదపరోక్షీ కృతార్థకృత్వా ।

తయా । కామరోగాది రోషరహిత ! శమాది సంప
న్నో । భావమాత్సర్య । తృష్ణాశా మోహాదిరహితో ।
దంభాహంకారాదిభి । రసం స్పృష్టచేతా । వర్తతే।
ఏవముక్త లక్షణో । యస్సఏవ । బ్రాహ్మణః॥ *

తా ॥ బ్రాహ్మణు డెట్టివాడనిన జాతి సత్వరజస్తమోగుణము లు కర్మములులేనివాడును ఆకలి దప్పి ముదిమిమరణములనెడు షడూర్ము లులేనివాడును పుట్టుట పెరుగుట మారుట చిక్కుట నశించుటయును నారు వికారములు లేనివాడును సత్యజ్ఞానానందములే స్వరూపముగల వాడును అంతము లేనివాడును స్వప్రకాశము గలవాడును మార్పు లేని వాడును సమస్తకల్పములకు నాధారభూతుడును వ్యష్టిచేత సమస్త క ల్పములకు నాధారభూతుడును వ్యష్టిచేత సమస్తభూతములకు నాత్మ స్వరూపుడును సమష్టిమీద సమస్తమందు నాకాశమువలె లోపలను వె లుపలను ఏకరీతిగా నెడముగన్పడనీయక క్రమ్మియుండువాడును కొరవ డని బ్రహ్మానందము గలవాడును మితివెట్టుటకు నలవికానివాడును అను భవముచేత నేతప్ప నింకొక విధమున దెలుసుకొన వీలులేనివాడును ప రోక్షముగాక ప్రత్యక్షముగా వెలుగువాడును అగు పరబ్రహ్మమునుస్ప ష్టముగా ప్రత్యక్షము జేసుకొని ధన్యత్వమును బొందుటచేతను కామము మొదలగు దోషములులేక శమదమాది షడ్గుణ సంపన్నముగలభావము మాత్సర్యము తృష్ణ మోహము మొదలైన దోషములులేక దంభము అ హంకారము దుర్గుణములను చిత్తమున కంటనీయక సంకల్పరహితుడై యద్వితీయుడైయుండు నాతడే బ్రాహ్మణుడు॥

శ్లో॥ జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయితే ద్విజః ।
వేదపాఠంతు విప్రాణాం బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః॥

తా ॥ బ్రహ్మజ్ఞానమును తెలిసినవారే బ్రాహ్మణులు॥

శ్లో॥ అధ్యాపనం చాధ్యయనం యజనం యాజనంతథా ।
దానంప్రతి గ్రహంచైవ బ్రాహ్మణా నామకల్పయత్॥

తా॥ చదివించుట, చదువుట, యజ్ఞముచేయుట, యజ్ఞముచేయించుట, దానమిచ్చుట, దానముపుచ్చుకొనుటలను, యీ ఆరుకర్మలకు అధికారులు బ్రాహ్మణులు.

౧. చదువుట సర్వకాలసర్వావస్థలయందు, పరబ్రహ్మస్వరూపమందే, మనసును మగ్నతచేసి, విషయములకు పోనీక నిలుపుట.

౨. చదివించుటయనగా తీవ్రమోక్షేచ్ఛగలశిష్యునకు విశదముగా జెప్పి అనుభవమును గలుగజేయుట.

౩. యజ్ఞముచేయుటయనగా.

> శ్రుతి, తస్యైవం, విదుషో, యజ్ఞస్యాత్మా య
> జమానః, శ్రద్ధా, పత్నీ, శరీర, మిధ్మః
> మురో వేది, ర్లోమానిబర్హి, ర్వేదసిఖా, హృదయం
> యూపః, కామఆజ్యం, మన్యుఃపశు, స్తపోగ్నిః,
> శమయితాదక్షిణ, వాగ్గోతా, ప్రాణఉద్గాతః
> చక్షురధ్వర్యు, ర్మనోబ్రహ్మ, శ్రోత్రమగ్నిః
> న్యావత్ధ్రియతేసా, దీక్షా,

అనితైత్తిరీయమందుచెప్పబడెను.

> యజ్ఞమునకుకర్త ఆత్మ
> దేవుడుకలడనెడు బుద్ధియేభార్య
> శరీరమేసమిత్తు
> రోమ్ములుయజ్ఞవేదిక,
> వెంట్రుకలు, అనగావృత్తులుదర్భ
> శిఖస్వప్రకాశముగావెలిగెడు తెలివియేవేదము
> హృదయము,ఏతెలివివల్లనైతె,సమస్తమును,చూస్తున్నామో
> వినుచున్నామో, తెలిసికొనుచున్నామో, అట్టితెలివియుం
> డెడిస్థానము, యిదియేపశువునకు, కట్టుకొయ్య

సంకల్పము, నెయ్యి,
అహంకారము, పశువు,

తపస్సు, అనగా మనసును, విషయములకు బోనీకనిలిపియుంచుట ఇది
వేయగ్ని
శాంతికలుగుట యనగా, అంతరబాహ్యములయందు, సర్వత్రాపరబ్రహ్మ
స్వరూపముకంటె, అన్యమేమియులేదనియు, తానును పరబ్రహ్మస్వ
రూపమనియు, తెలిసికొనుట, ఇదియే యజ్ఞదక్షిణ
వాక్కు, ఋత్విక్కు,
ప్రాణము, ఉద్గాత,
నేత్రము, అధ్వర్యుడు,
మనస్సు, బ్రహ్మ,
శ్రోత్ర, మజ్ఞులు,
యజ్ఞదీక్ష, యనగా, మనసును విషయములకు బోనీయక సంకల్ప వికల్పములు కలుగనీయక, సర్వకాలసర్వావస్థలయందును, ఆపరబ్రహ్మ స్వరూపమందే, మగ్నతజేశియుండుట.

౪. యజ్ఞమునుచేయించుట, యనగా, తీవ్రమోక్షేచ్ఛగలశిష్యునకు తెలియజెప్పి, తానుదగ్గరవుండి, బ్రహ్మయజ్ఞమునుచేయించి శిష్యునిసమాధానపరచుట.

౫. దానమిచ్చుట, ఒకనికి విద్యనుచెప్పుట-

౬. దానమును తీసికొనుటయన, శిష్యులవద్దనుండి ఎరుకయనెడు, అజ్ఞానమునుతీసికొని, వారిని, పరబ్రహ్మస్వరూపజ్ఞాన, సంపత్తిగలవారినిగా జేయుట.

యిట్లు షట్కర్మాధికారులే బ్రాహ్మణులని చెప్పవలయును. ఈజాతిభేదము, స్థూలశరీరమునకేగాని, త్రిశరీరవిలక్షణుడగు, నాత్మస్వరూపమైన తనకులేదని యెరుంగునది.

శృతి, నశిఖా॥ వపనం, కృత్వా, బహిస్సూత్రం,
త్యజేత్ బుధః, బ్రహ్మసూత్రంమిదంజ్ఞేయం,
సూత్రంనామపరంపదం, తత్సూత్రంధారయే,
ద్యోగి, సవిప్రోవేదపారగః॥ అని బ్రహ్మోపనిషత్తుగనుక॥

పెద్దలుశిఖాధారణము, ముండనము, ముఖ్యములని తలంచక, వెలుపలి యజ్ఞోపవీతధారణము, వ్యర్థమనియు, బ్రహ్మసూత్రధారణమే, ముఖ్యమనియుతలంచెదరు, అట్లుబ్రహ్మసూత్రమునుధరించినవాడే, బ్రాహ్మణుడు, అట్టివానినే బ్రాహ్మణుడనియు, వేదముల, తుదముట్ట, చదివిన,వాడనియు, చెప్పవలయును. ఓయిశిష్యా, కొంతమంది, శాలువలువేసుకొని, సాంగాధ్యయనపరులమనితలంచెదరు, అనుభవజ్ఞానములేక,చిలుకలవలెనేర్చుకొని, చిలుకపలుకులవలె, పలుకుటవలన, ప్రయోజనములేదని, ఆమహానుభావులకు తెలియదుకాబోలు. అట్టివారు, అభిమానమునువాని, యింతటికైనా, ఆవాక్యములయొక్క యర్థమును,పెద్దలవలన తెలిసికొనుట యుక్తమేగదా,

యిదియునుంగాక, జీవుడు బ్రాహ్మణుడుగాడు, శరీరము బ్రాహ్మణుడుగాదు, జ్ఞానము బ్రాహ్మణుడుకాడు, .

లేడివలనపుట్టిన, ఋష్యశృంగమహాముని, తనబ్రహ్మజ్ఞానముచేత బ్రాహ్మణుడనిపించుకొనెను,

దర్భవలనపుట్టిన కౌశికుడు, నక్కవలనపుట్టిన జంబుకమహాఋషి, ఊర్వసివలనపుట్టిన వసిష్టమహర్షి, కుండనుంచిపుట్టిన, అగస్త్యమహాముని పుట్టవలనపుట్టినవాల్మీకి, బెస్తవానికూతురికిపుట్టిన, వ్యాసులు వీరందరూ వారివారి బ్రహ్మజ్ఞానముచేత, బ్రాహ్మణులనియు, బ్రహ్మజ్ఞులనియు చెప్పబడిరి కావున, ఆత్మావలోకనముచేయునట్టివాడే, బ్రాహ్మణుండు అనిచెప్పనగును,

శ్రుతి, యదక్షరంపరబ్రహ్మ తత్సూత్రమితిధారయేత్॥

అని బ్రహ్మోపనిషత్తుగనుక, అక్షరమగు పరబ్రహ్మమెద్దియో యదియే యజ్ఞోపవీతమని ధరించవలెను,

మరియు, శ్రుతి, తత్సూత్రంవిదితంయేన, సవిప్రోవేదపారగః, యని బ్రహ్మోపనిషత్తు॥ కాబట్టి "యజ్ఞోపవీతమగు," నాసూత్రమును, అపరోక్షజ్ఞాన సాక్షాత్కారస్వానుభవముచేత నెవడు స్పష్టముగా తెలి

సికొనునో, యాబ్రాహ్మణుడె వేదములను, తుదముట్టచదివినవాడగును అట్టివారినే, బ్రాహ్మణులని చెప్పవలయును.

ఓయిశిష్యా ఈయజ్ఞోపవీతముయొక్క వివరమునీకు తెలియదు కావున తెలిపించుచున్నాము. యజ్ఞోపవీతము మూడు సూత్రములు బ్రహ్మముడియుగలది యజ్ఞోపవీతము। ఒక్క-సూత్రమునకు మూడు అంతర సూత్రములును। ఒక్క-అంతరసూత్రమునకు మూడుపోగులుండును. కావున యజ్ఞోపవీతమునకు ౨౭ పోగులగును॥ కావున

ఓం - అకార । ఉకార - మకారములు- యివియే పెద్దపోగులు.

భూ। ర్భువః। సువః॥ యివిమూడును అంతరసూత్రములు॥

తత్సవితుర్వరేణ్యం... ఇవిమూడును మూడు పాదములు॥

భర్గో దేవస్య ధీమహి... ప్రతియంతర సూత్రమునకును,

ధియోయోనః ప్రచోదయాత్... పోగులుగా నేర్పడును.

వీని సంపుటీకరణమే బ్రహ్మముడి॥ ఇదియే గుణసామ్యావస్థ॥

యజ్ఞోపవీతమందలి మూడుపోగులు ఇడ పింగళసుషుమ్న లనియు బ్రహ్మముడియే త్రికూటస్థానమనియు స్థానమునువదలి సహస్రారమందుండుటయే సన్యాసమనియు తెలిసికోనుము॥

నక్షత్రములు ॥ ౨౭ ॥ న్ను చంద్రుని భార్యలని ప్రతీతి ఈ ౨౭ - నక్షత్రములు. ౨౭ - పోగులనియు బ్రహ్మముడియే చంద్రుడనిన్ని ఈచంద్రునివలననే కామము వృద్ధియనియు కామములేనియెడ మనస్సు వృత్తిరహితమనియు అదియె సన్యాసమని తలంపుము॥

కాబట్టి యిటువంటి బ్రహ్మసూత్రధారులే శాస్త్రములందు జెప్పిన సత్యబ్రాహ్మణులనిన ఓగురురాయా స్త్రీలకు - అధికారముగలదోలేదో కరుణించి దెలుపవేయన॥ బృహదారణ్యము మొదలగువేదాంతములయందును గార్గిమొదలగు స్త్రీలు సన్యాసినులని బ్రహ్మనిష్ఠలనిన్ని చెప్పియున్నది. గనుకనే యాజ్ఞవల్క్య మహాముని తనభార్యయగు మైత్రేయీదేవికి బ్రహ్మవిద్య నుపదేశించి బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థా

శ్రమములయందుండు ఆశ్రమరూప సన్న్యాసమును స్వీకరించుటకుకొన్ని కారణములవల్ల ననుకూల్యములేనియెడల తమతమ యాశ్రమ ధర్మముల నాచరించుచు కామనాకర్మ ఫలరహితమనే మానససన్న్యాసమవలంబించి యే వేదాంతశ్రవణము జేయవచ్చును. శ్రుతిస్మృతేతి హాసములయందును, లోకమునందును మానస సన్న్యాసపూర్వకముగా వేదాంతశ్రవణము చేసిన మహానుభావులనేకులు గనుపడుచున్నారుగనుక దండకాషాయాద్యాశ్రమ సన్న్యాసము లేనివారికి వేదాంతశ్రవణము నందధికారములేదని సందేహముపొందక నిస్సందేహముగా శ్రవణాదుల జేయుచు గురుమూర్తిని చతుర్విధ శుశ్రూషలచే సేవింపుచు భావింపుచు ధ్యానింపుచు ప్రాణ మాన ధనములు గురునకు సమర్పింపవలయును॥

ఓయిశిష్యా ॥ ఈప్రాణ మాన ధనములు స్త్రీలవిషయమై సమర్పింప వలయుననుటలో॥ కొందరు పంచమహాపాతకగురువులు తమ శిష్యులగు స్త్రీలయొక్క సౌందర్యమునకు మోహించి బలవంతముగా శిష్యురాలిని సమ్మతపరచి మానమును గురునకు సమర్పించనియెడల సచ్ఛిష్యురాలవుగావని బోధించెడు మహానీయులు పంచమహాపాతకుల కంటె నధములని నొక్కివక్కాణింపగలము।

ఓయిశిష్యా ఈకారణమువలననే స్త్రీలకు భర్తయే దైవము భర్తయే గురుడు అనిచెప్పబడును కావున ఓయిశిష్యా దుర్మార్గులును వేషధారులును అగు గురువులచెంత జేరక సద్గురువులచెంతజేరి వారియనుగ్రహమును పొందవలయును॥

ఓయిశిష్యా స్త్రీలు అబలలుగనుక గురువులవలన వేదాంతవాక్యములను వినునపుడు పెనిమిటి దగ్గరయుండియే వినవలయును భర్తయింటలేని సమయములయందు శ్రవణముచేయుటగిట్టదుస్త్రీలుస్వతంత్రులుగారుగనుక వారికి ఏకాంతప్రశంసలేదు స్త్రీలకు పాతివ్రత్యమే భూషణము ఏయామది పెనిమిటిని దైవముగా భావించి పూజించునో అది స్వర్గమునందును దేవతలచేత పూజింపబడును ¶ మహాపతివ్రతలుభూలోకంబునను బూజింపబడుదురు ఈపాతివ్రత్యమువలన వీరలు ఈలోక

మందును స్వర్గలోకమందును సన్మానింపబడుదురేగాని మోక్షములేదు బ్రహ్మజ్ఞానముగల స్త్రీలు అనేకమంది లేకపోయినను అక్కడక్కడ బ్రహ్మవిద్యాధురంధరులు కలరు. వారివారి అనేకజన్మసంపాదనపుణ్యపరిపాకమువలన బ్రహ్మజ్ఞానము అతిసులభముగా తెలియగలదు. స్త్రీలకుజ్ఞానము హెచ్చు యిందుకు నిదర్శనము చూడాలయను స్త్రీ గనుక మిగులసులభముగా తెలియగలరు. కావున ఓయిశిష్యా అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనందమయ కోశముల కతీతులును సర్వాశావర్జితులై స్త్రీయోగినులు యేజాతియైనను యేవృత్తియందున్నను బాలులైనను వృద్ధులైనను పూజనీయులని తెలియదగినది యనెను॥

ఓపరమగురో వాసనలెటువంటివో వానిస్వరూపంబుదెల్పి కడతేర్చెడికర్తలు దేవరవారే యనెను॥

వాసనప్రకరణము.

ఓయిశిష్యా ఈవాసనయొక్క భేదము వాసిష్ఠ రామాయణమునందు వాల్మీకమహర్షిచే చెప్పబడినది. యెటువలెనంటే॥

శ్లో॥ వాసనా ద్వివిధా ప్రోక్తా శుద్ధాచ మలినా తథా ।
మలినా జన్మహేతుస్స్యా చ్ఛుద్ధాజన్మ నివారణీ॥ ❋

తా॥ వాసనయనేది మలినవాసనయని శుద్ధవాసనయని రెండు విధములు అందులో మలినవాసన జన్మకు కారణముగాను శుద్ధవాసన మోక్షమునకు కారణముగాను చెప్పబడుచున్నవి॥

శ్లో॥ అజ్ఞాన సుఘనాకార ఘనాహంకార శాలినీ ।
పునర్జన్మ కరీప్రోక్త మలినావాసనా బుధైః॥ ❋

తా॥ పంచకోశములకు వీటికి సాక్షిఅయిన చిదాత్మకును స్వతఃభేదము కలిగియున్నప్పటికిన్ని భేదము కనుపడకుండా కప్పుకొనునది యిట్టియజ్ఞానమునందు వాసనఘనీభవించును. యిట్టి అజ్ఞానముతో చేరి భ్రమలను కలుగజేయునదియు బలిష్ఠమైన యహంకారముతో గలసి యుండునదియు ఉత్తరకాలమునందు జన్మలను కలుగజేయు సామర్థ్యముకలదియు మలినవాసనయని పండితులచే చెప్పబడినది॥

ఓ యిశిష్యా అజ్ఞానముతో చేరిన వాసనచేత పుట్టింపబడు భ్రమలను భగవద్గీతలయొక్క పదియారవ యధ్యాయమునందు అసుర సంపత్తిని వివరించునెడ శ్రీకృష్ణభగవానులు ఆనతిచ్చియున్నారు॥

మలినవాసననిరూపణము.

శ్లో॥ ప్రవృత్తించ నివృత్తించ జనాన విదురాసురాః ।
నశౌచం నాపిచాచారో నసత్యంతేషువిద్యతే ॥

తా॥ మలిన వాసనగల పురుషులు ధర్మకార్యములయందు ప్రవర్తించుటనుగాని యధర్మకార్యములలోనుంచి నివర్తించుటనుగాని యెరుగరు. యేప్రకారము తనబుద్ధికితోచునో నాప్రకారముగా చేయుచుందురు. అంతరబాహ్య శౌచముగాని శ్రుతిస్మృతులయందు చెప్పిన యాచారముగాని యథార్థముగా మాటలాడుటగాని యసురప్రకృతిగల పురుషులయందు వుండనేరదు.

శ్లో॥ అసత్యమప్రతిష్ఠంతే జగదాహురనీశ్వరం ।
అపరస్పరసంభూతం కిమన్యత్కామహైతుకం॥ *

తా॥ ఈప్రపంచమునందు శ్రుతిస్మృతేతిహాస పురాణాదులు వాస్తవములున్ను ప్రమాణములున్ను కావనిన్ని ధర్మాధర్మములు లేవనిన్ని యీప్రపంచమును సృష్టించు నీశ్వరుడు సుతరాం లేడనిన్ని స్త్రీపురుష సంయోగముచేత నీప్రపంచమనాదిగా బుట్టుచున్నదిగాని దీనికివేరుకారణములేదని చెప్పుచుందురు॥

శ్లో॥ ఏతాందృష్టి మవష్టభ్య నష్టాత్మానోల్పబుద్ధయః ।
ప్రభవంత్యుగ్రకర్మాణః క్షయాయ జగతోహితాః॥ *

తా॥ ఈప్రకారముగా చార్వాకమతాభిప్రాయమును అనుసరించి కేవలదోషబుద్ధికలవారై కనుపించు పురుషార్థములగు పశ్వన్నగృహక్షేత్రాదులయొక్క సంపాదనమందు ఆసక్తబుద్ధిగలవారై పరులకు హింసకలుగు కార్యములను జేయుచు సర్వజన విరోధులై లోకనాశముకొరకే నీ యసురప్రకృతిగలపురుషులు పుట్టుచుందురు.

శ్లో॥ కామమాశ్రిత్య దుష్పూరం దంభమాన మదాన్వితాః ।
మోహాద్గృహీత్వా సద్గ్రాహాన్ ప్రవర్తంతే శుచివ్రతాః ॥

తా ॥ ఈపురుషులు లోకములోని మణిసువర్ణాది పదార్థము లన్నియు లభించినా తృప్తిలేని ఆశగలవారై దంభము అభిమానము మదను వీటితోకూడి అవివేకముచేత పట్టరానిపట్లనుపట్టి సాధించవలయునని కోరికగలిగి అపరిశుద్ధములైన మద్యమాంసాది ద్రవ్యములను సహాయములుగా జేర్చుకొని సర్వలోక నింద్యమగు వ్రతము నవలంబించి ప్రవర్తించుచుందురు॥

శ్లో॥ చింతా పరిమే యాంచా ప్రళయాంతా ముపాస్తితాః ।
కామోప భోగ పరమాః ఏతావ దితి నిశ్చితాః॥ *

తా ॥ ఇదిగాక శరీరము పడువరకు మితిలేనివిచారము కలవారును స్రక్చందన వనితాది భోగముల ననుభవించుటయే పురుషార్థమని తలచువారును మనుష్యులకు పురుషార్థము భోగమేగాని వేరులేదనేనిశ్చయముగలవారై ద్రవ్యమునే సంపాదించుచుందురు॥

శ్లో॥ ఆశాపాశ శతైర్బద్ధాః కామక్రోధ పరాయణాః ।
ఈహంతే కామభోగార్థ మన్యాయేనార్థ సంచయాన్॥

తా ॥ అనేక దురాపాశములచేత నీడ్వబడుచు కామక్రోధములనాశ్రయించి కామభోగముల ననుభవించుటకొరకే దొంగతనము జూదము మోసము మొదలగు నన్యాయ వ్యాపారములచే ద్రవ్య మార్జింప తలంచుదురు. ఈప్రకారమే మలిన యహంకారమున్ను చెప్పబడియున్నది॥

శ్లో॥ ఇదమద్య మయాలబ్ధ మిమం ప్రాప్స్యే మనోరథం ।
ఇదమస్తీద మపిమే భవిష్యతి పునర్ధనం॥ *

తా ॥ ఇట్టి యాసురసంపదగల పురుషులు యీప్రకారముగా తలంచుచుందురు. నామనస్సుకు సమ్మతమైన నీవిషయమును నిప్పుడుపొందినాను, యింకొక విషయమునుకూడా పొందగలను, యింతధనమిప్పటికినాకుగలదు. యింకాయింతధనము పొందగలను॥

శ్లో॥ అసౌమయా హతశత్రు హనిష్యే చాపరానపి ।
ఈశ్వరోహం మహంభోగి సిద్ధోహం బలవాన్ సుఖీ॥

తా॥ ఈపగవా డిప్పటికి నాచేత చంపబడినాడు యింకాని తర శత్రువులనందరిని చంపివేయగలను, నేనేరాజును, నేనేసర్వభోగము ల ననుభవించువాడను, నేనేపుత్ర పౌత్రాదులతో కూడుకొని కృతార్థు డనైయున్నాను, నేను సామాన్యమైన మనుష్యమాత్రుడనుగాను, మహా బలవంతుడను, మహాసుఖ మనుభవించువాడను, నేనొకడనే భూలోక మున కంతటి కీయలంకారముగా యున్నాను, మిగిలినవారందరుభూమి కి భారమేగాని ప్రయోజనము కలవారు కారనియందురు॥

శ్లో॥ ఆఢ్యోభి జనవానస్మి కోన్యోస్తిస దృశోమయా ।
యక్ష్యేదాస్యామి మోదిష్యే ఇత్యజ్ఞాన విమోహితః॥

తా॥ నేనే ద్రవ్యముకలవాడను, గొప్పకులమందు పుట్టినవాడ ను, నాతోసమానమగు మనుష్యుడొకడునులేడు, నేనున్నుయాగములను చేయుచున్నాను, నటవిట గాయక గణికులకు బహుధనమును దానముచే యుచున్నాను, నాకంటే మెకుడవగా యాగదానముల చేయువాడెవ డు గనుక నే మహానందభరితుడనై యున్నాను, అనియిటువంటియజ్ఞాన ముచేత మోహమునుపొంది వివేకహీనులై నరకములయందుపడుదురు. అని॥

శ్లో॥ అనేకచిత్త విభ్రాంతాః మోహజాల సమావృతాః।
ప్రసక్తాః కామభోగేషు పతంతి నరకే శుచౌ॥ ※

తా॥ అనేక కోర్కెలయందు నటించు చిత్తముచేత నాకర్షిం పబడుచున్నవారై యజ్ఞానమనే వలయందుబడి చికిల శబ్దము మొదల గు భోగములయందు అత్యంత ఆసక్తిగలవారై కొంతకాలము బ్రతికి యుండి చివరకు చచ్చినతరువాత మహారౌరవాది నరకములయందు బ డుదురు॥

కాబట్టి ఓయిశిష్యా నాసురసంపదయనే మలినవాసన పునర్జ న్మకు కారణమని చెప్పబడ్డది॥

ఈచెప్పబడ్డ యర్థమే విశేషముగా చెప్పబడుచున్నది॥

శ్లో॥ ఆత్మసంభావితాస్స్తబ్ధా ధనమానమదాన్వితాః ।
యజంతేనామయజ్ఞైస్తే దంభేనవిధిపూర్వకం॥ *

తా॥ ఈయాసురప్రకృతిగలవారు తనబుద్ధిచేతనే తనను పూజ్యునిగాతలచువారును యెటువంటియోగ్యతగల పురుషులకుకూడా లొంగనివారును ధనముచేత నభిమానము గర్వముగలవారై లోకమందు సోమయాజులమను దీక్షితులవారమను ఈలాగంటికీర్తిని బొందుటకు మాత్రము కొన్నియాగములను అశాస్త్రీయముగా జేయుచుందురు॥

శ్లో॥ అహంకారంబలందర్పం కామంక్రోధంచసంశ్రితాః ।
మమాత్మపరదేహేషు ప్రద్విషంతోభ్యసూయకః॥ *

తా॥ తనయందున్న గుణములచేత, లేనిగుణములచేత తనను అందరికంటే హెచ్చుగాతలచే చిత్తవృత్తి యహంకారమనబడును. అన్యులను అలక్ష్యముచేయుటకు నిమిత్తమైన చిత్తవృత్తి బలంబనబడును యేవృత్తిపుట్టినందున ధర్మమార్గమును దాటినడుచునో ఆవృత్తి దర్పమనంబడును. కామక్రోధములు ప్రసిద్ధములు యిటువంటిగుణములతోటిగూడుకొని తనశరీరమందు నితురులయందును సర్వత్రజ్ఞానరూపిగానున్న పరమేశ్వరునియందు ద్వేషముగలవారై అనగా పరమేశ్వరాజ్ఞారూపములగు శృతిస్మృతులను యావత్తుప్రమాణములని విశ్వాసముంచక తమకిష్టమైన విషయములందుమాత్రము ప్రమాణముగా నమ్మియుందురని భావము. సన్మార్గమందు ప్రవర్తించే మహాపురుషులయొక్క గుణములనుచూచి యోర్చలేనివారైయుందురు॥

శ్లో॥ తానహంద్విషతఃక్రూరాన్ సంసారేషునరాధమాన్ ।
క్షిపామ్యజస్రమశుభా నాసురీష్వేవయోనిషు॥ *

తా॥ జ్ఞానస్వరూపునియందు ద్వేషముగలవారై క్రూరస్వభావముగల ఆ యధములైన మనుష్యులను అసురస్వభావముగల జన్మలయందు అనగా సర్పవ్యాఘ్రాదిజన్మలయందే ప్రవేశింప జేయుచుందును అని శ్రీకృష్ణభగవానులు శెప్పుచున్నారు॥

శ్లో॥ అసురీంయోనిమాపన్నా మూఢాజన్మనిజన్మని । మా
మప్రాప్యైవ కౌంతేయ తతోయాంత్యధమాంగతిం॥

తా॥ మూఢులగు నీమూర్ఖజనులు క్రూరస్వభావముగల సర్ప వ్యాఘ్రాది జన్మలనుబొంది పరమేశ్వరుడనైన నన్ను లభించేమార్గమును చెందక అతిహీనమైనగతిని పొందుచుందురని శ్రీకృష్ణస్వామి చెప్పియున్నారు॥

ఓయిశిష్యా ఈప్రకారముగా మలినవాసనయొక్క స్వరూపస్వభావ ఫలవిశేషములు చెప్పబడెను.ఇకను శుద్ధవాసననుగూర్చి చెప్పెదము॥

* శుద్ధవాసననిరూపణము. *

శ్లో॥ పునర్జన్మాంకురంత్యక్త్వా స్థితాసంభృష్టబీజవత్ ।
దేహార్థంధ్రియతేజ్ఞాతజ్ఞేయాశుద్ధేతిచోచ్యతే॥ *

తా॥ వేయించిన విత్తనములే ప్రకారము మొలచుటకు యోగ్యతలేకయుండునో నాప్రకారమే పునర్జన్మకు కారణముగాక దేహధారణమాత్రమున కుపయోగానుండి తెలియదగిన తత్వమును చక్కగా తెలుసుకొనియుండు వాసన శుద్ధవాసన యనబడును॥

ఓయిశిష్యా ఈతెలియతగిన తత్వముయొక్క స్వరూపము భగవత్గీత పదమూడవ యధ్యాయమునందు చెప్పబడినది॥

శ్లో॥ జ్ఞేయంయత్తత్ప్రవక్ష్యామి యత్ జ్ఞాత్వామృతమశ్నుతే।
అనాదిమత్పరంబ్రహ్మ నసత్తన్నాసదుచ్యతే॥ *

తా॥ వెనకజెప్పిన యమానిత్వాది సాధనములచేత దేనిని దెలిసికొనవలయునో నాతత్వమును తెలియజెప్పెదను ఏతత్వమును తెలిసినపురుషుడు మోక్షమును పొందునో ఆతత్వము జన్మలేకయున్న సర్వాధికమైన పరబ్రహ్మస్వరూపమేను. ఈపరమాత్మ స్వరూపము అవాఙ్మానసగోచరమైనందున వేదమునందుండు విధివాక్యములచేతగాని నిషేధవాక్యములచేతగాని ప్రతిపాదింప నలవిగాదు॥

శ్లో॥ సర్వతఃపాణిపాదంతత్సర్వతోక్షిశిరోముఖం।
సర్వతశ్శ్రుతిమల్లోకే సర్వమావృత్యతిష్ఠతి॥ *

తా॥ ఇదిగాక నీపరబ్రహ్మ సర్వవ్యాపకమై సర్వాత్మకమైయు
న్నందున సర్వప్రదేశములయందుండు హస్తపాదాద్యవయవములు త
నవిగాను అట్లే నేత్రములు శిరస్సులు ముఖములు కర్ణములు యావత్తు
తనవిగాను కలిగియుండును॥

శ్లో॥ సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితం ।
అసక్తంసర్వభృచ్చైవ నిర్గుణంగుణభోక్తృచ॥ *

తా॥ ఇదిగాక నీపరబ్రహ్మ సకలేంద్రియములను విషయములను
ప్రకాశింపజేయుచు చెవి మొదలగు ఇంద్రియములుగాని శబ్దాదివిషయ
ములుగాని లేనిదైయుండును. సమస్తపదార్థ సంబంధములేనిదైనప్ప
టికిన్ని సమస్తమునకు నాధారమయి యుండును. స్వతః సత్వరజస్త
మోగుణములు లేనిదైనప్పటికి సత్వాదిగుణములను సన్నిధానమాత్ర
ముచేత ప్రవర్తింపజేయుచుండును॥

శ్లో॥ బహిరంతశ్చభూతానా మచరంచర మేవచ । సూక్ష్మ
త్వాత్తదవిజ్ఞేయం దూరస్థంచాంతికేచతత్॥ *

తా॥ ఇదిగాక నీపరబ్రహ్మ సమస్త భూతములకు కారణమై
నందున ఆభరణములలో బంగారు లోపల వెలుపల ఏకరూపముగా
వ్యాపించియున్నట్లు సర్వభూతములయొక్క లోపల వెలుపల నేకరూ
పముగా వ్యాపించియున్నది. సర్వకారణమైనందుననే స్థావరములగు
వృక్షపర్వతాదులుగాను తిరిగెడు మనుష్యాదులుగాను గూడాయున్నది
ఈప్రకారము సర్వభూతస్వరూపముగా నున్నప్పటికి రూపాదిధర్మ
ములులేనిదైనందున విస్పష్టముగా తెలియశక్యముగాదు. జ్ఞానములేని
వారికి అనేకలక్షలయోజనముల దూరమున కావలయున్నట్లు దోచబడు
ను. జ్ఞానముగలవారికైతేనో ప్రత్యగాత్మస్వరూపముగా నున్నందున
చాలాసమీపమునందే యున్నట్లు కనుబడును॥

శ్లో॥ అవిభక్తంచభూతేషు విభక్తమివచస్థితం । భూత
భర్తృచతత్ జ్ఞేయం గ్రసిష్ణుప్రభవిష్ణుచ। జ్యోతిషా
మపితత్ జ్యోతిస్తమసః పరముచ్యతే॥ *

తా॥ ఇదిగాక సమస్తభూతములయందు సద్రూపముచేత ఒకటైయున్నప్పటికి ఆయావస్తు రూపముచేత వేరుగా కనుపడుచుండును. అనగా లోకమునందు కుండవున్నది వస్త్రమున్నది గోడవున్నది యిటువంటి వ్యవహారములయందు వేరువేరుగానున్నప్పటికి వున్నదని చెప్పబడే సద్రూపము అంతటనేకరూపముగానున్నందున పరబ్రహ్మ సత్తాస్వరూపముచేత నంతట నేకరూపముగానుండియు ఘటపటాది ఉపాధి భేదములచ్చేత వేరుగా కనుపడుచుండునని భావము॥

సమస్తభూతములను స్థితికాలమందు పోషించుచూ లయకాలమునందు నసింపజేయుచూ సృష్టికాలమురాగానే తిరిగియధాపూర్వకముగా స్వమాయాశక్తినవలంభించి సృజించుచుండును. యిదిగాక ప్రకాశింపజేయు స్వభావముగల సూర్యాది తేజస్సులనుకూడా ప్రకాశింపజేయు స్వభావముకలదిన్ని అజ్ఞానముచేత నెంతమాత్రముగానైన కనపడనిదనిన్ని చెప్పబడుచున్నవి॥

✻ జ్ఞేయస్వరూపమగు పరబ్రహ్మలక్షణము. ✻

జ్ఞేయస్వరూపమును ప్రతిపాదించే నీశ్లోకములయందు తటస్థలక్షణముచ్చేత ప్రతిపాదించుటకుగాను సోపాదికబ్రహ్మస్వరూపమును స్వరూపలక్షణముచేత ప్రతిపాదించుటకుగాను నిరుపాధిక బ్రహ్మస్వరూపమును ప్రతిపాదింపబడినది. ఓయిశిష్యా ఈబ్రహ్మమునకు రెండు లక్షణములుగలవు. అవియేవన; స్వరూపలక్షణమనియు తటస్థలక్షణమనియు రెండులక్షణములుగలవు. అదెట్లన ఒకానొక సమయమునందు లక్ష్యవస్తువుతో సంబంధించి లక్ష్యవస్తువును తెలియజేయునది తటస్థలక్షణమని చెప్పబడును. యిందుకు దృష్టాంతమును చెప్పెదము. యజ్ఞదత్తుడనువాడు కాశీపట్టణములో దేవదత్తుడను భ్రాహ్మణుని గృహమునకుపోదలచి యచ్చట దేవదత్తునిగృహమెద్ది యోతెలియక సమీపమందున్న యొకమనుష్యునిజూచి దేవదత్తగృహమెద్దియనియడిగెను. అప్పుడా దేవదత్త గృహమందొక కాకమెక్కియుండగాచూచి యామనుష్యుడు కాకముగలది దేవదత్తునిగృహమని చెప్పిపోయెను. యిందుచేత యజ్ఞ

దత్తుడు దేవదత్తునిగృహమెరిగి యందులోఁ బ్రవేశించెను. ఇచ్చట దేవ దత్తునిగృహములక్ష్యము| కాకము లక్షణము|ఈలక్షణమైన కాకముయెప్పటికిన్నీ ఈదేవదత్తుని గృహమందు సంభవించి యుండునదికాదు. యజ్ఞదత్తుడు దేవదత్తగృహమేదియని యడిగేకాలమునందు మాత్రముసంభవించియుండెను. గనుక నీకాకము దేవదత్తగృహమును తెలియజేయు విషయమై తటస్థ లక్షణమని చెప్పబడినది. ప్రకృతమందు నీప్రపంచముయొక్క జన్మస్థితిలయములకు కారణమైనది. పరబ్రహ్మయని చెప్పితే నిచ్చట పరబ్రహ్మ లక్ష్యము| జన్మస్థితిలయ కారణత్వము లక్షణము| ఈపరబ్రహ్మసృష్టికి పూర్వకాలమునందు ప్రళయమున కనంతరకాలమునందును నిష్ప్రపంచమై నిర్విశేషముగా నున్నందున నీజన్మస్థితికారణత్వ మీజన్మస్థితి కాలములయందుదప్ప తక్కినకాలములయం దీపరబ్రహ్మయందుండునదికాదు. అయిన పరబ్రహ్మ స్వరూపమును తెలియజేయుచున్నందున నీజగజ్జన్మస్థితిలయ కారణత్వము పరబ్రహ్మమును తెలియచేసేవిషయమై తటస్థలక్షణమని చెప్పబడును. ఎప్పటికిని లక్ష్యవస్తువుతో సంబంధించి లక్ష్యవస్తువును తెలియజేయునది స్వరూపలక్షణ మనబడును.

ఇందుకు దృష్టాంతమును జెప్పెదము. ఎప్పుడును చంద్రస్వరూపమునుజూచి యెరుగని పురుషుడు మరియొక పురుషునిజూచి ఈనక్షత్రమండలమందు చంద్రుడనే వాడెవ్వడని యడుగగా విశేషకాంతిగలవాడె చంద్రుడని చెప్పెను. ఇట్లుచెప్పగా నాపురుషుడు చంద్రస్వరూపమును తెలుసుకొనెను. ఇచ్చట చంద్రుడు లక్ష్యము| విశేషకాంతిలక్షణము| ఈవిశేషకాంతి చంద్రునియం దొకానొకప్పుడు సంబంధించియుండునదికాదు. సర్వకాలములయందు సంబంధించియుండును. సర్వకాలములయందు సంబంధించియుండి చంద్రుని తెలియచేయుచున్నందున ఈవిశేష ప్రకాశము స్వరూపలక్షణమని చెప్పబడెను. ప్రకృతమందు సత్యజ్ఞానానందములు బ్రహ్మకు స్వరూపలక్షణము|ఇందులో పరబ్రహ్మలక్ష్యము| సత్యజ్ఞానానందములు లక్షణములు|ఈసత్యజ్ఞానానంద

ము లొకప్పుడు మాత్రము బ్రహ్మతో సంబంధించియుండి మరియొకప్పు
డు సంబంధించక యుండునవి కావు. గనుక నీసత్యజ్ఞానానందములు బ్ర
హ్మస్వరూపమును తెలియజేయు విషయమై స్వరూపలక్షణమని చెప్పబడు
ను. ఓస్వామీ యీవాసనయొక్క లక్షణమును ప్రతిపాదించునప్పుడు వె
నకముందు యుక్తాయుక్తములను విచారించకనే ప్రవర్తించునది వాసన
యని చెప్పియుంటిరి॥ శిష్యునిప్రశ్న.

జ్ఞేయమగు పరబ్రహ్మను తెలుసుకొనే జ్ఞానము విచారముచేతక
లుగునది గాని విచారములేక కలుగునది కాదు. గనుక జ్ఞానజ్ఞేయమగు ప
రబ్రహ్మజ్ఞానము యేలాగున శుద్ధవాసనయని చెప్పవచ్చునని సమాధా
నమును చెప్పుచున్నాను.

ఓయి వాసనాలక్షణమును చెప్పినప్పుడే దృఢభావనచేత వెనక
ముందు విచారించక ప్రవర్తించునది వాసనయని చెప్పినారము. గనుక
అనేకజన్మములయందు దృఢముగా నభ్యసింపబడియున్నందున అహం
కార మమకార కామక్రోధ లోభాది మలినవాసనలేప్రకారము పరుల
చే నుపదేసింపబడకపోయిన స్వయముగానే పుట్టుచుండునో నాప్రకా
రమే బ్రహ్మజ్ఞానమును మొదట గురూపదేశ వేదాంతవాక్య విచారా
దులచేత నుదయించినప్పటికి సర్వకాలము యేమరక శ్రద్ధాభక్తులతో
టి బ్రహ్మతత్వమును ధ్యానించుటచేత కొంతకాలమునకు పరబ్రహ్మస్వ
రూపము ప్రయత్నములేకనే ఘటాదివస్తువులవలె తోచుచుండును. ఇటు
వంటి ప్రయత్నములేక కలిగే బ్రహ్మజ్ఞానముతోటి కలసి ప్రవర్తించు నే
త్రాదింద్రియ వ్యవహారము శుద్ధవాసనయని చెప్పబడినది.

ఇట్టి శుద్ధవాసన దేహయాత్రకుమాత్ర ముపయోగించు గానిదం
భాహంకార ద్యసురసంపదను పుట్టించుటకు జన్మాంతరమును సంపాదిం
చే ధర్మము నార్జించుటకున్ను అగ్నిలోబడి మాడినవిత్తులు బొట్టలోబో
సి నిండించుటకుమాత్ర ముపయోగించునుగాని మంచియన్నమును చే
యుటకుగాని పైరును మొలిపించుటకుగాని ఏప్రకార నుపయోగించ
వో నాప్రకారమే వుపయోగించదు. ఓయిశిష్యా ఈ మలినవాసన

లోకవాసనయని శాస్త్రవాసనయని దేహవాసనయని మూఁడువిధము
లుగా యున్నది॥

—* లోకవాసన వివరణము. *—

లోకవాసనయనగా లోకములోనుండు జనులందరు నన్నుఏప్ర
కారముగా నిందించకయుందురో ఏప్రకారము స్తుతిచేయుదురో నాప్ర
కారము సంచరించెద ననే యభిమానము లోకవాసనయనబడును. ఈ
వాసన సంపాదించుటకు శక్యమైనది కానందున మలినవాసనయని చె
ప్పఁతగియున్నది అది యెటువలెనంటే॥

శ్లో॥ కోన్వస్మిన్ సాంప్రదంలోకే గుణవాన్ కశ్చవీర్యవాన్ ।
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః॥ *

తా॥ పూర్వకాలమందు వాల్మీకిమహాఋషి యానారదమహా
ఋషినిగూర్చి పూజనలగావించి యోస్వామీ ఈలోకమునందు సమస్త
మైనపురుషులలో సత్యపురుషుడు యెవడుగానుండును. శత్రుసైన్యము
లోనికి తనయింటిలోపలికివలె వెళ్లు సామర్థ్యముకలవాడును సకలధర్మ
ములను తెలిసినవాడును ఉపకారము యెప్పటికిని మరువనివాడునుఆడి
బొంకనివాడును సత్యవ్రతమును మరణకాలమునందుకూడా విడువని
వాడును యెవడుగానుండునో కరుణించి యాపురుషుని దెలుపవేయన
న్నారదమహాముని యోచించి చెప్పనారంభించెను॥

శ్లో॥ ఇక్ష్వాకు వంశప్రభవో రామోనామ జనైశ్శ్రుతః ।

తా॥ ఇక్ష్వాకు వంశమునందు బుట్టిన రాముడనే యొక పురు
షుడు సమస్తజనులచేత తెలియబడి నీవడిగిన సమస్తగుణములు కలవా
డని వుత్తరముజెప్పిరి. ఇట్లు నారదాది మహాఋషులచే నాదరింప దగిన
సుగుణములుగల శ్రీరాములవారికిన్ని పతివ్రతా శిరోమణియైన జగన్మా
తయగు సీతాదేవికిన్ని వినుటకు శక్యముగాని లోకాపవాదముప్రాప్తిం
చినది. యికను సాధారణ మనుష్యులు యెట్లు లోకవిరోధము లేకుం
డా సంచరించగలరు. ఇదిగాక దక్షిణదేశపు బ్రాహ్మణులచేతఉత్తరదే
శపు బ్రాహ్మణులు వేదవేదాంతములను చదివినవారైనప్పటికి మాంసభ

క్షణము చేయుచున్నారని నిందింపబడుచున్నారు. ఉత్తరదేశబ్రాహ్మణులచేత దక్షిణదేశపు బ్రాహ్మణులు మేనరికమును జేయుచున్నారని నిందింపబడుచున్నారు ఋగ్వేదబ్రాహ్మణులు శుక్లయజుర్వేదముకంటే ఋగ్వేదము హెచ్చని తలచెదరు. ఇటువలె తమతమ కుల గోత్ర బంధువర్గేష్ట దేవతాదులను హెచ్చని తలచి స్తుతిచేయడము యితరులకులగోత్రాదులను తక్కువైనవని నిందించడము పండితులు మొదలు పామరులవరకు ప్రసిద్ధముగా గనుపడుచున్నది॥

శ్లో॥ శుచిః పిశాచో వికలో విచక్షణః ।
క్షమోప్యశక్తో బలవాన్ చదుర్బలః ।
నిస్వోప్యచోరః సుభగోప్యకామీ ।
కోలోకమారాధయితుంసమర్థః॥ *

అని పూర్వగురువులచే చెప్పబడినది॥

తా॥ ఈలోకములో నొకడు సదాచారము గలవాడుగాను మరియొకడు దురాచారము గలవాడుగానుండును ఒకడు విద్యాహీనుడై మూర్ఖుడుగానుండును మరియొకడు పండితుడుగానుండును ఒకడు పుష్టిగలవాడై సమర్థుడైయుండును మరియొకడు శరీరపాటవములేకబలహీనుడుగానుండును ఒకడు ద్రవ్యబల మనోబలములుగలవాడైయుండును మరియొకడు యివి రెండును లేక యుండును. ఒకడుధనములేక బీదవాడుగానున్నప్పటికి దొంగతనము మొదలగు పనులులేకయుండును మరియొకడు ధనముగలిగియున్నను దొంగపనులు మొదలగునవి జేయుచుండును ఒకడు చక్కనివాడైనను కాముకుడు కాకయుండును మరియొకడు కురూపియైనను అతికాముడైయుండును. వీరందరు నొకొక్కరిస్థితిని యొకరొకరు నిందించుచుందురు. కాబట్టి సకలజన చిత్తములననుసరించి సంచరించుట కెవనికి శక్యమై యుండదని యర్థము॥

ఇదిగాక॥

శ్లో॥ విద్యతేన ఖలుకశ్చిదుపాయః ।
సర్వలోక పరితోష కరోయం ।

సర్వదాస్వహిత మాచరణీయ్యం।
కింకరిష్యతిజనోబహుజల్పః॥ ❀

అని కూడా వినబడుచున్నది॥

తా॥ సకలజనులను సంతోషింపజేయు నుపాయము లోకము నందొకటియును గనుపడదు గాన తనకు హితమైన మార్గము నాలోచించి తిరుగవలెనేగాని లోకులు భూషింతురో నిందింతురో యని ఆలోచించతగదు వేరు వేలుమాటలాడుజనులు ఏమిజేయుదురని యర్థము॥

కాబట్టి ఓయిశిష్యా నీలోకవాసన మలిన వాసనమనే యభిప్రాయముచేతనే తత్వజ్ఞాని ఈలోకులందరు దూషించినా భూషించినా శాస్త్రవిహిత ధర్మములనాచరించుచు సమాన బుద్ధిగలవాడై యుండవలయును॥

అనిన శిష్యుండు యోస్వామి శాస్త్రవాసన యెటువంటిదో తెలుపవేయనిన శాస్త్రవాసనను జెప్పనారంభించెను॥

ఓయిశిష్యా నీశాస్త్రవాసన పాఠవ్యసనమని బహుశాస్త్రవ్యసనమని అనుష్టాన వ్యసనమని మూడువిధములు॥

ఈపాఠవ్యసనము భరద్వాజమునియందు గనుబడుచున్నది అదెట్లన భరద్వాజుడనుఋషి మూడుపురుషాయుష్య కాలములయందు మూడువేదములనభ్యసింపగా దేవేంద్రుడువచ్చి మీకేమికావలయునని యడుగగా దేవేంద్రా నాలవవేదము సంపూర్ణముజేయు వరమివ్వవేయన. ఓయిభరద్వాజ ఇది యొకపురుషునకు సాధ్యముకానందున మలినవాసనయనిబోధించి, ఓయిభరద్వాజ ఈవృధాపాఠము ప్రయోజనకారి కాదని మోక్షసాధనమగు సగుణ బ్రహ్మవిద్య నుపదేశించినటుల పురాణములయందు వినబడుచున్నది॥

ఓయి సుగుణశాలీ వగు శిష్యుడా బహుశాస్త్రవ్యసనమును చెప్పుచున్నాము వినుము ఇందుకు దూర్వాసుడనుఋషి యనేకవిధములగు శాస్త్రపుస్తకములను సంపాదించి వాటితోగూడా శివదర్శనమునకై

కైలాసమునందుండు సాంబశివునిసభకుపోగా ఆసభనుండు ఋషులలో నారదమహాముని యాదుర్వాసులనుజూచి నీవుబహుశాస్త్రముల కట్ట నుమోయుచున్నావు వీటిసారమునీకు తెలియదుకస్తూరిమొదలగు సుగంధముల భారమునుమోయు గాడిదకును నీకును భేదమేమియులేదని ఆక్షేపించిరి అందువలన దూర్వాసముని రోషయుక్తుడై పుస్తకకట్టను జలధిలో పారవైచి సాంబమూర్తిచేత నాత్మవిద్యనుపదేశింపబడి కృతార్థుడాయెనని కావషేయ గీతలయందు చెప్పియున్నది॥

కాబట్టి బ్రహ్మవిద్యయనునది బహిర్ముఖుడై విషయాసక్తిగలిగి గురుకటాక్షపాత్రుడు గానివానికి సర్వశాస్త్రములను చూచినా కలుగనేరదు॥

యిందుకుప్రమాణము॥   శ్రుతి॥

నాయమాత్మా ప్రవచనేనలభ్యో న మేధయా న బహునా శ్రుతేన॥

తా॥ ఈయాత్మ గురుకటాక్ష పాత్రులుకానివారికి కేవల వేదాంతశాస్త్రమును అనేకసార్లు శ్రవణముచేసిన దానియర్థమును మననముజేసినా మనస్సునందనేకమార్లు ధ్యానముజేసినా తెలియబడదని యర్థము॥

శ్లో॥ బహుశాస్త్రకథాకంథా రోమంథేనవృథైవకిం ।
అన్వేష్టవ్యంప్రయత్నేన తత్వజ్ఞైర్జ్యోతిరాంతరం॥ ॥

తా॥ అనేకశాస్త్రములను మాటిమాటికి పాఠముజేసినందున ప్రయోజనమేమియులేదు గనుక తత్వజ్ఞులగు పురుషులు హృదయపుండరీకమునందుండు స్వప్రకాశ పరబ్రహ్మను ప్రయత్న పూర్వకముగా తెలుసుకోవలయును॥

శ్లో॥ ఆదిత్యచతురో వేదాః ధర్మశాస్త్రాణ్యనేకశః । బ్రహ్మ
తత్వంనజానాతి దర్విపాకరసంయథా॥ ॥

తా॥ నాలుగువేదములను మనుస్మృతి మొదలగు ధర్మశాస్త్రములను మీమాంసాది శాస్త్రములను చదివియును అన్నాదిపదార్థము

లపాకముఁజేయు గరిటె రుచి నెరుగనట్లు॥ శాస్త్రసారమగు చిద్రూ బ్రహ్మమును నెరుగఁడు॥

ఓయిశిష్యా గురుకటాక్షపాత్రుఁడుగాని వానికి సమస్తశాస్త్రములు తెలిసినా వాటియొక్క సారార్థమైన పరబ్రహ్మము తెలియబడదని చెప్పియున్నది॥

ఇదియునుంగాక ఛాందోగ్యోపనిషత్తులో నారదమహాముని నాల్గువేదములను అరువైనాల్గువిద్యలను సంపూర్ణముగా చదివి బ్రహ్మజ్ఞానములేనివాఁడై సనత్కుమారునివద్దికిపోయి వారివలన నాత్మతత్త్వమును తెలిసి కృతార్థుఁడాయెనని వినబడుచున్నది. ఓయిశిష్యా అనుష్ఠానవ్యసనమనునది విష్ణుపురాణములో ఋభుమహాఋషియొక్క శిష్యుఁడగు నిదాఘునియందునూ వాసిష్ఠరామాయణములో దాశూరుడనే బ్రాహ్మణునియందును వున్నట్టు చెప్పబడియున్నది॥

అదియెట్లనిన నిదాఘుడను బ్రాహ్మణుడు ఋభుమహామునియొద్ద సమస్తవేదవేదాంగములను సమాప్తముగాచదివి గృహస్థాశ్రమము అంగీకరించి అశాస్త్రోక్తముగా కర్మలచేయవలయుననే అభిమానముతో కర్మలజేయుచుండగా నాశిష్యునికి బ్రహ్మవిద్యయందుశ్రద్ధను కలుగజేయుటకై శిష్యగృహమునకుబోయి కొన్నియుక్తులచేత బ్రహ్మవిద్యనుపదేశించి యాశ్రమమునకుపోయి కొంతకాలమునకు శిష్యుడు బ్రహ్మవిద్యానిష్ఠకలవాఁడైయున్నాఁడా లేదా యని తెలియుటకు తిరుగా నిదాఘునియింటికివెళ్లగా అప్పటికి యానిదాఘుడు కర్మయందేనడుచుటకు శ్రద్ధగలిగి యుండటంజూచి ఖిన్నుఁడై యాతనికి బ్రహ్మవిద్యయందు నిష్ఠ దృఢముగా కలిగేలాగున బోధించిరని విష్ణుపురాణమునందు వినబడుచున్నది.

ఇదియునుంగాక దాశూరుడను బ్రాహ్మణుడు కర్మానుష్ఠానమునందు చాలాశ్రద్ధకలవాఁడై యోగ్యమైనదేశమును పరీక్షించుటకైభూమియందంతటనుతిరిగి యోగ్యమైనదేశమును కానకపోయెనని వాసిష్ఠరామాయణమందు చెప్పబడినది.

ఈకర్మవాసన మలినమని ముండకోపనిషత్తులో పఠింపబడినది.

శ్రుతి॥ ప్లవాహ్యేతే అదృఢయజ్ఞరూపా।
అష్టాదశోక్తమవరంయేషుకర్మా।
ఏతత్ శ్రేయోభినందంతిమూఢా।
జరామృత్యూతేపునరేవాపియంతి॥

తా॥ బ్రహ్మ అధ్వర్యుడు హోత ఉద్గాత ప్రతిప్రస్థాత మైత్రావరుణ సోమప్రవాక వీరుమొదలగు పదియారుగురు ఋత్విక్కులు పత్నీయజమానులిద్దరూ సమష్టికి పదునెనిమిది పురుషులచేత సంపాదింపబడి శరీరఆయాస సాధ్యమై స్వల్పఫలమును కలుగచేసేదైనందున నికృష్టమగు కర్మరూపమైన యజ్ఞములు సంసారసముద్రమును దాటనిచ్చగలవానికి ఓటిఓడలవంటి సాధనములు ఈ యజ్ఞములనే సుఖసాధనములుగానమ్మి యెవరుచేయుచుందురో వారుమాటిమాటికి దుఃఖరూపమైన పుట్టుచావులనే సంసారమునే పొందుచుందురుగాని ఈసంసారమునుండి తరింపచాలరు॥

శ్రుతి॥ అవిద్యాయామంతరేవర్తమానాః।
స్వయంధీరాః పండితంమన్యమానాః।
జంఘన్యమానాః పరియంతిమూఢాః
అంధేనైవనీయమానాయథాంధాః॥

తా॥ అజ్ఞానములోపడి యేమియు దెలియకుండా వుండిన్ని తాము సమస్తమును తెలిసిన పండితులమని తలంచి రోగాద్యనేకానర్థములచేత పీడింపబడి పుట్టుగుడ్డివారిచేత దారిచూపింపబడి నడిచే పుట్టుగుడ్డివారివలె యెప్పటికిని దారిగానక బాధలయందే పడుతూ తిరుగుచూనుందురు॥

శ్రుతి॥ ఇష్టాపూర్తంమన్యమానావరిష్టం।
నాన్యత్ శ్రేయోవేదయంతేప్రమూఢాః।
నాకస్యపృష్ఠేతేసుకృతేనుభూత్వా।
ఇమంలోకంహీనతరంవావిశంతి॥

తా॥ యని యాగాది శ్రౌతకర్మలను వాపీకూప తటాకనిర్మాణాది స్మార్తకర్మలను ముఖ్యముగా పురుషార్థ సాధనములుగా తలచి మూఢులగుజనులు మోక్షమనే పరమపురుషార్థము వున్నదనిదానికిసాధనమగు తత్వజ్ఞానమొకటియున్నదని తలచక యుందురు. ఇట్టిమూఢులు స్వర్గఫల మనుభవించి అతిహీనమగు నీమనుష్యలోకమును గూర్చి తిరిగ ప్రవేశింతురు॥

ఓయిశిష్యా యిటులనే భగవద్గీతలయొక్క రెండవ అధ్యాయమునందు కూడా చెప్పబడియున్నది॥

శ్లో॥ యామిమాం పుష్పితాంవాచం ప్రవదంత్య విపశ్చితః।
వేదవాద రతాఃపార్థ నాన్యద స్తీతివాదినః।
కామాత్మాన స్స్వర్గపరా జన్మకర్మ ఫలప్రదాం।
క్రియావిశేష బహుళాం భోగైశ్వర్య గతింప్రతి॥ *

తా॥ ఓయియర్జునా మూఢులగు పురుషులు వేదములయందు ఫలములను స్తుతించెడు అర్థవాదపు మాటలయందు ప్రమాణబుద్ధులైవేదవాక్య ఫలమగు స్వర్గమే ఆధారముగాని మరియొక ఈశ్వరుడనే ప్రాప్యములేదని చెప్పువారై యెల్లప్పుడు ఫలముల గోరుచు స్వర్గమే మోక్షమని తలచువారై స్వర్గభోగములగు దేవభోగములను పొంద సాధనలగు జ్యోతిష్టోమాది క్రియలను మనుష్యజన్మలను వాటియందు చేయుకర్మలను ఫలములగు సుఖదుఃఖాదులను కల్గించు పుష్పములతోనున్న విషవృక్షమువలె యవిచార సుందరమగుకొన్నివాక్యములనుచెప్పుచుందురు॥

శ్లో॥ భోగైశ్వర్య ప్రసక్తానాం తయాప హృతచేతసాం।
వ్యవసాయాత్మికాబుద్ధి స్సమాధౌ నవిధీయ్యతే॥ *

తా॥ వెనుకచెప్పిన ధనభోగాసక్తులై ఫలములజెప్పు వేదవాక్యముల ఆకర్షింపబడిన మనస్సుగల యాపురుషులకు నిశ్చయబుద్ధి గలుగదు అనగా వేదములం దచ్చటచ్చట యన్యాయభిప్రాయములతో నిత్యములనిచెప్పిన స్వర్గఫలములను నిత్యమనినమ్మి సాభిప్రాయగా జెప్పిన

ఈశ్వరునియందు సత్యమైన జ్ఞానములేని వివేకహీనులగు పురుషులకు పరబ్రహ్మజ్ఞానమందు బుద్ధి పుట్టనేరదని యభిప్రాయము॥

శ్లో॥ త్రైగుణ్య విషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।
నిర్ద్వంద్వో నిత్యసత్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

తా॥ సత్వ రజస్తమో గుణులగు పురుషులగూర్చి యాగాదులను వేదములు బోధించుచున్నవి. ఓయి యర్జునా ఫలవాంఛలేనివాడవు కమ్ము సుఖదుఃఖములను ద్వంద్వములను సహించు స్వభావుడవై ధైర్యము నవలంబించి సుఖాసుఖముల కోరక సుఖాసుఖములకును సర్వశక్తుడు పరమేశ్వరుడే గనుక నెరవేర్చునని మహావిశ్వాసము గలిగియుంటివో నిష్కామత్వమును బొందగలవు॥

శ్లో॥ యావానర్థ ఉదాపానే సర్వతః సంప్లుతోదకే ।
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః॥

తా॥ కొద్దికొద్దిజలముగల గుంటలలో స్నానపానాది పనులు వేరువేరుగా చేయవలయు నప్పటికి చాలానీరుగల పెద్దచెరువులో స్నానపానాది క్రియలన్ని యొకచోటే చేయుటకు శక్యమైయెట్లుండునో ఆప్రకారమే యొకొక్క కర్మచేత వేరువేరు పొందదగిన ఫలములన్నియు నొక బ్రహ్మజ్ఞానముచేతనే బ్రహ్మవేత్తయగువానికి లభించునుయని యిట్లు కృష్ణభగవానులు ఆనతిచ్చియున్నారు. కాబట్టి ఓయిశిష్యా శ్రుతిస్మృతులయందు కర్మవాసనయనునది మలినము గనుక పునర్జన్మకు కారణమని విస్పష్టముగా చెప్పబడినది యనిన విని ఓదయానిధివగుగురుమూర్తి దేహవాసనయనునది యెటువంటిదో కరుణించి తెలుపవేయనిన నాగురుమూర్తి చెప్పందొడంగె॥

* దేహవాసన నిరూపణము.

ఓయిశిష్యా దేహవాసనయనునది దేహాత్మతత్వభ్రాంతియనియు గుణాదాన భ్రాంతియని దోషాపనయన భ్రాంతియని మూడువిధములుగానున్నది. అందులో దేహమందాత్మత్వ భ్రాంతికలదని॥

భా॥ దేహమాత్రం చైతన్య విశిష్టమాత్మేతి
ప్రాకృతా లోకాయతికాశ్చ ప్రతిపన్నాః॥

తా ॥ జ్ఞానముతో గూడియున్న ఈదేహమే యాత్మయని శాస్త్రజ్ఞానములేని పురుషులున్ను శాస్త్రజ్ఞానము కలవారిలో చార్వాకులున్ను తలచుచున్నారని భాష్యకారులచే చెప్పబడినది॥

కాబట్టి ఓయిశిష్యా లోకాయతికమనే నామముగలదై యున్నది. ఈమతము దేవగురువగు బృహస్పతిచే చేయబడినది. యిందులో పృథివి, జలము, తేజస్సు, వాయువు, ఈనాలుగే భూతములు. యివి స్త్రీ పురుషశరీరములయందు శుక్ల శోణితములుగా నేర్పడి కూడికచేత దేహాకారమును పొందినప్పుడు వీటియందు జ్ఞానమను నొక విశేషగుణము పుట్టును. జ్ఞానముతోకూడిన దేహమే యాత్మయని చెప్పబడును గాని నీదేహముకంటే వేరై జ్ఞానమునకు ఆశ్రయమైన యాత్మయను జీవుడొకడులేడు. ప్రత్యక్ష మొకటియే ప్రమాణము గనుక శివలోక విష్ణులోకాదులు కల్పింపబడినవిగాని వాస్తవముగాలేవు సుఖమేస్వర్గము దుఃఖమేనరకము దేహాకారముగా పరిణమించిన నాలుగు భూతములకు వియోగము కలుగుట మరణమని చెప్పబడును. ఇదియే మోక్షము ఇట్టి మోక్షము అందరికి సులభముగా సంభవించుచుండును. ఈమోక్షమునుగూర్చి ప్రయత్నముచేయ గిట్టదు. వైదికశాస్త్రములన్నియుప్రత్యక్షములకు విరుద్ధములైనందున నమ్మతగినవి కావని చెప్పెదు చార్వాకులు పంచకోశ వ్యతిరిక్తమగు చైతన్యాత్మను దెలియనేరక ఇట్లు జెప్పుచుందురు. యిందుకు॥

బలిచక్రవర్తి కొమారుడగు విరోచనుడు ఆత్మతత్వమును తెలియగోరి బ్రహ్మవద్దికిపోయి ముప్పదిమూడు సంవత్సరములు బ్రహ్మచర్యముతో శిశ్రూషచేసికూడా చిత్తదోషము నశించనందున బ్రహ్మచేత నుపదేశింపబడిన దేహాతిరిక్తాత్మ తత్వము నెరుంగజాలక దేహమునే యాత్మగాదెలిసి దైత్యదానవులకందరికి నాప్రకారమే ఉపదేశించెనని

చాందోగ్యోపనిషత్తు యెనిమిదవ ప్రపాఠములో వినబడు చున్నది. యని బల్కిన ఓస్వామీ గుణాధానభ్రాంతి యెట్టిదో దెలుపమన॥

గుణాధానభ్రాంతి వివరణము.

ఓయిశిష్యా యీదేహమునందు గుణములు గలుగ జేయుదుననే భ్రాంతి గుణాధాన భ్రాంతి యనబడును. ఇదిలౌకిక గుణాధానభ్రాంతియని శాస్త్రీయ గుణాధానభ్రాంతియని రెండువిధములు.యిందులో సౌందర్యగుణములను యీదేహమునకు సంపాదింపవలయుననేది లౌకిక గుణాధాన భ్రాంతియని చెప్పబడును॥

శాస్త్రోక్తపావనాది గుణముల నీదేహమునకు సంపాదింపవలయుననేది శాస్త్రీయ గుణాధాన భ్రాంతియని జెప్పబడును॥

ఈలోకమునందు కొందరు మధురముగా పాడుటకు తైలములు పుచ్చుకోవడమును మిరియములను భక్షించడమును చేయుచున్నారు॥

దేహమునకు మెత్తదనమును చక్కదనమును కలుగజేయుటకు గాను స్నానము సన్నవస్త్ర సుగంధాది ధారణము మొదలైన వాటిని చేయుచుందురు. శాస్త్రీయగుణములగు పావనములను గలుగ జేయుటకు గంగాస్నాన సాలగ్రామ తీర్థప్రాశనాదులను జేయుచుందురు॥

ఓయిశిష్యా దోషాపనయన భ్రాంతియనునదియు లౌకికమని శాస్త్రీయమని రెండువిధములు. లౌకికదోషములనగా ముఖ దుర్గంధాదులు శాస్త్రీయ దోషములనగా అపవిత్రాదులు॥

యిందులో లౌకికదోషములగు ముఖదుర్గంధాదులను నివర్తింపజేయుటకు వైద్యోక్త చికిత్సలను చేయుచుందురు. శాస్త్రీయ దోషములగు అపవిత్రములను శౌచాచమన స్నానసంధ్యావందనాదుల చేయుచుందురు॥

పాటకులు కొందరు కంఠమాధుర్యమును సంపాదించుటకు ప్రయత్నమెంతజేసిన పొందకనే యున్నారు. స్నానాదులను నిరంతరము జేసినప్పటికి కొందరి శరీరములు కఠినస్పర్శ కలవిగానే యున్నవి॥

సన్నవస్త్రి సుగంధధారణాదులచేత కనుపడేచక్కదనము లు సన్నవస్త్రిసుగంధాదులందున్నవిగాని దేహమందులేవు.

శ్లో॥ మాంసాసృక్పూయవిణ్మూత్ర స్నాయుమజ్జాస్థిసంహతౌ।
దేహేచేత్ప్రీతిమాన్మూఢో భవితానరకేపిసః॥ *

తా॥ మాంసము రక్తము దుర్వాసన అమేధ్యము మూత్రము నరములు మెదడు యెముకలు వీటికూడికెగానుండే ఈశరీరమునందు ప్రీతిగల మూఢుడు నరకమందుగూడా ప్రీతిగలవాడైయుండునని శ్రీ విష్ణుపురాణమునందు చెప్పబడియున్నది॥

శ్లో॥ స్వదేహాశుచిగంధేన నవిరజ్యేతయఃపుమాన్ ।
విరాగకారణంతస్య కిమన్యదుపదిశ్యతే॥ *

తా॥ తనశరీమందుండు దుర్వాసనచేత విరక్తినిబొందక నటిం చేపురుషునకు విరక్తిని సంపాదించే మరియొక కారణమేమి చెప్పతగి యున్నది.

ఓయిశిష్యా లోకసిద్ధములగు చక్కదనాదిగుణముల నీశరీరము నందు సంపాదించుటకు శక్యముకాదు ఒకానొకప్పుడుసంపాదించిన మరినిముషమునకు తనదోషమునే ఈశరీరముచూపుచుండును.

గనుకనే.

శ్లో॥ సర్వాశుచినిధానస్య కృతఘ్నస్యవినాశినః ।
శరీరకస్యాపికృతే మూఢాః పాపనికుర్వతే ॥

తా॥ సకలమైన అసహ్య మలమూత్రాదులకు నివాసమై స్నానసుగంధలేపన మాల్యధారణ ధూపనాది యత్నములచేత నెంతమం చినిచేశిన మరిక్షణములోనే వీటినంతా అడుగంటద్రోసి తనస్వాభావికదుర్గంధాదులను నీచశిరోమణియై బుద్బుదమువలెన స్థిరమైన ఈ శరీరమును పోషించుటకు మూఢులగుజనులు పరహింసాది పాపములను చేయుచున్నారే ఇదియేమివిచిత్రమని పూర్వులచేచెప్పబడినది॥

ఓయిశిష్యా శాస్త్రీయమగు గుణాధానము మరియొకశాస్త్రి ముచేత నివారింపబడుచున్నది యెట్లనగా॥

శ్రుతి॥ నహింస్యాత్సర్వభూతాని అనగా సమస్తభూతము లును హింసచేయతగదు హింసించినయెడల పాపముకలుగునని చెప్పె శాస్త్రము॥

శ్రుతి॥ అగ్నీషోమీయ్యంపశుమాలభేత ॥ అని

జ్యోతిష్టోమాదియాగములయందు అగ్నీషోములనే దేవతల నుద్దేశించి పశువును హింసించవలయునని చెప్పె మరియొక శాస్త్ర ముచేత బాధింపబడె అగ్నీషోమీయ్యాహింస పాపముకాదని చెప్పిన ట్టు గంగాజల సాలగ్రామతీర్థ కురుక్షేత్రాదులు పవిత్రములనిచెప్పె శాస్త్రములు॥

ఓయిశిష్యా ఈలాగంటి శాస్త్రములు సచ్ఛాస్త్రశ్రవణ సత్పు రుష సహవాస భక్తిమొదలయిన సద్గుణములు లేనివారికి గంగాస్నా నాదులు పాపనివారకములు కావనిచెప్పి మరికొన్నిశాస్త్రములచే బా ధింపబడి గంగాస్నానాదులు పవిత్రత్వ సంపాదకములు కావని చెప్పు చున్నవి॥ భాగవత దశమస్కంధోత్తరభాగము॥

శ్లో॥ యస్యాత్మబుద్ధిః కుణపేత్రిధాతుకే।
స్వధీకళత్రాదిషు భౌమఇజ్యధీః।
యత్తీర్థబుద్ధిశ్చ జలేనకర్హిచి।
జ్ఞనేష్వభిజ్ఞేషుసఏవగోఖరః॥ అనిచెప్పియున్నది॥

తా॥ ఏపురుషుడు వాత పైత్య శ్లేష్మ ధాతువులచేచేయబడి జడమై పీనుగనుబోలిన ఈశరీరమునందు ఆత్మత్వజ్ఞానమున్ను భార్యా పుత్రాదులు నేనేయను యభిమానము రాళ్లు వెండి రాగి మొదలగు లోహములచే చేయబడిన బొమ్మలయందు దేవతా యభిమానమున్ను గంగాదిజలములందు తీర్థత్వాభిమానమున్ను కలవాడైయుండి బ్రహ్మ జ్ఞానులగు మహానుభావులయందు ఆత్మత్వ మదియ్యత్వ దేవత్వ తీర్థ త్వ ప్రతిపత్తిలేనివాడైయుండునో అట్టిపురుషుడే పశువని గార్ధభమని చెప్పతగియున్నాడు॥

ఓయిశిష్యా శిలాదివిగ్రహములు గంగాది తీర్థములు ముఖ్యము గా దేవత్వ తీర్థత్వములు కలవికావని భాగవతమందే చెప్పబడినది॥

శ్లో॥ నహ్యమ్మయానితీర్థాని నదేవామృచ్ఛిలామయాః।
తేపునంత్యురుకాలేన దర్శనాదేవసాధనః॥ *

తా॥ జలమయములగు గంగా గోదావరి నదులు తీర్థములుగా వు మన్ను రాళ్లు మొదలగువానిచే చేయబడిన బొమ్మలు దేవతలున్ను గారు ఈతీర్థములని దేవతలని మూఢజనులచేత చెప్పబడు జలమయ మృచ్ఛిలామయములు తమనుసేవించేజనులను అనేకకాలమునకు ప విత్రులనుగా జేయునుగాని తత్క్షణమే పవిత్రులనుచేయజాలవు. గనుక ముఖ్యముగా తీర్థములని దేవతలని చెప్పతగినవికావు॥

ఓయిశిష్యా బ్రహ్మవేత్తలగు మహానుభావులు తమదర్శన మా త్రముచేతనే అజ్ఞాన చీకటిని పోనడచి మనోదోషముల బోనడచి బ్ర హ్మజ్ఞానమును కలుగజేసి జనులను పవిత్రులనుగా చేయుదురుగనుక బ్రహ్మవేత్తలగు సజ్జనులనే తీర్థములని దేవతలని ముఖ్యముగా చెప్ప తగియున్నారు॥ ఇదిగాక।

శ్లో॥ అత్యంతమలినోదేహో దేహీచాత్యంతనిర్మలః।
ఉభయోరంతరంజ్ఞాత్వ కస్యశౌచంవిధీయ్యతే॥ *

తా॥ ఈదేహము మూత్రపురీషాది బంధుర మయి యున్నందున నిండామలినమైనది ఆత్మయనునది సర్వదా అత్యంతపరిశుద్ధమైన పదా ర్థము ఈరెంటియొక్క స్వభావమును యోచిస్తే గంగాస్నానాదుల చేత దేనికి శుద్ధిని సంపాదింప తగియున్నది కాబట్టి ఈగంగాస్నానా దులు బ్రహ్మవేత్తకు ప్రయోజనకారులు కావని తాత్పర్యము॥

కాబట్టి ఓయిశిష్యా ఈశరీరము దుర్గంధములకు ఆలయము రోగ ములపుట్ట రోగములునివర్తించవు నివర్తించినా మరలరోగములు కలు గును ఇదిగాక తొమ్మిది రంధ్రములనుంచి మలములుకారుచుండగా వెం డ్రుకలనుండి నీరుకారుచుండగా నీశరీరమును స్నాన ధూపనసుగంధ

లేపనాదులచేత మర్గంధములను యెవడు పోగొట్టగలడు యిట్లు॥ పూర్వాచార్యులవారు చెప్పియున్నారు॥

శ్లో॥ నవచ్ఛిద్రకృతా దేహా స్రవంతిఘుటికాఇవ।
బాహ్యశౌచైర్నశుద్ధ్యంతి నాంతశ్శౌచంతువిద్యతే॥

తా॥ ఈదేహములు తొమ్మిది రంధ్రములుకలవై యెప్పుడున్ను చిల్లికుండలవలె మలములను స్రవించుచుండును శరీరము మీదిభాగములందు మన్ను జలములచ్చేత కడిగినందున శుద్ధిబొందవు లోపలిభాగములందు కడుగుటకు వీలుపడదు కాబట్టి ఓ యిశిష్యా నీయూదృవిధములగు దేహవాసన మలినవాసనయనియే చెప్పదగియున్నది. ఈదేహవాసన మలినవాసనయనే యభిప్రాయముచేతనే వాసిష్ఠ రామాయణమునందు వసిష్ఠమహాముని చే చెప్పబడినది॥

శ్లో॥ ఆపాదమస్తకమహం మాతాపితృవినిర్మితః।
ఇత్యేకోనిశ్చయో రామ బంధాయసద్విలోకనాత్॥

తా॥ తల్లితండ్రులచేతచేయబడి సిరపాదాదులతోకూడిన నీశరీరము నేనేను అనునిశ్చయము అబద్ధపుజ్ఞాన మాటచేత నీయాత్మను సంసారమందు బంధించుటకు కారణమైయున్నది॥

శ్లో॥ సాకాలసూత్రపదవీ సామహావీచివాగురా।
సాసిపత్రవనశ్రేణి దేహోహమితియామతిః॥

తా॥ శరీరము నేనేనను బుద్ధికాలసూత్రమనే నరకమున్ను మహావీచి నరకమున్ను అసిపత్రవనపంక్తియనే నరకమున్ను అయివున్నది

శ్లో॥ సాత్యాజ్యాసర్వయత్నేన సర్వనాశేప్యుపస్థితే।
స్ప్రష్టవ్యాసానభవ్యేన సశ్వమాంసేవపుల్కసీ॥

తా॥ ఆదేహాత్మబుద్ధి సర్వపాపములకు మూలమైయున్నందున తనకు యెన్నికష్టములు వచ్చేటట్టయినా పడి సర్వప్రయత్నములనుచేసి ఈదేహాత్మబుద్ధిని విడువవలెను సజ్జనుడు ఈదేహాత్మబుద్ధిని కుక్కమాంసమును చేతిలోవుంచుకొనియుండే చండాలస్త్రీనివలె యించమాత్రము అంటకూడదు॥

శ్లో॥ లోకవాసనయాజంతో శ్శాస్త్రవాసనయాపిచ।
దేహవాసనయాచాపి యథావన్నైవజాయతే॥

తా॥ లోకవాసనచేత దేహవాసనచేత శాస్త్రవాసనచేత ఈ మూడువాసనలచేతనులోకములోజనులకుతత్వజ్ఞానముపుట్టకయున్నది॥

ఓయిశిష్యా యేప్రకారము వాసనారహితము సంపాదింపవలయునో నాప్రకారమే మనోవాసన రహితముగూడా సంపాదింపవలయును॥

* మనోవాసన నిరూపణము. *

ఓయిశిష్యా ఈమనస్సుయొక్క లక్షణము ప్రమాణమున్ను బృహదారణ్యోపనిషత్తులో చెప్పబడినది॥

మనస్సుయొక్క లక్షణము.

శ్రుతి॥ కామసంకల్పో విచికిత్సా శ్రద్ధాశ్రద్ధాధృతి
రధృతిర్హ్రీర్ధీర్భీ రిత్యేతత్సర్వంమనఏవ॥
అని మనస్సుయొక్క లక్షణము॥

తా॥ కామము సంకల్పము విచారేచ్ఛ శ్రద్ధ అశ్రద్ధ ధైర్యము అధైర్యము లజ్జ జ్ఞానము భయము ఇవి మొదలగు వృత్తులే మనస్సని చెప్పబడును॥

అనగా నేత్రాదింద్రియములకు ఘటములు మొదలగు వస్తువులు కనుబడునట్టు సాక్షి చైతన్యమునకు కామసంకల్పాది వృత్తులు మన్నువలన కుండలవలె దేనినుండి పుట్టుచుండునో అది మనస్సని చెప్పబడును.

శ్రుతి॥ అన్యత్రమనా అభూమ నాదర్శం।
అన్యత్రమనా అభూవం నాశ్రౌషం।
శ్రుతి॥ మనసాహ్యేవ పశ్యతి మనసాశృణోతి॥

ఓయిశిష్యా ఈశ్రుతులు మనస్సునందు ప్రమాణము॥

తా॥ నామనస్సు మరియొకచోట నుండెను. అందువల్లనే దీనిని చూడకపోతిని. నామనస్సు మరియొకచోట వుండెను. అందువల్లనే ఈ

శబ్దమును వినకపోతిని. ఈపురుషుడు మనస్సుచేతనే చూచుచున్నాడు. మనస్సుచేతనే వినుచున్నాడని శ్రుతులకు రెంటికిని యర్థము॥

అనగా ఓయిశిష్యా కంటికి యెదురుగా వెలుతురులో ఘటము ను చెవులదగ్గిర పెద్ద శబ్దమున్ను ఎదిమేలొనక యున్నందున తెలి యబడదో ఎది మేలొనియున్న ఘట శబ్దములు తెలియబడునో అది యేమనస్సు॥

ఈమనస్సు సమస్త వృత్తుల దెలియుటకు కారణమై యున్నది॥

శ్రుతి॥ తస్మాదపి పృష్టత ఉపస్పృష్టో మనసా విజానాతి॥

ఓయిశిష్యా ఈశ్రుతికూడా మనస్సును నిరూపించి కనుబరచు చున్నది॥

తా ॥ అదియెట్లనగా ఒకపురుషుడు యొకనిచేత వీపును స్పృ శింపబడినవాడై యిప్పుడు చేతితో తాకినాడని యిప్పుడు వ్రేలితో తాకి నాడని బాగా తెలుసుకొనుచున్నాడు. యిందులో తాకుడుమాత్రము చర్మేంద్రియముచేత దెలియబడినా ఇది వ్రేలిస్పర్శ ఇది హస్తస్పర్శయని తెలుసుకునేది మనస్సుగానే యుండవలయును. ఈవిశేషజ్ఞానము నే త్రేంద్రియముచేత కలుగునదికాదు. నేత్రేంద్రియము తనయెదుటనుం డు విషయముల చూచునేగాని వెనుకభాగముల నుండువాటిని కనిపెట్ట నేరదుగదా॥

కావున ఓయిశిష్యా వెనుకభాగమునందుండు విషయములనుకని పెట్టునది మనస్సేనని నిశ్చయింప వలయును॥

ఓయి సుగుణశాలీ ఈమనస్సు మననము చేయుటవలన మనస్స నియు చింతించుటవలన చిత్తమనియు చెప్పబడుచున్నది॥

ఈచిత్తము సత్వరజస్తమో గుణములయొక్క కార్యములగు ప్రకాశ ప్రవృత్తి మోహములు కలదైయున్నందున సత్వరజస్తమోగు ణమయమని తెలియబడుచున్నది॥

భగవద్గీతావాక్యము.

శ్లో॥ ప్రకాశంచ ప్రవృత్తించ మోహమేవచ పాండవ॥

తా॥ ప్రకాశము ప్రవృత్తి మోహము యీమూడు క్రమము గా సత్వ రజస్తమో గుణోద్రేకముచేత కలుగుచుండునని భావము॥

ఇచ్చట ప్రకాశమనగా జ్ఞానమే కాని తెల్లనిరంగుగల ప్రకాశముకాదు॥

శ్లో॥ సత్వాత్సం జాయతేజ్ఞానం రజసాలోభ ఏవచ।
ప్రమాదమోహౌ తమసో భవతో జ్ఞానమేవచ॥

తా॥ సత్వగుణము చిత్తమునందు కలుగు సమయమునందు జ్ఞానము కలుగును. రజోగుణము కలుగునపుడు లోభము కల్గును. తమోగుణము కలుగునప్పుడు ప్రమాదము మోహము అజ్ఞానముగ్నూ పుట్టుచుండును॥

శ్లో॥ సత్వంసుఖే సంజయతి రజకర్మణి భారత।
జ్ఞానమావృత్యతుతమః ప్రమాదే సంజయత్యుత॥

తా॥ సత్వగుణము సుఖమును పుట్టించి దానియందు పురుషుని ప్రీతిగలవానినిగా జేయును. రజోగుణము కర్మయందు ప్రీతిగల వానినిగా జేయును. తమోగుణము జ్ఞానమునుకప్పి ప్రమాదమునందు ప్రీతిగలవానినిగా జేయును॥

శ్లో॥ రజస్తమశ్చాభిభూయ సత్వంభవతి భారత।
రజసత్వం తవశ్చైవ తమసత్వం రజస్తథా॥

తా॥ ఒకప్పుడు రజస్తమో గుణములను అడుగుపరచి సత్వగుణము హెచ్చియుండు మరియొకప్పుడు సత్వ తమోగుణములను అడుగుపరచి రజోగుణము హెచ్చియుండును. యొకప్పుడు రజసత్వముల నడుగుపరచి తమోగుణము హెచ్చియుండును॥

శ్లో॥ బాధ్యబాధకతాంయాంతి కల్లోల ఇవసాగరే।

తా॥ సత్వ రజస్తమో గుణములు మూడును మనస్సునందు బుట్టుచు సముద్రతరంగములవలె నొకదాని నొకటి బాదించునట్లుత్రిగుణము లొకటినొకటి బాధించుననికూడా మరియొక గ్రంధమునందు చెప్పబడి యున్నది॥

ఓయిశిష్యా యిందులో తమోగుణము హెచ్చినప్పుడు దంభ దర్పములు మొదలగు నాసురసంపద గలుగును॥

రజోగుణము హెచ్చినప్పుడు లోకవాసన మొదలగుమూడువాసనలుపుట్టును సత్వగుణము హెచ్చినప్పుడు జ్ఞానము మొదలగుదేవసంపదపుట్టును॥

ఇందుకు భగవద్గీత ప్రమాణము.

శ్లో॥ సర్వద్వారేషు దేహేస్మిౝ ప్రకాశ ఉపజాయతే।
జ్ఞానంయథా తథావింద్యా ద్వివృద్ధం సత్వమిత్యుత॥

తా॥ ఈశరీరమందు సకలమైన యింద్రియములయందు ప్రకాశమను యథార్థజ్ఞాన మెప్పుడు పుట్టుచుండునో అప్పుడు సత్వగుణము వృద్ధిపొందియున్నదని తెలియవలయును. ఇచ్చట విచారించగా మనస్సునది సత్వరజస్తమో గుణాత్మకమని చెప్పబడియున్నందున రజస్తమోగుణము లెప్పటికి మనసునుండి నివర్తింపవని తోచుచున్నది. ఐనా మనస్సునకు ముఖ్యమైన ఉపాదానకారణము సత్వగుణమేకాని రజస్తమోగుణములుకావు. రజస్తమోగుణములు రెండును సత్వగుణమునకుపష్టంభకములేకాని ముఖ్యకారణములుగావు. ఉపాదానకారణమునకు సహాయభూతములైన అవయవములే ఉపష్టంభకము లనబడును॥

ఇందుకు దాహరణము.

లోకములో కుండకు మన్నుపాదానకారణమైనందునముఖ్యకారణమనబడును. జలము గాలి తేజస్సు ఇదిమట్టికిసహాయము గాయున్నందున ఉపష్టంభకము లనబడును. ఈవిధమే మనసునకు సత్వగుణమే ఉపాదాన కారణము. రజతమస్సులు ఉపష్టంభకములని యర్థము॥

గనుకనే ఓయిశిష్యా జ్ఞానియగువాడు యోగము నభ్యసించితే రజస్తమస్సులు నశించి సత్వగుణముమాత్రము శేషించుచున్నది॥

శ్లో॥ జ్ఞశ్యచిత్తం మచిత్తంశ్యాత్ జ్ఞచిత్తం సత్వముచ్చతే।

తా॥ జ్ఞానియొక్క అంతఃకరణము మనసని చెప్పబడదు. సత్వమనే చెప్పబడును గనుక ఈసత్వము చాంచల్యమునకు కారణమగు

రజోగుణముచే కలియనందున ఏకాగ్రముగాను భ్రాంతిచేత కల్పింపబడి యాత్మకు వేరగు స్థూలపదార్థముల రూపముగా పరిణమించుటకు కారణమైన తమోగుణముచే కలియనందున సూక్ష్మముగానున్నయేర్పడును యిట్టిదశలోనే ఆత్మస్వరూపమును గ్రహించుటకు యోగ్యమై యుండును. గనుకనే॥

శ్రుతి॥ దృశ్యతేత్వగ్రయాబుద్ధ్యా।
సూక్ష్మయాసూక్ష్మదర్శభిః॥

తా॥ రజోగుణములేనందున నేకాగ్రమై తమోగుణములేనందున సూక్ష్మమగుబుద్ధిచేత సూక్ష్మవస్తుదర్శన చతురులగు పురుషులాత్మస్వరూపమును చూచుచుందురని శ్రుతిచేవినబడుచున్నది॥

కాబట్టి ఓయిశిష్యా ఏప్రకారము హెచ్చుగాలిచే కదిలింపబడుదీపముచేత రత్నములు ముత్యములు మొదలగువాటియొక్క లక్షణములను నిశ్చయించుటకు శక్యముకాదో ఏప్రకారము గుద్దలిచేత సూదితోకుట్టినట్లు వస్త్రమును కుట్టుటకు శక్యముకాదో నాప్రకారమే ఏకాగ్రముకాక స్థూలమగుబుద్ధిచేత బ్రహ్మతత్వము తెలియుటకు శక్యముగాదు గనుక ఇటువంటి సత్వమే తమోగుణముతో చేరిన రజోగుణముచేత పట్టుకోబడి నానావిధ ద్వయితప్రపంచము నాలోచించి కల్పించుటచేత చిత్తమని చెప్పబడినది ఇట్టిచిత్తము తమోగుణము హెచ్చినప్పుడు అసురసంపదనుపుట్టించుచూ స్థూలదశనొందును ఈయర్థమునే వశిష్టమహాఋషిచే చెప్పబడినది॥

శ్లో॥ అనాత్మస్యాత్మభావేన దేహభావనయాతథా।
పుత్రదారైఃకుటుంబైశ్చ చేతోగఛతిపీనతాం॥

తా॥ ఆత్మగాని దేహేంద్రియాదులయందాత్మబుద్ధి జేయుటచ్చేతను దేహమునందు వెనుకజెప్పిన శాస్త్రీయగఙాదాన దోషాపనయనములను చేశినపక్షమందాత్మకు శుద్ధిగలుగునని భ్రాంతిచేతను కుటుంబమందుండే పుత్రభార్యాదులయందు మమకారము జేయుటచేతను చిత్తము స్థూలముగా పెరుగును॥

శ్లో॥ అహంకారవికారేణ మమతామమలీలయా।
ఇదంమమేతిభావేన చేతోఽగ్రతిపీనతాం॥

తా॥ దేహమందాత్మ బుద్ధిజేయడమనే పరిణామముచేతను దేహేంద్రియాదులయందు చేయబడే మమకారమనే మలినవాసనచేత ను గృహక్షేత్రాదులయందివి నావియనే యభిమానముజేతను చిత్త ముబలియుచుండును॥

శ్లో॥ ఆదివ్యాధివిలాసేన సమాశ్వాశేనసంస్కృతాం।
హేయాహేయవిభాగేన చేతోఽగ్రతిపీనతాం॥

తా॥ మనోవ్యధలు జ్వరాదిరోగములు వీటి ప్రకాశముచేతను కర్తృత్వభోక్తృత్వాది రూపమగు నీసంసారమందు నమ్మికకలిగియుం డుటచ్చేతనున్ను ఈవస్తువులు విడువదగినవి ఈవస్తువులు గ్రహింపదగి నవి యనే అభినివేశనముచ్చేతను చిత్తముబలియుచుండును॥

శ్లో॥ స్నేహానధనలోభేన లాభేనమణియోషితాం।
ఆపాతరమణీయేన చేతోఽగ్రతిపీనతాం॥

తా॥ పుత్రస్నేహ భార్యాదుయందుండు స్నేహముచ్చేతను ద్ర వ్యమందాశచ్చేతను మాణిక్యములు స్త్రీలు మొదలగు వస్తువులయొక్క సమయోచితప్రతిని బుట్టులాభముచ్చేతను చిత్తముబలియుచుండును॥

శ్లో॥ దురాశాక్షీరపానేన భోగానిలభవేనచ।
ఆస్వాదానేనచారేణ చేతోఽగ్రతిపీనతాం॥

తా॥ ఎప్పటికి తృప్తినిచెందని విషయాశయనే పాలపానము చ్చేతను విషయభోగమనే వాయుభక్షణముచ్చేతను ప్రపంచమందు సత్య త్వబుద్ధిని చేయడమనే విహారముచ్చేతను చిత్తమనేసర్పము మిక్కిలీ బ లియుచుండును॥

కాబట్టి ఓయిశిష్యా యికనువాసనాక్షయ మనోనాశములను క్రమముగా నీరూపించుచున్నారము కాబట్టిసావధానచిత్తుండవై వినుము

※ వాసనాక్షయవివరణము. ※

శ్లో॥ భంధోహివాసనాభంధో మోక్షస్స్యాద్వాసనాక్షయః।
వాసనాస్త్వంపరిత్యజ్య మోక్షార్థిత్వమపిత్యజా॥ ※

శ్లో॥ వాసనలచేత భంధింపబడుట సంసారమని వాసనలునశించుటయే మోక్షమనిన్ని చెప్పబడును గనుక (నోరామా) నీవు వాసనలనన్నిటినీ ముందుగావదలి తరువాత మోక్షేచ్ఛయను వాసననుకూడా వదిలిపెట్టుము॥

వసిష్టమహర్షి చెప్పియున్నారు॥ వసిష్టరామాయణమునందు॥

శ్లో॥ మానసీవాసనాఃపూర్వం త్యక్త్వావిషయవాసనాః।
మైత్ర్యాదివాసనానామ్నీ గృహాణామలవాసనాః॥

తా॥ ఓరామా ముందుగానీ మనస్సునందుండే వాసనలను విషయవాసనలను ఈరెంటిని విడువుము॥ యేప్రకారముగా విడువవలయునంటే చెప్పెదము వినుము॥

మైత్రి ముదితా కరుణా ఉపేక్ష యనుశుభవాసనలను గ్రహించుము అందుచేతనే వెనుకటి వాసనిలన్నియు నశించును॥

శ్లో॥ తాఅప్యంతఃపరిత్యజ్య తాభిర్వ్యవహరన్నపి।
అంతశ్శాంతతమస్నేహా భవచిన్మాత్రవాసనః॥

తా॥ మనోబుద్ధులయొక్క వృత్తులు సంకల్ప నిశ్చయములు వీటితో కలిసియున్న యాచిన్మాత్రవాసననుగూడా వదలి ద్రష్టృ దర్శన దృశ్యములనే త్రిపుటిభేదమును మిథ్యాత్వబుద్ధిచేత నిషేధించగా నిషేధించుటకు శక్యముగాని యేపరమాత్మతత్వము మిగులునో అట్టిపరమాత్మతత్వమందు స్థిరసమాధిగలవాడవై తర్వాత నాసమాధినికూడావదలి కేవలబ్రహ్మస్వరూపముగానేయుండుము॥

ఓదయానిధివగు గురుమూర్తీ మీరానతిచ్చిన మైత్రీ కరుణ ముదిత ఉపేక్షలను ఈపుణ్యవాసనలెటువంటివో దయచేసి దెలుపవేయన గురుండు దెల్పుచున్నాడు॥

పాతంజల యోగశాస్త్రమునందు॥

సూత్రం॥ మైత్రీ కరుణా ముదితోపేక్షణాం సుఖ దుఃఖపుణ్యా పుణ్య విషయాణాం భావనా వశ్చిత్తప్రసాదనం॥

అనిచెప్పియున్నది॥

తా॥ సుఖము దుఃఖము పుణ్యము పాపము అనువానినిగురించిన॥ మైత్రి అనగా స్నేహము కరుణా యనగా దయ ॥ ముదిత యనగా సంతోషము ॥ ఉపేక్ష యనగా ఉదాసీనము అను నీవృత్తులనుఅభ్యాసము చేయుటవలన చిత్తమునకు స్వేచ్ఛకలుగుచున్నది॥

యని పాతంజలమహాముని గారిచే చెప్పబడినది॥

అనగా సుఖించుచున్న సాధువులయందు మిత్రభావము నవలంబింపవలయును దుఃఖించుచున్నవారియందు కనికరము వహింపవలయును పుణ్యముకలవారిచూచి సంతోషించుచుండవలయును పాపులయందు ఉదాసీనుడై యుండవలయును॥

ఇట్లనగా సుఖవంతులనుజూచి అసూయపడకూడదు దుఃఖవంతులజూచి ఉపేక్షతో నుండరాదు॥

పుణ్యవంతులయెడ ద్వేషముచేయందగదు పాపవంతులయొక్క పాపములనుచూచి అనుమోదింపరాదు మరియు వారితోనైనగాని ద్వేషమువహింపరాదు॥

ఇట్లు ద్వేషరాగాదులకు విరోధులైన మైత్ర్యాదులనభ్యాసము చేయుటవలన చిత్తముప్రసన్నమై సంప్రజ్ఞాతసమాధుల కుపయుక్తమగును॥అనగా రాగద్వేషములే చిత్తమును పెరిగించుచున్నది గనుక॥

ఓయిశిష్యా మైత్ర్యాది శుభవాసనలచేత రాగాదులను నిర్మూలనంబుజేయుము అట్లుచేయుటచేత నీచిత్తము ప్రసన్నమై ఏకాగ్రము నొందును॥

ఓయిసుగుణధుర్య తనయందుకలిగియున్న మలినవాసనలనుమెదటివారి తప్పులనువలె చక్కగావిచారించి వాటిని నివర్తింపజేయుటకు తగిన శుభవాసనలను నభ్యసింపవలయును గనుక ఓయిశిష్యా ఇటులే నొకస్మృతియందు చెప్పబడినది॥

శ్లో॥ యథాసు నిపుణస్సమ్య క్పరదోషేక్షణేరతః ।
తథాచేన్నిపుణః స్వేషు కోనముచ్యేత బంధనా॥

తా॥ మొదటివారియొక్క తప్పులను విచారించుటయందు యెంతచురుకు గలవాడైయుండునో అంతచురుకు తనతప్పులను విచారించే విషయమై వుండేనా అట్టిపురుషుడు ముక్తుడు కావడమునకు సంశయములేదు గనుక ఓయిశిష్యా వేరుపురుషునియందుండి తనవిషయముగా ప్రవర్తించునవి ఈకామ క్రోధములుగదా అన్యుడగుపురుషుడు నన్ను నిందించినా అవమానించినా నాకు యేమి హానిలేదని చింతించితివేని ఈ వాసనయు క్షీణించును॥

గనుకనే నీవిషయమందు మహాత్ములచే చెప్పబడినది॥

శ్లో॥ ఆత్మానం యదినిందంతి స్వాత్మానం స్వయమేవహి।
శరీరం యదినిందంతి సహాయాస్తే జనామమ ॥ *

తా ॥ నన్ను నిందించుజనులు ఆత్మను నిందించుచున్నారా లేక ఈశరీరమును నిందించుచున్నారా ఆత్మనునిందించిరో వారినివారేతిట్టు చున్నందున నేనావిషయమున వగువ పనిలేదు. ఇకనుశరీరమునునిందించిరో ఈశరీరము నాకు విరోధియగుటవలన దీనిని నిందించుటనాకున్ను అవశ్యకమయ్యే యున్నది. గనుక నీశరీరమును నిందించువారు నాసహాయులుగానే యున్నారు. ఈసహాయులగురించి నేనేల కోపపడవలయునని చెప్పియున్నారు॥

ఇట్లే మరియొక స్మృతియందు చెప్పియున్నది॥

శ్లో॥ నిందావమానా వత్యంతం భూషణం యస్యయోగినః ।
ధీవిక్షేప కథంతస్యా వాచాలైః క్రియతామిహ॥ *

తా ॥ అని బ్రహ్మవేత్తయగు నెవనికీనిందగాని అవమానముగాని భూషణముగా సంతోషకరమైయుండునో అట్టియోగికి బహుప్రలాపముగలవారిచేత నేలాగున చిత్తవిక్షేపము కలుగజేయబడును. అనగా నిందా అవమానములచేతనే చిత్తవికారముగలుగని వానికి మరియేవిధముచేతను చిత్తము వికారమునొందదని భావము॥

నైష్కర్మ్యసిద్ధియనే గ్రంథమందు.

శ్లో॥ సపరికరే వచసేరదోష తశ్చావధారితే।
యదిదోషం వదేత్తస్మై కింతత్రో చ్ఛరితుర్భవేత్ ॥

తా॥ కరచరణాద్యవయవములతో కూడిన నీశరీరము అనేక దోషములచే నిందింపబడినదని విచారణచేత నిశ్చయింపబడియున్నది. ఇట్టి నిశ్చయింపబడిన దోషములుగల ఈశరీరమునందు ఎవరైనా దోషములను చెప్పితే వారియందేమి నేరముగలదు. వున్నవాటిని వున్నట్టు చెప్పువాడు సత్యవంతుడుగనుక వానియందొక నేరమును తలచకూడదని భావము॥

శ్లో॥ యద్వత్స్థూలే తథాసూక్ష్మే దేహేత్యక్తే వివేకతః।
యదిదోషం వదేత్తాభ్యాం కింతత్ర విదుషోభవేత్॥

తా॥ వివేకముచేత స్థూలదేహమందు ఆత్మాభిమానము విడిచినట్టు సూక్ష్మదేహమందుకూడా ఆత్మాభిమానమును విడిచినట్లైతే ఆదేహములు రెంటియందు యెవరైనా దోషములుచెప్పితే జ్ఞానియగువానికి ఏమిలోభము కలుగును॥

శ్లో॥ శోకహర్షభయక్రోధ లోభమోహ స్పృహాదయః।
అహంకారస్య దృశ్యంతే జన్మమృత్యూ చనాత్మనః॥

తా॥ శోకము, సంతోషము, భయము, కోపము, లోభము, మోహము, యిచ్ఛ, ఉత్పత్తి, మరణము, ఇవియన్నియు అంతఃకరణమునకే గలిగియున్నవి గాని కేవల చిద్రూపుడై సర్వవికారశూన్యుడైన యాత్మకు లేవని యర్థము॥

ఓ ముముక్షువా అన్యులచే చేయబడు నిందకూడా యోగికిఅలంకారముగా నుండునని తెలియుము॥

ఇందుకు జ్ఞానాంకుశమనే గ్రంథమందు॥

శ్లో॥ మన్నిందయా యదిజనః పరితోషమేతి నన్వప్రయత్న జ
నితోయ మనుగ్రహోమే శ్రేయోర్థినోహిపురుషాః

పరతుష్టిహేతో దుఃఖార్జితాన్యపిధనానిపరిత్యజంతి॥

తా॥ ఈలోకములో నెవరైనా యొక మనుష్యుడు నన్నునిందించుటచేత సంతోషమును పొందెపక్షమునకుఅదినాకు చేయక నేలభించిన అనుగ్రహమనే తలంచెదను. పుణ్యమును సంపాదించు జనులులోకమునందుండు జనులకు సంతోషమును కలుగజేస్తే తమకు పుణ్యముకలుగునని తాము కష్టపడి సంపాదించిన సొమ్మును ఖర్చుచేసి అన్నసత్రములను చలివేంద్రలను చేయించుదురు. చెరువులను బావులనుత్రవ్వించుదురు గనుక నేను సొమ్మును కర్చుచేయకపోయినా యేవిధమైనవుపకారమును జనులకుచేయకపోయినా నన్ను నిందించి నావలనసంతోషమును పొందుచున్నారు. ఇదియే నాకు మహాపుణ్యము అన్నసత్రాదులను వేసినవారికి వచ్చినఫలము నాకున్ను రాగలదని భావము॥

శ్లో॥ సతతసులభదైన్యే నిస్సుఖేజీవలోకే।
యదిమమపరివాదాత్ ప్రీతిమాప్నోతికశ్చిత్।
పరివదతుయథేష్టం మత్సమక్షంతిరోహా।
జగతిఃబహుదుఃఖే దుర్లభఃప్రీతియోగః॥

తా॥ ఈప్రపంచము సర్వదా దుఃఖములనే పొందే స్వభావముకలది లేశమైనా సుఖముసంభవించుట చాలా అరుదుగా నుండును యిట్టి ప్రపంచమునందు నన్ను దూషించుటచేత యెవడైనానొకమనుష్యుడు సంతోషమును, సుఖమును, పొందునట్టులయితే ఆమనుష్యుడు నాయెదుటగాని మరుగునగాని తనకిష్టమైనంతసేపు నన్ను దూషించవచ్చును. నాకుయేమి సంకోచములేదు. యెప్పుడున్ను దుఃఖములననుభవింపజేయు నీలోకమునందు కొంచంసేపుఅయినా ఈమనుష్యుడునన్ను నిందించి సంతోషించుట నాకు నిండాసమ్మతము. ఓయిశిష్యా ఇటువలె అవమానముకూడా యోగికి భూషణమేనని చెప్పబడుచున్నది॥

శ్లో॥ తథాచరేత్వై యోగీ సతాంధర్మ మదూషయన్।
జనాయథావమన్యేరన్ గచ్ఛేయు ర్నైవసంగతిం॥

తా॥ బ్రహ్మతత్వజ్ఞానముగల పురుషుడు సత్పురుషులయొక్క ధర్మమును దూషించకుండావుండి లోకమునందుండుజనులు తనను అవమానించి తనతో నేప్రకారము కలయకనుందురో నాప్రకారము సంచరించవలయును. ఓ ఋశిష్యా ఇకను క్రోధమును విడచే వివేకమును చెప్పుచున్నాము వినుము॥

✽ క్రోధ నిరసనము. ✽

ఈక్రోధము రెండువిధములు తనయందుండి యెదటివారిని బాధించునదియొకటి యెదటివారియందుండి తనను బాధించునది రెండవది॥

ఇందులో మొదటి దానికి నివర్తకమగు వివేక మీప్రకారముగా జెప్పబడినది॥

శ్లో॥ అపకారిణిపశ్చేన కోపేకోపః కధంన తే।
ధర్మార్ధకామమోక్షాణాం ప్రసహ్యా పరిపంధిని॥

తా॥ ఓమిత్రుడా నీకు అపకారముచేసిన నావిషయమైనీవుకోపమును చేయుచున్నావే నీకోపమువిషయమై నీవుయెందుకు కోపముచేయవు. ఈకోపమనేది నీకుధర్మార్ధకామ మోక్షములనే పురుషార్ధముల నన్నిటిని చెరిపివేయుచున్నది. గనుక నీకోపమే నీకు మహాపకారముచేయుచున్నది. దీనియందు కోపమును చేయుము॥

శ్లో॥ బలాదితోధర్మ యశోర్ధనాశనః
సచేతపార్థ స్వశరీరతాపనః
నచేహనాముత్ర హితాయయస్సతాం
మనాంసికోప స్సముపాశ్రయేత్ కథం॥

తా॥ కోపమనేది ఈలోకమునందు ధర్మమును కీర్తిద్రవ్యమును వీటినన్నిటిని నశింపచేయుచున్నది. తనశరీరమునుకూడా నిప్పులోవేసి కాల్చినట్లు బాధించుచున్నది. ఈలోకమునందుగాని స్వర్గమునందుగాని వీనికి క్షేమమును కలుగచేయునదికాదు. ఇట్టికోపము సజ్జనులయొక్క మనస్సునను దేప్రకారము నిలుచును॥

* రెండవకోపనివారణవివేకము. *

శ్లో॥ నమోస్తుకోపదేవాయా స్వాశ్రయజ్వాలినేభృశం।
కోపస్యమమవైరాగ్య దాయినేదోషబోధినే॥

తా॥ మొదటివానియందుండి నాయందుప్రసరించి నాయందుం డేదోషములను నాకు తెలియచేశి నాకువైరాగ్యమును కలుగజేయుచున్నది గనుక నీకోపమనే అగ్నిదేవుడు నాకుమహోపకారిగానున్నాడు ఇతనికినేను నమస్కరించుచున్నాను అని॥

శ్లో॥ నమేపరాదఃకిముకారణేన్నృణాం।
మదభ్యసూయేశ్యపినైవచింతయేత్।
నైయత్కృతాప్రాగ్భవబంధనిస్కృతి।
స్తతోపరాదః పరమోనుచింత్యతాం॥

తా॥ నేనుయేమిన్నీ తప్పునుచేయలేదే ఈమనుష్యులకు నాయండు నిష్కారణముగా కోపమెందుకురావలయునని ఆలోచించతగదు పూర్వజన్మమందునేను ఈసంసారబంధము నివర్తించే సదుపాయమును చేసుకోకపోవుటయే అపరాధము ఇట్టిమహా అపరాధమును నేనుచేసియున్నందున వీరికందరికి నాయందుకోపము కలిగినదిగానిష్కారణముగా కలుగలేదని చింతించవలయును॥

కాబట్టి ఓయిశిష్యా ఈప్రకారమింద్రియముల వాసనల నిరోధించువానికి వైరాగ్యము దృఢముగా రక్షింపబడును॥

శ్రద్ధాభక్తులుగలవాడై మైత్ర్యాదివాసనలతోకూడి వ్యవహరించుచున్నప్పటికి జనులయొక్క సుఖదుఃఖాది సందర్భములను తనమనస్సులో నాలోచించక నిద్రాప్రమాదము మనోరాజ్యము మొదలైనవాటిని ప్రయత్నపూర్వకముగా శమింపజేసుకొని చిన్మాత్రవాసనను నభ్యసింపవలయును॥

* చిన్మాత్రవాసనానిరూపణము. *

చిన్మాత్రపురుషుడనగా ఎవడుపరుడోవాడే చిన్మాత్రపురుషుడని తెలియుతగ్గది॥

ఓ యిశిష్యా చిన్మాత్రవాసనను నేలాగు అభ్యసింపవలయునంటె చెప్పెదము॥

ఈప్రపంచమంతయు జ్ఞానాజ్ఞానవస్తువులతో చేరి ఏకముగా ప్రకాశించుచున్నది. విచారించగా నేత్రాదింద్రియములు శబ్దస్పర్శాది జడవస్తువులను ప్రకాశింపజేయుటకే నిర్మింపబడినవిగాని చిన్మాత్రుని ప్రకాశింపజేయుటకు నిర్మింపబడలేదు॥

ఇందుకు ప్రమాణము॥

శ్రుతి॥ పరాంచిఖాని వ్యతృణత్స్వయంభూ।
తస్మాత్పరాజ్ఞ్పశ్యతినాంతరాత్మన్॥ (అని)

తా॥ బ్రహ్మ ఈప్రపంచమును సృష్టించునపుడు నేత్రాదింద్రియములను ఆత్మకువేరులగు జడవస్తువులను గ్రహించుటకే నిర్మించెనుగనుక నేత్రాదింద్రియములచేత నీపురుషుడు బాహ్యములగు శబ్దాదిజడవస్తువులనే చూచునుగాని జడముగాని చిద్వస్తువును చూడనేరడని భావము గనుక జడవస్తువులతో ప్రమానముగా చిద్వస్తువుకూడా ప్రకాశించుచున్నదని చెప్పుటకవకాశములేదు॥

అయినా చైతన్యము జడవస్తువులకన్నిటికీ వుపాదానకారణముగానున్నందున జడవస్తువులు ప్రకాశించునప్పుడు వాటికి వుపాదానకారణమగు చైతన్యముగూడా అవర్జనీయముగా ప్రకాశించుచుండును. కారణములేనిది యేవస్తువున్నూ పుట్టనేరదు కారణము ఉపాదనకారణమని నిమిత్తకారణమని రెండువిధములు అందులో యేవస్తువు కార్యరూపముగా ప్రకాశించునో నది ఉపాదానకారణమనియు॥

ఉపాదానకారణము కార్యరూపముగా ప్రకాశించుటకు సాధకమగు వస్తువులు నిమిత్తకారణమనియు వేదాంతులు చెప్పుచుందురు ఇందుకు దృష్టాంతము లోకములోఘటము కార్యము దీనికి ఉపాదానకారణము మన్ను మృత్తికయేగదాకుండగా ప్రకాశించును మృత్తికఘటరూపముగా ప్రకాశించుట సాదనములుదండ చక్ర శిలాలాదులు ఇదియేనిమిత్తకారణములని చెప్పబడును॥

ఈయుపాదానకారణము పరిణామమని వివర్తమని రెండువిధములు॥ ఇందులో తాను అవస్థాంతరమునుబొంది. కార్యరూపముగా ప్రకాశించునది పరిణామ్యుపాదానకారణమనియు॥ తానుఅవస్థాంతరమునుబొందకయే కార్యరూపముగా ప్రకాశించునది వివర్తోపాదానకారణమనిన్ని చెప్పబడును ఇందులో పరిణామమునకుదృష్టాంతము॥ మృత్తిక మొదట పిండాకారముగానుండి తరువాత నిమిత్తకారణములగు దండచక్రకులాలాదులయొక్క వ్యాపారముచేత పృదుబుధ్నోదరాకారమనే యవస్థాంతరమును బొందిగదా ఘటరూపముగా ప్రకాశించును॥

గనుక మృత్తిక ఘటమునకు పరిణామ్యుపాదాన కారణమని చెప్పబడును॥

వివర్తమను॥ రెండవదాని దృష్టాంతము॥ రజ్జువు॥ రజ్జువనగా త్రాడు ఇదికను జీకటిలోనుండునప్పుడు సర్పమువలెప్రకాశించును॥ అయితే ఈత్రాడు మొదట నేయాకారముగానుండెనో సర్పముగా ప్రకాశించునప్పుడును ఆత్రాటియాకారముగానేనుండును ఆకారాంతరము నొందినదిలేదు గనుక రజ్జువు సర్పమునుగూర్చి వివర్తోపాదానమని చెప్పబడును॥

కార్యములగు ఘట సర్పాదులు ప్రకాశించునప్పుడు వుపాదాన కారణములగుమృత్తికరజ్వాదులుకూడా ప్రకాశించుచుండునుగాని ప్రకాశింపకయుండునది లేదు. ఓయిశిష్యా ఈప్రపంచమునకు చైతన్యము వివర్తోపాదానకారణము. చైతన్యము నిత్యనిర్వికారము అయినందున అవస్థాంతరము పొందునదికాదు. అయినా ఆకాశాది ప్రపంచరూపముగా ప్రకాశించుచుండును॥గనుకనే చైతన్యము ఈప్రపంచమునకు వివర్తోపాదానమని చెప్పబడినది॥

శ్రుతి॥ తమేవభాంత మనుభాతిసర్వం।
తస్యభాసాసర్వమిదంవిభాతి॥

తా॥ చిన్మాత్ర స్వరూపుఁడైన ఈపరమాత్మ ప్రకాశించుచుండగా నాప్రకాశము ననుసరించి ఈజడమగు ప్రపంచమంతయు ప్రకాశించు చున్నది అనగా చైతన్య స్వరూపముయొక్క ప్రకాశమే జడస్వరూప మునందు ప్రకాశించుచున్నదిగాని జడస్వరూపమునకు మరియొక ప్రకాశములేదని॥ తాత్పర్యము॥

గనుక ఓయిశిష్యా ఈచిన్మాత్రమును స్వప్రకాశమని శాస్త్రములచేత బ్రహ్మవేత్తలచేతను నిశ్చయింపబడినది ఈచిన్మాత్రమునే చిత్తమునందు దృఢముగా భావింపవలయును॥

ఈయర్థము వాసిష్టరామాయణములో బలిచక్రవర్తి॥

శుక్రాచార్యులయొక్క ప్రశ్నోత్తరప్రతివచనములచేత స్పష్టముగా తెలియబడుచున్నది॥

శ్లో॥ కిమహాస్తిహకింమాత్ర ఇదంకిమయమేవచ।
కస్త్వంకోహంకఏతేవా లోకాఇతివదాశుమే।

తా॥ ఈప్రపంచమందేమియున్నది ఈప్రపంచమునకునిమిత్తకారణమేమి ఉపాదానకారణమేద్ది నీవుయెటువంటివాడవు నేనుయెటువంటివాడను ఈభూరాదిలోకములు యెటువంటివి ఈయర్థమును శీఘ్రముగా విస్పష్టముగా చెప్పుము అని బలిచక్రవర్తి ప్రశ్నచేయగా శుక్రాచార్యులు చెప్పుచున్నారు।

శ్లో॥ చిదిహాస్తీతిచిన్మాత్ర మిదంచిన్మయమేవచ।
చిత్త్వంచిదహమేవేమె లోకాశ్చిదితిసంగ్రహః॥ అని॥

తా॥ ఈప్రపంచమందు చిన్మాత్రమేకలదు ఈప్రపంచమునకు చైతన్యమే నిమిత్తకారణము చైతన్యమే ఉపాదానకారణము నీవుచిద్రూపుడవు నేనుచిద్రూపుడనే ఈలోకములన్నియు చిద్రూపములు ఇదియే సర్వశాస్త్రములయందు ప్రతిపాదింపబడిన సారార్థము.

ఓపరమగురో ఇట్టిచిన్మాత్రవాసనను మొదటనే యభ్యాసము చేసినయెడల మలినవాసనలు నివర్తించును గనుక ఇదివరలో చెప్పిన శుభవాసనాభ్యాసము నిరర్థకమను సందేహముగల్గుచున్నదనిన॥

ఓయిశిష్యా మైత్రీకరుణా ముదితాది శుభవాసనల నభ్యసింపక ముందుగా చిన్మాత్రవాసననే యభ్యసించినయెడల దృఢముగానిలువనేరదు॥

ఇందుకు దృష్టాంతము॥ అడుగుభూమిని దృఢముగా చేయక స్తంభములు గోడలను నిలవకట్టి యింటినినిర్మించిన నాగృహముయెట్లు స్థిరముగానుండక కుంగిపోవునో నాప్రకారమే శుభవాసనలభ్యసింపక చిన్మాత్రవాసనను ముందుగా నభ్యసించిన నాచిన్మాత్రవాసన క్రమముగా క్షీణించును॥

ఓయి సుగుణరత్నమా ఈవాసనలనన్నిటిని నొకట-పెట్టనిరాకరించినవాడవైతివేని ప్రారబ్ధభోగము యనుభవించునపుడు వాసనా సహితుడైన పురుషునికంటే వాసనారహితుడగువానికి విశేషముగలదని వసిష్ఠమహార్షిచే చెప్పబడియున్నది॥

శ్లో॥ నిత్యమా పూర్ణతామంత దక్షుబ్ధా [illegible]సుందరీం।
అపద్యపి నముంచంతి మహాంతో భాస[illegible]రా ఇవ॥ *

తా॥ వాసనాసూన్య చిత్తముగలవారు చంద్రబింబమువలె స[illegible]ర్వజన మనోహరమైన నిర్వికారమైన [illegible]పూర్ణభావమును ఆపత్కా[illegible]లమందుకూడా చంద్రుడు చల్లదనము[illegible] విడువనట్లు విడువ నోపరు॥

శ్లో॥ భవిష్య న్నానుసంధత్తే నా[illegible]చింతయత్యసౌ।
వర్తమాన నిమేషంతు హసన్న[illegible]నువర్తతే॥ *

తా॥ ఈప్రకారము ప్రారబ్ధప్రాప్తములగు కర్మ[illegible]చేయునప్పుడు ముందురాబొయ్యేవాటిని యోచించుటలేదు. గడచినవాటినిచింతించుటలేదు. వర్తమానమందుండు పనులను అనాదరముతోచేయుచుండునని వాసిష్ఠరామాయణములో జనకమహారాజు యిటువంటివిచారము కలవాడై వున్నట్టుగానే వినబడుచున్నది॥

మనోనాశ ప్రకరణము.

ఓయివత్సా వాసనాక్షయ రక్షణార్థమై మనోనాశమునేముఖ్య

ముగా నభ్యసింపఁ బలయును. గనుకనే మనస్సునే ముఖ్యముగా నశింపజే యదగినదని జనకమహారాజుచే చెప్పబడినది॥

శ్లో॥ సహస్రాంకురశాఖాత్మ ఫలపల్లవ శాలినః।
అస్యసంసార వృక్షస్య మనోహిమూల మితిస్థితం॥

తా॥ అనేకవేల మొలకలు కొమ్మలు ఫలములు చిగుళ్లు పుష్పములుకలిగి వృద్ధినొందుచున్న ఈసంసార వృక్షమునకు మనస్సనేదిమూలమని తెలియదగినది॥

శ్లో॥ సంకల్పమేవ తన్మన్యే సంకల్పోపశ మేనతత్।
శోషయామి యథాశోష మేతిసంసార పాదపః॥

తా॥ మనస్సును సంకల్పమనే తలచెదను. సంకల్పమునుశమింపజేసి మనస్సును శోషింపజేసెదను మనస్సు శోషించగానే సంసారవృక్షము శోషించి క్రమముగా నశించును॥

శ్లో॥ ప్రబుద్ధోస్మి ప్రబుద్ధోస్మి దుష్టశ్చోరో మయాత్మనః।
మనోనామ మనిహన్మ్యేనం మనసాస్మి చిరంహతః॥ *

తా॥ నేను నిశ్చయముగా తెలుసుకున్నాను. నన్నుదొంగలించుకొనిపోవు మనస్సనే దొంగవానిని జూచినాను ఈదొంగవాని నికను చంపివేయుదును. ఈమనస్సుచేతనే చిరకాలమునుంచి బాధింపబడితిని॥

ఓంటశేష్యా వసిష్ఠమహాముని చేతగూడ ఈయర్థము చెప్పబడినది॥

శ్లో॥ అస్యసంసార వృక్షస్య సర్వోపద్రవ దాయినః।
ఉపాయ ఏకఏవాస్తి మనసస్స్వస్య నిగ్రహః॥ *

తా॥ సమస్తమైన ఉపద్రవములను కలుగజేయు సంసారమనే ఈవృక్షమును నశింపజేయుటవు తనయొక్క మనస్సును నిగ్రహించుట యొకమంచి యుపాయము మరియొక యుపాయము సంసారవిషవృక్షమును నశింపజేయుటకులేదు॥

శ్లో॥ తావన్నిశీథ వేతాళా వల్గంతి హృదివాసనాః।
ఏకతత్వ దృఢాభ్యాసా ద్యావన్న విజితంమనః॥

తా ॥ ఎంతవరకు అద్వితీయ బ్రహ్మతత్త్వ మభ్యసించి మనస్సుని గ్రహింపబడదో అంతవరకు కామక్రోధాది మలినవాసనలు అర్ధరాత్రమునందు పిశాచములవలె హృదయమునందు విహరించుచుండును. నిగ్రహింపబడినతర్వాత సూర్యోదయమునకు తర్వాత పిశాచములుపరుగెత్తిపోవునట్లు మలినవాసనలన్నియు నివర్తించును॥

శ్లో॥ ప్రక్షీణచిత్త దర్పస్య నిగృహీతేంద్రియ ద్విషః।
పద్మిన్య ఇవ హేమంతే క్షీయంతే భోగవాసనాః॥

తా ॥ చిత్తముయొక్క యావద్గర్వమును నశింపజేసి ఇంద్రియములనే శత్రువులగెలిచి స్వాధీనములోనుంచుకున్న పురుషునకు హేమంత ఋతువునందు తామరతీగెలవలె విషయభోగవాసనలునశించిపోవును

శ్లో॥ హృదయబిలే కృతకుండలఉల్బణ కలనావిషోమనోభుజంగః। యస్యోపశాంతి మగమచ్చంద్రవ దుదితుమవ్యయం వదే॥ *

తా ॥ హృదయమనే పుట్టలో చుట్టచుట్టుకొనియుండి సర్వానర్థకల్పనయను విషమును గ్రక్కుచుండే మనస్సర్పము ఎవనికి నశించిపోయెనో అతను చంద్రబింబమువలె దినదినమును అభివృద్ధిజెందుచుండును. ఎప్పటికి వినాశము లేకయుండును. అట్టిమహానుభావునికొరకు నమస్కరించెదను॥

శ్లో॥ చిత్తంనాభిః కిలాస్యేదం మాయాచక్రస్య సర్వతః।
స్థీయతేచే త్తదాక్రమ్య తన్నకించిత్ ప్రభాధతే॥*

తా ॥ మనస్సు మాయయనే చక్రమునకు నాభివంటిది అనగా కుండవంటిది. ఇట్టి మనస్సును బిగబట్టివుంటే కుండను గట్టిగా పట్టివుంటే చక్రము తిరుగునట్టు మాయయే అనర్థమును జేయజాలదు॥

ఓయిశిష్యా గౌడపాదాచార్యులవారున్ను యీయర్థమును చెప్పియున్నారు॥

శ్లో॥ మనసోని గ్రహాయత్త మభయం సర్వయోగినాం।
దుఃఖక్షయః ప్రభోధశ్చా ప్యక్షయా శాంతిరేవచ॥

తా॥ సకలమైన యోగులకు విదేహకైవల్యము సర్వదుఃఖక్షయము బ్రహ్మతత్త్వజ్ఞానము జీవన్ముక్తి ఇవియన్నియు మనోనిగ్రహముచే తనే కలుగుచున్నవి. గనుక మనస్సును ముఖ్యముగా జయించి స్వాధీనపరచుకోవలెను॥

భగవద్గీతలయందు అర్జునునిచేతకూడా చెప్పబడినది॥

శ్లో॥ చంచలం హిమనఃకృష్ణ ప్రమాధి బలవద్దృఢం।
తస్యాహం నిగ్రహంమన్యే వాయోరివ సుదుష్కరం॥

తా॥ మనస్సు స్వభావముతోడనే మిక్కిలి చపలమైనది. దేహేంద్రియాదులను నిండా క్షోభింపజేయునదిన్ని విచారముచేతకూడా జయించుటకు అశక్యమైనదిన్ని విషయవాసనలతో చుట్టబడియున్నందున బేదింప శక్యముగానిదిన్ని గనుక న్నాకాశమునందు సంచరించు వాయువును బంధించుట కేప్రకారము శక్యముగాదో నాప్రకారమే మనస్సునుకూడా ప్రతిబంధించుటకు శక్యముగాదు॥

యీవాక్యము హఠయోగముచేత మనస్సును నిగ్రహించుటకుశక్యముగాదని చెప్పుచున్నది. గనుక మృదుయోగముచేత మనస్సు నిగ్రహింపబడును॥

ఓయిశిష్యా యీయర్థమునే వసిష్ఠమహాఋషిచేతచెప్పబడినది॥

శ్లో॥ ఉపవిశ్యోప విశ్యైక చిత్తకేన ముహుర్ముహుః।
నశక్యతే మనోజేతుం వినాయుక్తి రునిందితాం॥

తా॥ సర్వజన స్పృహణీయమైన మంచియుపాయములేకనే స్థిరమైన పద్మకాద్యాసనముల కూర్చొని మాటిమాటికి నేకతత్వాభ్యాసముచేయుటచేత మనస్సు జయింపబడదు. మృదువైన ఉపాయముచేత జయింపబడును॥

శ్లో॥ అంకుశేన వినామత్తో యధాదుష్ట మతంగజః।
విజేతుం శక్యతేనైవ తధాయుక్త్యా వినామనః॥

తా॥ మదించినయేనుగ అంకుశములేకుండా కేవలబలాత్కా

రముచేతనే ప్రకారము స్వాధీనము కానేరదో నాప్రకారమే ఉపాయములేక కేవలహఠయోగముచేత మనస్సు స్వాధీనము కానేరదు॥

ఓయిసుగుణధుర్యా మనోజయమునకు కొన్నికారణములను వసిష్ఠమహాముని చెప్పియున్నారు ఆకారణముల ననుష్ఠించువారికి మనస్సు స్వాధీనమయి యుండును॥

శ్లో॥ హఠతోయుక్తితశ్చాది ద్వివిధోవిగ్రహోమతః।
నిగ్రహోధీక్రియాత్మానాం హఠోగోళకనిగ్రహాత్॥

తా॥ మనస్సును నిగ్రహించుటకు హఠమని యుక్తియని రెండు సాధనములుకలవు ఇందులో జ్ఞానేంద్రియ కర్మేంద్రియ ములయొక్క గోళములను నిగ్రహించుటచేత ఆయానింద్రియముల నిరోధించుట హఠమని చెప్పబడును ముందుచెప్పబోవు సాధుసంగమాద్యుపాయముల చేత నింద్రియముల నిరోధించుట యుక్తియనంబడును॥

శ్లో॥ కథాచిజ్జాయతేకశ్చి న్మనస్తేనవిలీయతె॥

తా॥ ఈరెండుసాధనములలో నొకపురుషునకొక సాధనము సంభవించును దానిచేతనే మనస్సులయమునొందును॥

శ్లో॥ అధ్యాత్మవిద్యాదిగమః సాధుసంగమఏవచ।
వాసనాసంపరిత్యాగః ప్రాణస్పందనిరోధనం।
ఏతాస్తాయుక్తయఃపుష్టా సంతిచిత్తజయేకిల॥

తా॥ వేదాంతశాస్త్రగ్రంథములను చదువుకొనుట సత్పురుషులతోటి సహవాసముచేయుట కామక్రోధాదివాసనలను విడుచుట ప్రాణవాయువును స్మార్తప్రాణాయామముచేతనిరోధించుట ఇవిమొదలైనయుక్తులు చిత్తమును స్వాధీనపరచుకొనుటకు చాలాకలవు॥

స్మార్తప్రాణాయామమనితాంత్రికప్రాణాయామమని రెండువిధముల ప్రాణాయామములుగలవు పాతంజలశాస్త్రమునందు చెప్పబడిన ప్రాణాయామము తాంత్రికమనబడును అదిహఠయోగాంగము స్మార్త ప్రాణాయామమనగా మన్వాదిధర్మశాస్త్రములయందు చెప్పబడినది॥

శ్లో॥ సవ్యాహృతింసప్రణవాం గాయత్రీసిరసాసహ।
త్రిఃపఠేదాయతప్రాణః ప్రాణాయామస్సఉచ్యతే॥

తా॥ శ్వాసప్రశ్వాసములనిరోధించి గాయత్రీమంత్రమును ప్రణవముతోటి సప్తవ్యాహృతులతోటి సిరసుతోటి స్నిమూడుపర్యాయములు పఠించవలయును॥

ఇదియొకప్రాణాయామము॥

ఓయి వివేకరత్నమా ఇట్టిప్రాణాయమము సంధ్యావందనాది నిత్యకర్మములకంగము ఇచ్చటచిత్తజయోపాయములలో చెప్పబడిన ప్రాణస్పంధ నిరోధమనునది స్మార్తప్రాణాయామమని తెలియదగినది॥

శ్లో॥ సతీషుయుక్తిష్వేతాను హఠాన్నియమయంతియే।
చేతస్తేదీపముత్సృజ్య వినిఘ్నంతితమోంజనైః॥

తా॥ చిత్తమును జయించుటకు ఈలాగంటియుక్తులు అనేకములున్నప్పటికిని వీటిని ఉపేక్షించి హఠయోగముచేతనే చిత్తమును స్వాధీనపరుచుకొనుటకు యెవరుయత్నమును చేయుదురో వారు దీపమునువిడచికాటుకచూర్ణముచేత నంధకారమును నివర్తింపజేయునట్టివారు అనగా మృదుయోగముచేత చిత్తమును సులభముగా స్వాధీనపరుచుకొనుటకు శక్యమైయుండుననిభావము॥

శ్లో॥ విమూఢాఃకర్తుముద్యుక్తాః యేహఠాచ్చేతసోజయం।
తేనిబధ్నంతినాగేంద్ర మున్మత్తంబిసతంతుభిః॥

తా॥ ఏపురుషులు హఠయోగముచేత చిత్తమును జయించుటకు యత్నించెదరో వారు మదించిన యేనుగను తామరకాడలోనున్న దారముచేత కట్టివేయతలచిన మూర్ఖులనిచెప్పబడుదురు॥

ఓయివత్సా॥ హఠనిగ్రహమని క్రమనిగ్రహమని నిగ్రహము రెండువిధములు జ్ఞానేంద్రియములను కర్మేంద్రియములను ఆయాగోళములను నిరోధించుటచేత అనగా కండ్లుమూయుట నోరుమూయుట మొదలగు వాటిచేత నిరోధించినట్లు చిత్తమునుగూడా నిగ్రహించవలెనని మూర్ఖుడగువానికి భ్రాంతికలుగును గాని ఆప్రకారము చిత్తముమూ

యబడదు చిత్తముయొక్క గోళము హృదయము ఆదశరీరములోపల నాభికి మీద జానయెత్తున కంఠముయొక్క యెముకకు క్రిందుగానుండు ను యెనిమిదిదళములుగల తామరపుష్పమువలెనుండి అధోముఖముగా వ్రేలాడుచుండును ఇట్టిహృదయము మాయుటకుశక్యముగా నుండదు గనుక గోళనిరోధముచేత చిత్తనిరోధముశక్యముకానేరదు గనుక ఓ యిశిష్యా క్రమనిగ్రహామే చిత్తనిరోధమునకు యోగ్యమయిన యు పాయము॥

ఓయిశిష్యరత్నమా అందులోకూడా వేదాంతశాస్త్రశ్రవణా దులే ముఖ్యోపాయములు. వేదాంతశ్రవణముచేత దృశ్యప్రపంచము మిథ్యయని. దృక్కనిచెప్పబడే స్వప్రకాశ చిద్రూపము సత్యమని తెలి యబడును అందుచేత తనకుగోచరించే విషయములగ్రహించుటవలన ప్రయోజనములేదనిన్ని ప్రయోజనముగల చిద్రూపపరమాత్మ కనుపిం చదని తెలిసిన ఇంధనములులేని అగ్నివలె చిత్తము తనంతటతానే క్షీణించిపోవును. ఈయర్థము శాస్త్రములలో వినబడుచున్నది॥

శ్లో॥ యథానిరింధనోవహ్నిః స్వయోనావుపశామ్యతి॥
తథావృత్తిక్షయాచ్చిత్తం స్వయోనావుపశామ్యతి॥

తా॥కట్టెలులేని అగ్ని స్వకారణమైన గాలిలోఎట్లులయమవునో నాప్రకారమే వృత్తులునశించిన తరువాత చిత్తము. స్వకారణమయిన పరమాత్మయందు లయమునొందును॥

ఓయిశిష్యా వేదాంతశాస్త్రశ్రవణముచేత తత్వజ్ఞానముకలిగి నప్పటికి ఎవనికి అజ్ఞానము మరుపునుబొందుచుండునో వానికి సజ్జన సహవాసమే చిత్తజయోపాయము. సత్పురుషులగువారు తత్వమును మరువకుండా మాటిమాటికి బోధించుచుందురు. ఏపురుషుడు విద్యా మద ధనమదములచేత గర్వించి సత్పురుషుల చెంతజేరుటకు సంతోషిం పడో వానికి వెనుకచెప్పిన వాసనాక్షయము నభ్యసించుటయే మనో జయోపాయము. వాసనలు నిండాప్రబలమైనందున నేవనికివిడుచుటకు

శక్యములై యుండవో వానికి ప్రాణాయామముచేత ప్రాణవాయు వును నిరోధించుటయు పాయము॥

ఓ యుశిష్యా ప్రాణవాయువుయొక్క చలనము వాసనలు ఈ రెండు చిత్తమును ప్రవర్తింపచేయుచుండును గనుక వీటిని నిరోధించు టచేత చిత్తము శాంతించును ప్రాణస్పందము వాసనలు ఈరెండు చి త్తప్రవర్తకములని వసిష్టమహాముని చే చెప్పబడినది॥

శ్లో॥ ద్వేబీజేచిత్తవృక్షస్య వృత్తివ్రతతిధారిణః।
ఏకంప్రాణపరిస్పంధః ద్వితీయందృఢవాసనా॥

తా॥ చిత్తమనేవృక్షము వృత్తులనే తీగెలతో చుట్టబడియున్నది ఇట్టివృక్షమునకు రెండువిత్తనములుగలవు అందులో నొకటి ప్రాణవా యుస్పంధము రెండవది దృఢమగువాసనలు॥

ఓ యుశిష్యా కమ్మరవాండ్లు నివురుకప్పిన అగ్నిని తిత్తులతో నేప్రకారముగా నూదుదురో నూదగా పుట్టినవాయువుచేత అగ్నియెట్లుజ్వ లించునో నాప్రకారమే చిత్తమునకు ఉపాదానకారణమయిన అజ్ఞా నముచేత నావరింపబడిన జ్ఞానము ప్రాణస్పంధముచ్చేత బోధింపబడి చిత్తవృత్తిరూపముగా ప్రజ్వలించును ఆచిత్తవృత్తియని చెప్పబడేజ్ఞా నజ్వాలరూపమగు సంవేదనమువలన దుఃఖములు పుట్టుచుండును ఇదియే ప్రాణస్పందమనే బీజముచేత చిత్తము పుట్టుప్రకారము॥

ఓ యుశిష్యా దృఢముగా అభ్యసింపబడిన శబ్దాదివిషయములను ముఖ్యముగా భావించుటచేత మహాచపలమైన చిత్తపిశాచముజన్మించు ను ఈచిత్తమే జన్మ జరామరణాది సంసారమునకు కారణమైయుం డును. ఓయుశిష్యా వాసనలచేత ప్రాణస్పందము. ప్రాణస్పందము చేత వాసనలు ప్రవర్తించుచుండును. ఇదియేచిత్తబీజమునకు బీజాం కురన్యాయము॥

ఇదియు వసిష్టమహార్షిచె చెప్పబడినది.

శ్లో॥ ద్వేబీజేచిత్తవృక్షస్య ప్రాణస్పందనవాసనే।
ఏకస్మిన్ క్షుతయోక్షీణే క్షిప్రంద్వేఅపినశ్యతః॥

తా॥ చిత్తవృత్తమునకు ప్రాణస్పందమనివాసనలని రెండువిత్త
నములుగలవు వాటిలోనొకటి నశించినా రెండును నతిశీఘ్రముగా
నశించును. ప్రాణస్పందవాసనలు నశించేవుపాయము. తర్వాత కలి
గేఫలమున్ను వసిష్టమహామునిచ్చే చెప్పబడినది॥

శ్లో॥ ప్రాణాయామ దృఢాభ్యాసై ర్యుక్త్యాచ గురుదత్తయా।
ఆసనాసనయోగేన ప్రణాస్పందో నిరుధ్యతే॥ *

తా॥ రేచక పూరక కుంభక ప్రాణాయామములను దృఢము
గా నభ్యసించుటవలన గురువుచే చూపింపబడిన యుక్తివలన సుఖాసన
ము మితాహారము పుచ్చుకొనుటవలన ప్రాణవాయువుయొక్క చలన
ము నిరోధింపబడును॥

శ్లో॥ అసంగ వ్యవహారిత్వా ద్భవభావన వర్జనాత్।
శరీరనాశ వర్తిత్వా ద్వాసనాన ప్రవర్తతే॥ *

తా॥ లౌకిక వైదిక కర్మమునను ష్ఠించునపుడు కర్తృత్వాభిమా
నము ఫలాభిలాషయును లేకుండా వ్యవహరించుటవలన సాంసారిక ఫ
లముల నాలోచించక పోవుటవలన శరీరము నశించునని విచారించుట
వలన వాసనలు ప్రవర్తించక నిలచిపోవును॥

శ్లో॥ వాసనాసం పరిత్యాగా చ్చిత్తంగచ్ఛత్య చిత్తతాం।
ప్రాణస్పంద నిరోధాచ్చ యథేచ్ఛసి తథాకురు॥

తా॥ వాసనలను విడుచుటవలనగాని ప్రాణవాయునిరోధము
వలనగాని చిత్తమునశించును. ఓరామా ఈరెంటిలో నీకుదేనియందురు
చికలదో దానినిచేయుము॥

శ్లో॥ ఏతావన్మాత్రకంమన్యే రూపంచిత్తస్య రాఘవ।
యద్భావనం వస్తునోంత ర్వస్తుత్వేన రసేనచ॥ *

తా॥ శబ్దాది పదార్థములను వాస్తవములని సుఖరూపములని
హృదయమందు భావించుటయే చిత్తమనితలచెదను ఇంతకు వేరైనరూ
పము చిత్తమునకున్నట్టు కనుపడదు॥

శ్లో॥ యదాన భావ్యతేకించి ద్ధేయోపాదేయ రూపియత్।
ధీయతే సకలంత్యక్త్వా తథాచిత్తం నజాయతే॥ *

తా॥ పురుషునకు విడువదగు కంటకాది పదార్థములను పొంద దగు చందనాది పదార్థములను అన్నిటిని నాలోచించుటలేక నేసర్వము నువిడచి యెప్పుడువుండునో అప్పుడు చిత్తము జన్మించకయుండును॥

శ్లో॥ అవాసనత్వాత్ సతతం యధాన మనుతేమనః।
అమనస్తా తదోదేతి పరమోప శమప్రదా॥ *

తా॥ వాసనలు లేకపోవుటవలన మనస్సుయెప్పుడు విషయము ల నాలోచించక యుండునో అప్పుడు సర్వాధికమైన శాంతి కలుగజే యు అమనస్కత కలిగెనని తెలియవలయును॥

ఓపరమగురో॥ శ్రుతి॥ ప్రాణాన్ ప్రపీడ్య॥

యనుశ్రుతియందు ప్రాణముక్షయించుట యనగా మరణమే గ దా. అట్టి మరణదశలో శ్వాసము కనుబడుటలేదు. శ్వాసము కనుబ డు చుండగా ప్రాణము క్షీణించుటలేదను ఈసంశయము నివర్తిచేయ దేవరవారే కర్తలని వేడుకొనెన॥

ఓయిశిష్యా ప్రాణముయొక్క క్షయమనగా అధికముగ ప్రవ ర్తించకపోవుటయేగాని సుతరాం నాశముకాదు॥

భూమిని త్రవ్వువానికి చెట్టును కొట్టువానికి పర్వతమునెక్కు వానికి బహుదూరము పరుగిడువానికి యెంత శ్వాసవేగము కలిగయుం డునో అంతవేగము నెమ్మదిగా కూర్చున్నవానికి యేప్రకారము వుండ దో ఆప్రకారమే ప్రాణాయామను నభ్యసించువానికి స్వల్పమైనశ్వాస ము కల్గియుండును॥ కాబట్టి ఓయిశిష్యా॥

గృహస్థులకు పద్మాసనమే ముఖ్యము. కావున గురునివలన తెలి యునది. అయితే విద్యామదధనమదాది మలినవాసనలులేనివానికిధ్యా నాభ్యాసము సుకరమై యుండును. ఆ విద్యా ధనమదాదులు గలవానికి ప్రాణాయామ అభ్యాసము చేయవలసియుండును. ఈ ప్రాణాయా

మాభ్యాసము ఆచార్యుని మూలముగా తెలియదగుననిన:—ఓస్వామీ యోగమెటువంటిదో దెలుపవేయన గురుండిట్లనియె॥

* యోగప్రకరణము. *

పాతంజలమహాముని॥ సూ॥ యోగశ్చిత్తవృత్తినిరోధః॥

తా॥ అంతఃకరణవృత్తులనునిగ్రహించుటయేయోగమనంబడును॥

సూ॥ తదాద్రష్టుః స్వరూపేవస్థానం॥

తా॥ చిత్తవృత్తులు నిగ్రహమైయుండు కాలమునందు చిన్మాత్రుడైనపురుషుడు నిజస్వరూపమునందుండుటవలన సంభవించుచున్నది॥

ఓయిశిష్యా పురుషునకు జ్ఞానమే స్వరూపము॥

బుద్ధియనెడు వస్తువునందు జ్ఞానము సంక్రమించెనేని బుద్ధితత్వము పనులనుజేయును. పురుషుడెప్పుడునుసంసరణమందుచిక్కనివాడు॥

సూ॥ వృత్తి సారూప్యమితరత్ర॥

తా॥ యోగములేని కాలమందు ఆత్మ వృత్తులయొక్క సమానస్వరూపమును బొందియుండును॥

సూ॥ వృత్తయః పంచతయ్యః క్లిష్టాక్లిష్టాః॥

తా॥ క్లేశములుకలవియు క్లేశములులేనివియునగు చిత్తవృత్తులైదువిధములు. అనగా దుఃఖములకు కారణములైనవి క్లిష్టములనియు సుఖములకు కారణములైనవి అక్లిష్టములని యెరుగవలయును॥

సూ॥ తత్రస్థితౌ యత్నోభ్యాసః॥

తా॥ చిత్తవృత్తులను లయింపజేయుటకును చిత్తైకాగ్రతను కలుగజేయుటకును ప్రయత్నపడునట్లుజేయుట అభ్యాసమనబడును॥

సూ॥ సతుదీర్ఘకాల నైరంతర్య సత్కార సేవితో దృఢభూమిః॥

తా॥ ఆయభ్యాసము బహుకాలమువరకు ఎడతెగకఆదరాతిశయముతో సేవింపబడినందున స్థిరమైన అవస్థకల్గును॥

సూ॥ తత్పరం పురుషఖ్యాతే ర్గుణవైతృష్ణ్యం॥

తా॥ త్రిగుణములయొఁదలి యాశలేకుండుటయే గుణవైరాగ్యము. ఇది విషయ వైరాగ్యముకన్నను శ్రేష్ఠము

సూ॥ దృగ్దృశ్యయో సంయోగో హేయహేతుః॥

తా॥ దృగ్దృశ్యముల సంయోగమే దుఃఖములకు కారణము॥

అనగా చిన్మాత్రుడైన పురుషునకును బుద్ధితత్వమునకును అజ్ఞాన మూలకముగా గలిగిన సంబంధము గుణపరిణామ రూపమైనదుఃఖమునకు కారణమై యున్నది॥

చిన్మాత్రుడైన లేక సాక్షిభూతుడైన పురుషుడు ద్రష్ట లేక ఆత్మ యనియు జెప్పవచ్చును॥ బుద్ధి॥ దృశ్యము॥

దృశ్యమనగా। చూడబడునది॥

ద్రష్టయనగా। చూచునది॥

ఈబుద్ధి ఆత్మలయొక్క సంయోగము సంసారమునకును దుఃఖమునకును కారణము॥ సూత్రము॥

యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణ ధ్యాన సమాధయోష్టా వంగాని॥

తా॥ యమము నియమము ఆసనము ప్రాణాయామము ప్రత్యాహారము ధారణము ధ్యానము సమాధి అనునివియెనిమిదియు యోగమునకు అంగము లనబడును॥

సూ॥ అహింసాసత్యాస్తేయ బ్రహ్మచర్యాపరిగ్రహాయమః॥

తా॥ ప్రాణులను హింసచేయకుండుట మనఃపూర్వకముగా సత్యముబలుకుట పరులసొత్తు అపహరించకుండుట ఇంద్రియనిగ్రహము భోగసాధన పదార్థముల గైకొనకుండుట ఈయైదున్నుయమము॥

ఈయమము సర్వకాల సర్వావస్థలయందు తప్పక అనుష్ఠించుచుండవలెను॥

సూ॥ సంతోషతపస్స్వాధ్యాయే శ్వరప్రణిధానాని నియమః॥

తా॥ శుచిత్వము సంతోషము తపము స్వాధ్యాయము ఈశ్వరభక్తి ఇవియైదున్ను నియమము లనబడును॥

సూ॥ తత్సన్నిధౌ వైరత్యాగః॥ అహింసా॥

తా॥ ఈఅహింసాభ్యాసము చేయుయోగి నివసించుస్థలమందు గోవ్యాఘ్రములు గజసింహములు మొదలగునవికూడా వైరము విడచి తిరుగును॥

సత్యము॥ సూ॥ సత్యప్రతిష్ఠాయాం క్రియాఫలాశ్రయత్వం॥
తా॥ సత్యమునభ్యాసము కలవాడు పుణ్యకర్మలు చేయకపోయినను ఆయోగికి ఆయాకర్మల ఫలములు లభించును॥

దొంగతనము॥ సూ॥ అస్తేయప్రతిష్ఠాయాం సర్వరత్నోపస్థానం॥
తా॥ దొంగతనము చేయకుండువానికి సమస్తరత్నములును ప్రాప్తించును॥

బ్రహ్మచర్యము॥ సూ॥ బ్రహ్మచర్యప్రతిష్ఠాయాం వీర్యలాభః॥
తా॥ బ్రహ్మచర్యవ్రతమువలన బ్రహ్మవర్చస్సు లభించును॥

అపరిగ్రహము॥ సూ॥ అపరిగ్రహస్థైర్యే జన్మకథంతా సంబోధః॥
తా॥ భోగసాధనవస్తువులను స్వీకరించని వానికి పూర్వజన్మములందు తానేలాగుంటెననెడు జ్ఞానముప్రాప్తించును॥

శౌచము॥ సూ॥ శౌచాత్స్వాంగజుగుప్సాపరైరసంసర్గః॥
తా॥ శుచిత్వమునభ్యసించుటవలన అసహ్యము ఇతరసంబంధము కూడదను రెండువిధములు ప్రాప్తించును॥

శుచిత్వము॥ సూ॥ సత్వశుద్ధి సౌమనస్యైకాగ్ర్యేంద్రియ జయాత్మదర్శన॥ యోగ్యత్వానిచ॥
తా॥ శుచిత్వమువలన సత్వబుద్ధియును దీనివలన సౌమనస్యమును దీనివలన చిత్తైకాగ్రతయును దీనివలన ఇంద్రియ జయమును దీనివలన ఆత్మదర్శనజ్ఞానమును కలుగును॥

సంతోషము॥ సూ॥ సంతోషాదనుత్తమసుఖలాభః॥
తా॥ సంతోషాతిశయమువలన నిరతిశయమైన ఆనందముకలుగును॥

తపస్సు॥ సూ॥ కాయేంద్రియసిద్ధిరశుద్ధిక్షయాత్తపసః॥
తా॥ తపస్సుచేయుటవలన చిత్తమునందలిమలినము తొలంగు

చున్నది అందువలన జ్ఞానేంద్రియ కర్మేంద్రియములకు అద్భుతశక్తికలుగుచున్నది॥

స్వాధ్యాయము॥ స్వాధ్యాయాదిష్టదేవతా సంప్రయోగః॥

తా॥ తనకు ఇష్టమయిన మంత్రము జపించుటవలన తానుకోరినదేవత ప్రత్యక్షమగును॥

ఈశ్వరప్రణిధానము॥ సమాధిసిద్ధి రీశ్వరప్రణిధానం॥ సూత్రం॥

తా॥ పరమేశ్వరునియందు అతిశయమైన భక్తిచేయుటవలన సంప్రజ్ఞాతసమాధిలాభము కలుగును॥

ఆసనము॥ సూత్రము॥ స్థిరసుఖమాసనం॥

తా॥ ఆసనములు స్థిరమై సుఖమైయుండదగినవి ॥

ప్రాణాయామము ఇంతకుముందు చెప్పబడినది॥

ధారణ॥ సూ॥ ధారణాసు యోగ్యతామనసః॥

తా॥ ధారణవలన చిత్తమునకు స్థైర్యముకల్గును॥

ప్రత్యాహారము॥ సూ॥ స్వవిషయాసంప్రయోగే చిత్తస్వరూపానుకార ఇవేంద్రియాణాం ప్రత్యాహారః॥

తా॥ ఇంద్రియములను తమవిషయములయందు బోనీయక నిర్మలచిత్తమునకు మరల్పి తమతమ స్థానమున నిల్పుటయే ప్రత్యాహారము॥

ఈప్రత్యాహారాభ్యాసమువలన ఇంద్రియములు స్వాధీనమగును॥

ఓగురుస్వామీ॥ ధ్యానసమాదులు యెటువంటివో కరుణించి దెలుపవేయన ఓయిశిష్యా ధ్యానమనగా ఏదేశమందు చిత్తమును ధారణచేయబడెనో ఆదేశమునందు జ్ఞానము ఏకతానమై యుండుట ధ్యానమనబడును. అనగా ఇతరవిషయములనుగ్రహించక పరమాత్మనే చిత్తవృత్తిచేత గ్రహించుట ధ్యానమని యభిప్రాయము॥

ఓయిశిష్యా సమాధియనగా ఇట్టిధ్యానము మధ్యేమధ్యే విచ్ఛేదములేక చిరకాలము ఏకవిషయమందుండుటయే సమాధియనబడును. గనుక ఓయిశిష్యరత్నమా ఈధ్యానసమాధుల రెంటిని సర్వానుభవయోగియనే॥ ఆచార్యులు విశదముగా చెప్పియున్నారు॥

శ్లో॥ విలాప్యవికృతింకృత్స్నాం సంభవవ్యత్యయక్రమాత్।
పరిశిష్టంచసన్మాత్రం చిదానందంవిచింతయేత్॥

తా॥ దేహేంద్రియాది వికారప్రపంచమును సర్వమును ఉత్పత్తిక్రమమునకు విపరీతక్రమముగా లయింపజేసి శేషించిన జ్ఞానానంద స్వరూపమగు సన్మాత్ర బ్రహ్మానుచింతించవలయును ఇదియే ధ్యానమని చెప్పబడును॥

శ్లో॥ బ్రహ్మాకారమనోవృత్తి ప్రవాహోహంకృతింవినా।
సంప్రజ్ఞాతసమాధిస్స్యాత్ ధ్యానాభ్యాసప్రకర్షతః॥

తా॥ సచ్చిదానంద బ్రహ్మాకారముగా పరిణమించిన చిత్తవృత్తి ప్రవాహము అహంకారము లేకుండా ప్రవర్తించెనా సంప్రజ్ఞాత సమాధియని చెప్పబడును ఈసమాధిధ్యానమును విశేషముగా నభ్యశించినందున కలుగును॥

ఓయిశిష్యా॥ ఈసమాధి రెండువిధములు॥ లయపూర్వకసమాధియనియు బాధపూర్వకసమాధియనియు ద్వివిధము. లయపూర్వకసమాధి పాతంజల మతముననుసరించి॥ బాధపూర్వకసమాధి బ్రహ్మవాదిమతము ననుసరించి చెప్పబడినది॥

సూత్రము॥ తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః॥

తా॥ బ్రహ్మకార్యమగు నీప్రపంచము బ్రహ్మకంటెభిన్నమైనది కాదు॥

ఇందుకు॥ శ్రుతి॥ వాచారంభణంవికారోనామధేయం॥

అనేశ్రుతిచెప్పుచున్నది॥ కార్యము కారణముకంటే భిన్నము కాదని యుక్తిచేతకూడా కనుబడుచున్నదని సూత్రార్థము॥

ఓయిశిష్యా ఈన్యాయముచేత కారణముకంటె భిన్నమగు కార్యములేదుయని స్పష్టముగా తెలియబడుచున్నది॥

ఓయిశిష్యా ఈసర్వప్రపంచము మాయకంటే భిన్నముగాలేదు ఆమాయయనే కారణము జడమయినందున చిద్రూపుడగు పరమేశ్వరునియందారోపింప బడినందున పరమేశ్వరునికంటే భిన్నముగాలేదని

యమసంధించుటచేత కార్య కారణాత్మకమయిన నీప్రపంచమునందు చైతన్యస్వరూపుడగు పరమేశ్వరునిమాత్రము గోచరింపజేయు సమాధి లయపూర్వకసమాధియని చెప్పబడును. ఈసమాధియందు తత్వమస్యాది మహావాక్యార్థజ్ఞానము లేనందున అవిద్యాది కారణము లున్నందున యావత్ప్రపంచమునకు తిరుగ పుట్టుక కలుగునుగాన ఇది సబీజసమాధియని చెప్పబడును ఇందుచేతనే ఇదిముఖ్యసమాధికాదు॥

ఓయిశిష్యా తత్వమస్యాది వేదాంతమహావాక్యార్థమగు ప్రత్యగభిన్న బ్రహ్మయొక్క సాక్షాత్కారముచేత అవిద్యయావత్తు నివర్తించునుగనుక తత్కార్యమగు ఆకాశాదిప్రపంచము బాధింపబడును॥ అవిద్య తిరిగి పుట్టనేరదుగనుక వేదాంతమహావాక్యార్థ సాక్షాత్కారపూర్వకముగా కలుగుసమాది నిర్బీజ సమాధియనబడును॥

ఇదియె ముఖ్యసమాది॥

ఓయి ఈసమాధిని శ్రీశంకర భగవత్పాదాచార్యులవారు ఉపదేశిసాహస్త్రియను గ్రంధమునందు చెపియున్నారు॥

శ్లో॥ దృశిస్వరూపంగగనోపమంపరం।
సకృద్విభాతంత్వజమేకమక్షరం।
అలేపకంసర్వగతంయదద్వయం।
తదేవచాహంసతతంవిముక్త ఓం॥

తా॥ జ్ఞానమాత్రస్వరూపమై ఆకాశమువలెనిత్యమై సర్వపదార్థములకు కారణమై స్వప్రకాశమై జన్మాదివికారములులేనిదై సర్వభేదశూన్యమై నాకాశాదివికారరహితమై పుణ్యాపాపాది కర్మసంబంధవివర్జితమై సర్వవ్యాపకమై జీవస్వరూపముకంటె అభిన్నమైన యేపరమాత్మ స్వరూపమును నేను సర్వకాలములయందు అవిద్యాది దోషములచేత విడువబడియున్నాను॥

ఓపరమగురో ఇటువంటి నిర్బీజసమాధినిబొందిన జీవన్ముక్తునియందు ఆకాశగమనాది శక్తులు కనుపడకుండుటకు కారణంబెద్దియన॥

ఓయిశిష్యా ఈయర్థము శ్రీరామ వసిష్ఠులయొక్క ప్రశ్న ప్రతివచన వాక్యములచేత స్పష్టముగా జెప్పబడియున్నది॥

శ్లో॥ జీవన్ముక్తశరీరాణాం కథమాత్మవిదాంవర ।
శక్తయో నేహ దృశ్యంతే ఆకాశగమనాదికాః॥

తా॥ జ్ఞానవంతులలో నుత్తముడవైన యో స్వామీ జీవన్ముక్తి నొందిన మహాపురుషులయొక్క శరీరములయందు ఆకాశగమనాదిశక్తులు కనపడుటలేదు. ఇందుకు కారణమేమని ఈప్రకారము శ్రీరాములు ప్రశ్నచేయగా శ్రీవసిష్ఠమహర్షి ప్రతివచనము చెప్పుచున్నారు॥

శ్లో॥ అనాత్మవిదముక్తోపి నభోవిహరణాదికం।
అణిమాద్యష్టసిద్ధీనాం సిద్ధిజాలా నివాంఛతి॥

తా॥ ఆత్మజ్ఞానశూన్యుడగు పురుషుడు ముక్తిని బొందనివాడైయుండి ఆకాశగమనాది సిద్ధులను అణిమాద్యష్టసిద్ధులను కోరును॥

శ్లో॥ ద్రవ్యమంత్రక్రియాకాలయుక్త్యాప్నోత్యేవ రాఘవ ।
నాత్మజ్ఞస్యైష విషయ ఆత్మజ్ఞో హ్యాత్మమాత్రదృక్॥

తా॥ ఆకాశగమనాది సిద్ధులు ఓషధులు మంత్రములు క్రియలు విశేషములు కాలవిశేషములు వీటిని సాధనములుగా నేర్పరచుకొని పొందుచుందురు. ఆత్మతత్వజ్ఞానము గలవారికి ఓషధి మంత్రాదిసాధనములుగాని ఆకాశగమనాది సిద్ధులుగాని ఆదరించ తగనవికావు. ఆత్మజ్ఞాని ఆత్మనుమాత్రము చూచుచుండును॥

శ్లో॥ ఆత్మనాత్మని సంతృప్తో నావిద్యామనుధావతి ।
యే కేచన జగద్భావా స్తానవిద్యామయాన్విదుః॥

తా॥ ఆత్మతత్వజ్ఞానము గలవాడు స్వస్వరూపానుభవముచేత తృప్తినిబొందుచుండును. అవిద్యవలన కల్పింపబడిన విషయములలో ప్రవర్తింపడు. ఈప్రపంచములోనుండు విషయములన్నియు అవిద్యచేత కల్పింపబడిఅసత్యభూతములుగానున్నవియని ఆత్మజ్ఞులు తెలిసియుందురు॥

శ్లో॥ కథం తేషు కిలాత్మజ్ఞో త్యక్తావిద్యో నిమజ్జతి ॥

తా॥ ఆత్మజ్ఞుడగు పురుషుడు అవిద్యను సవాసనగావదలియు న్నందున అవిద్యా కల్పితములగు సిద్ధులలో ఆసక్తిగలవాడై యేప్రకారముగా నుండును॥

శ్లో॥ ద్రవ్యమంత్ర క్రియాకాల శక్తయ స్సాదుసిద్ధిదాః।
పరమాత్మ పదప్రాప్తౌ నోపకుర్వంతి కాశ్చన॥*

తా॥ ద్రవ్యము మంత్రములు క్రియలు కాలము వీటియొక్క సామర్థ్యములు ఆకాశ గమనాది సిద్ధులను కలుగజేసేవి అయినప్పటికి పరమాత్మ స్వరూపమునుబొందు విషయములో కొంచమైనా ఉపకారమును చేయజాలవు॥

శ్లో॥ సర్వేచ్ఛాజాల సంశాంతావాత్మ లాభోదయోహియః।
సకథంసిద్ధి వాంఛాయాం మగ్నచిత్తే నలభ్యతే॥ *

తా॥ సర్వవిషయములయందుగల ఆశ నశించినతరువాతకలిగే ఆత్మస్వరూపలాభమనే మోక్షము ఆకాశగమనాది సిద్ధులలోకోరికగలిగియుండగ నేప్రకారము సిద్ధించును. అనగా సిద్ధించదని భావము॥

శ్లో॥ అపిశీతరు చావర్కే సుతీక్ష్ణేందు మండలే।
అప్యధః ప్రసరత్యగ్నౌ జీవన్ముక్తో నవిస్మయీ॥

తా॥ అతితీక్ష్ణ స్వభావముగల సూర్యుడు ఒకానొక కాలమందు చల్లనికాంతి గలవాడైనా శీతస్వభావముగల చంద్రుడు వేడిమి గలవాడైనా సర్వదా ఊర్ధ్వజ్వాలలుగల అగ్ని క్రిందిభాగమునకుప్రసరించే జ్వాలలుగలవాడైనా బ్రహ్మతత్త్వజ్ఞాని ఆశ్చర్యమును బొందడు॥

శ్లో॥ చిదాత్మన ఇమాఇత్థం ప్రస్ఫురంతీ హశక్తయః।
ఇత్యస్యాశ్చర్య జాలేషు నాభ్యుదేతి కుతూహలం॥

తా॥ సర్వశక్తియుక్తుడైన పరమాత్మయందు అనేక విధముల గు శక్తులుకలవు. అవికొన్ని దేశకాలములయం దావిర్భవించును.మరికొన్నిమరికొన్ని దేశకాలములయందావిర్భవించును. యనే అభిప్రాయము గలవాడైనందున బ్రహ్మవేత్త ఇతరజనుల కాశ్చర్యమును గలుగజేయు విషయములయం దాశ్చర్యము నొందడు॥

ఓయిశిష్యా ఈసమాధి తత్వజ్ఞానము విదేహముక్తి జీవన్ముక్తుల కు సాధనముగా నుండునుగాని ఆకాశ గమనాదులకు సాధనముకాదు. గనుక ఆత్మ విషయమగు సంప్రజ్ఞాతసమాధి వాసనాక్షయమునకు నిరోధసమాధికిని కారణమై యున్నందున దానియందే మేముఆధర ముంచిఆసమాధినే నిరూపించినారము॥

ఓయి వివేకశాలీ వ్యుత్థాన సంస్కారములు సమాధికి విరోధులుగానుండును. అట్టి సంస్కారము లేవియనగా వాసిష్ఠరామాయణములో ఉద్దాలకమునియొక్క సమాధిలో నుదహరించ బడినవి॥

శ్లో॥ కదాహంత్యక్త మననే పదే పరమపావనే।
చిరంవిశ్రాంతి మేష్యామి మేరుశృంగ ఇవాంబుదః॥

తా ॥ ఉద్దాలకుడను ముని సమాధినిచాలించియున్న సమయములో నీప్రకార మాలోచించుచుండెను. నేను విచారశూన్యమై అనగా నసందిగ్ధమై పరమపవిత్రమైన బ్రహ్మస్వరూపమునందు స్థిరముగాచిత్తమునుజేర్చి చిరకాలము మేరుపుశిఖరమునందు మేఘమువలె యెప్పుడు నిలువగలను॥

శ్లో॥ ఇతిచింతా పరవశో బలాదుద్దాలకో ద్విజః।
పునఃపునః సూపవిశ్య ధ్యానాభ్యాసం చకారహ॥

తా ॥ ఈప్రకారము చింతించుచున్నవాడై ఉద్దాలకుడను ముని బలాత్కారముగా మాటిమాటికి కూర్చొనిధ్యానమునుఅభ్యసించెను॥

శ్లో॥ విషయై ర్నియ్యమానేతు చిత్తమర్కట చంచలే।
నసలేభే సమాధాన ప్రతిష్ఠాం ప్రీతిదాయినీం॥*

తా ॥ కోతివలె అతిచపల స్వభావముగల చిత్తము శబ్దాది విషయములచేత నీడ్వబడుచుండగా నుద్దాలకునకు సమాధియందు ఆనందజనకమైన స్థైర్యము కలుగక పోయెను॥

శ్లో॥ కథాచిద్బాహ్య సంస్పర్శ పరిత్యాగా దనంతరం।
తస్యాగచ్ఛ చ్చిత్తకపి రాంతరస్పర్శ సంచయా ॥

తా॥ ఉద్దాలకునియొక్క చిత్తమును విషయము లాకర్షిం
చిన విధమును చెప్పుచున్నారు. ఆఉద్దాలకునియొక్క చిత్తమనే కోతి
ఒకసమయములో బాహ్యవిషయములలోనుంచి మరలించబడి అంతర
విషయములయందు సంచరించుచుండును. అనగా బాహ్యవిషయముల
యందు ప్రవర్తించకుండా చేయబడిన చిత్తము పూర్వానుభూత విష
యములను స్మరించుచుండుననీ భావము॥

శ్లో॥ కదాచిదాంతర స్పర్శా బాహ్యం విషయ మాదదే।
తస్యోడ్డీయ మనోయాతి కుత్రాపిత్ర స్తపక్షివత్॥ *

తా॥ మరియొక సమయములో అంతర విషయములను విడచి
బాహ్య విషయముల గ్రహించుచుండును. మరియొక సమయములో ఆ
వుద్దాలకునిమనస్సు బెదరినపక్షివలె యెగరియెక్కడికో బోవుచుండును॥

శ్లో॥ కదాచిదుదితా ర్కాభాం తేజఃపశ్యతి విస్తృతం।
కదాచి త్కేవలం వ్యోమం కధాచిన్నిబిడంతమః॥

తా॥ ఒకసమయములో సూర్యసమానమగు ప్రకాశమును
జూచును. మరియొక సమయమందు కేవలాకాశమును మరియొకకాల
మందు దట్టమైన చీకటిని చూచును॥

శ్లో॥ ఆగచ్ఛతో యధాకామం ప్రతిభాసా త్పునఃపునః।
అచ్ఛినన్మనసా శూరః ఖడ్గనే వరణే రిపూన్॥ *

తా॥ ఈప్రకారము యథేచ్ఛముగా కలుగుచున్న విషయవా
సనలను ఆఉద్దాలకుడు తనమనస్సనే ఖడ్గముచేత శూరుడగువాడు
యుద్ధమునంచు శత్రువులను ఖండించినట్లు ఖండించెను॥

శ్లో॥ వికల్పౌఘేనమాలానే సోపశ్యద్ధృదయాంబరే।
జమశ్ఛన్నవివేకార్కం లోలకజ్జలమేచకం॥

తా॥ ఈప్రకారము విషయములనన్నిటిని భేదించిన తరువాత
ఆఉద్దాలకుడు తన చిత్తాకాశమందు అజ్ఞానముచేత నావరింపబడినం
దున కాటుకపొడివలె నల్లనైచలించుచున్న వివేకమనే సూర్యబింబము
నుచూచెను॥

అనగా తమోగుణ భూయిష్టమైన ఆత్మానాత్మవివేకము స్ఫురించెనని భావము॥

శ్లో॥ తమభ్యుత్సాదయామాస సమ్యఙ్జ్ఞానవివస్వతా।
తమస్యుపరతేస్యాంతే తేజఃపుంజందదర్శసః॥

తా॥ సమ్యగ్జ్ఞానమనే సూర్యునిచేత అతమోగుణమనే అంధకారమును నివర్తింపజేసినతరువాత ఉద్దాలకునకు తనహృదయమందొక తెజోవిశేషము కనుపడెను॥

శ్లో॥ తల్లులావస్థలాబ్జానాం వనంబాలఇవద్విపః।
తేజస్యుపరతేతస్య ఘూర్ణమానంమనోమునేః।
స్నిశాబ్జవదగాన్నిద్రాం తామప్యాశులులావసః॥

తా॥ మెట్టతామరను ఏనుగ తెంచివేసినట్టు ఉద్దాలకుడు ఆతేజస్సును ఛేదించెను తేజస్సు నివర్తించగానే ఆమునియొక్క మనస్సు విహ్వలమై రాత్రికాలమందు తామరపూవువలె ముడుచుకొనిపోయెను అనగా నిద్రలోచేరెను నిద్రనుకూడా ఆముని నివారించెను॥

శ్లో॥ నిద్రావ్యపగమేతస్య వ్యోమసంవిత్సముద్యయా।
వ్యోమసంవిదినష్టాయాం మూఢంతస్యాభవన్మనః॥

తా॥ చిత్తమందు నిద్రయనే లయదశనివర్తింపగానే శూన్యత్వావస్థజనించెను ఆశూన్యత్వావస్థనుకూడా నివారించగా ఆమునియొక్క మనస్సు మూఢముగానుండెను అనగా యేవిషయమును గ్రహించకుండ నిర్విషయముగానుండెనని భావము॥

శ్లో॥ మోహమప్యేషమనస స్తంమమార్జ మహాశయః।
తతస్తేజస్తతోనిద్ర మోహాదిపరివర్జితాం॥
కామప్యవస్థామాసాద్య విశశ్రామమనఃక్షణం॥

తా॥ ఈఉద్దాలకుడు ప్రమాదములేనివాడై తనచిత్తమునందు గలిగిన ఆమోహమునుగూడా నివారించెను॥

అనంతరము నిద్రామోహాది దోషములులేని అవాఙ్జ్ఞానసగోచ

రముయిన స్థితినిబొంది ఆఉద్దాలకునియొక్క మనస్సు విశ్రమము నొందెను॥

అనగా సకలవిషయముల పరిత్యజించి బ్రహ్మాకారమై ఆముని యొక్క మనస్సు హాయినిబొందెనని తాత్పర్యము॥

గనుక ఓయిశిష్యా బ్రహ్మతత్వ జ్ఞానేచ్ఛ కలిగియున్నప్పటికి చిత్తమునకు క్షిప్త మూఢ విక్షిప్త భూమికలయందుండే బాహ్యాంతరములయందుండే సంచారము అనవస్థత్వము॥ దేహాంతరాళమందుండు తేజస్సును తమస్సునుజూచుట నిర్విషయముగానుండుట ఇదిమొదలగునవి వ్యుత్థానసంస్కారములని చెప్పబడును॥ యనగా॥

ఓస్వామీ క్షిప్త విక్షిప్త మూఢ నిరుద్ధ ఏకాగ్రచిత్తముల స్వరూపంబెట్టిదో దెలుపవేయన॥

క్షిప్తమనగా రజోగుణప్రధానమై సుఖదుఃఖాది విషయములందు బ్రవర్తించు నదియై మిగుల అస్థిరమైయుండు చిత్తము క్షిప్తమనబడును॥

ఈచిత్తము దైత్యదానవులకు గలిగియుండును॥

మూఢమనగా తమోగుణప్రధానమై కృత్యాకృత్య విమర్శజ్ఞాన వివేచనలేక క్రోధాదికార్యములయందు బ్రవర్తించిన చిత్తము॥ మూఢమనంబడును॥ ఈచిత్తము పిశాచ రాక్షసులకు గలిగియుండును॥

విక్షిప్తమనగా సత్వగుణాధిక్యమై భోగసాధనాదులయందు బ్రవర్తించిన చిత్తము విక్షిప్తమనబడును ఇది దేవతులకు గలిగియుండును —ఏకాగ్రమనగా॥ బాహ్యమందు బ్రసరించనిచిత్తము ఏకాగ్రమనబడును॥

నిరుద్ధమనగా॥ వృత్తులును సంస్కారములును లేని చిత్తము నిరుద్ధమనబడును॥

ఓయి యోగధుర్యా॥ ఈఏకాగ్ర నిరుద్ధ చిత్తములు రెండుమాత్రమే సమాధిని యొనగూర్చును॥

ఓయిశిష్యా॥ ఈచెప్పబడిన చిత్తభూమికలనైదింటిలో॥ ఏకాగ్ర నిరుద్ధముల మాటిమాటికి యభ్యాసముచేయుచుండగా కట్టెలు లేని అగ్ని మొదటిక్షణమునందు కొంచెము శాంతినొంది తర్వాత ప్రతిక్షణము విశేషముగా యెట్లు శాంతినొందుచుండునో ఆప్రకారమే నిరోధింపబడిన చిత్తము ఉత్తరోత్తరము అధికమైన శమమును నొందుచుండును॥ ఇదియే ప్రశాంతవాహిత యనబడును॥

ఇట్టిప్రశాంతవాహితయనే చిత్తపరిణామమును శ్రీకృష్ణమూర్తి భగవద్గీతలయొక్క ఆరవ అధ్యాయములో విస్పష్టముగా నానతిచ్చియున్నారు॥

శ్లో॥ యదావినియతంచిత్త మాత్మన్యేవావతిష్ఠతే।
నిస్పృహస్సర్వకామేభ్యో యుక్తఇత్యుచ్యతేతదా॥

తా॥ విశేషముగా నిరోధింపబడిన చిత్తము యెప్పుడు చిద్రూపుడగు పరమాత్మయందే నిశ్చలముగానుండునో అప్పుడు సర్వకామములయందు కోరికలేనిపురుషుడు యోగస్థిగలివాడాయెనని యెరుగవలయును॥

శ్లో॥ యథాదీపోనివాతస్థో నేంగతేసోపమాస్మృతా।
యోగినోయతచిత్తస్య యుంజతోయోగమాత్మనః॥

తా॥ గాలిలేని ప్రదేశములో పెట్టబడిన దీపము యేప్రకారము చలించకయుండునో పరమాత్మ విషయమైన యోగమునభ్యసించే పురుషునియొక్క నిరోధమును బొందిన చిత్తము ఆప్రకారముగా నుండును॥

ఓయిశిష్యా॥ నిరోధసమాధియొక్క సాధనమును పతంజలిసూత్రముచేత నిరూపించియున్నారు॥

సూత్రము॥ విరామప్రత్యయాభ్యాసపూర్వకః సంస్కారశేషోన్యః॥

తా॥ వృత్తులయొక్క ఉపశమము విరామమనబడును అట్టివిరామమునకు కారణము పురుషప్రయత్నము ఈపురుషప్రయత్నమును అడుగడుగు కభ్యసించుటచేత అసంప్రజ్ఞాత సమాధిపుట్టును ఇదియే

నిరోధసమాధి యనబడును ఈసమాధియందు వృత్తిసూన్యమగు చిత్తము తనస్వరూపముతో కనుపడకుండ సంస్కారమాత్రముగా నుండునని సూత్రార్థము॥

ఓయిశిష్యా ఈనిరోధసమాధి యెడతెగనియలవాటుచేత పుట్టునని శ్రీకృష్ణమూర్తిచేత చెప్పబడినది॥

శ్లో॥ సంకల్పప్రభవాన్ కామాన్ త్యక్త్వాస్సర్వాన శేషతః।
మనసైవేంద్రియగ్రామం వినియమ్యసమంతతః॥

తా॥ సంకల్పముచేత పుట్టుచుండే యోగప్రతికూలములగు ఆశలనన్నిటిని సవాసనగా వదలివేసి ఇంద్రియములను విషయములలోకి చేరకుండా మనస్సుచేతనాకర్షించి యోగమునభ్యసింపవలెను॥

శ్లో॥ శనైశ్శనైరు పరమే ద్బుద్ధ్యాధృతి గృహీతయా।
ఆత్మసంస్థం మనఃకృత్వా నకించి దపిచింతయేత్॥

తా॥ ధారణచేత స్వాధీనపరచుకోబడిన బుద్ధివలన మనస్సును పరమాత్మయందు నిశ్చలముగాజేర్చి అభ్యాసక్రమముగానుపరతినిబొందవలయును. ఇతర విషయములను కొంచమైన చింతించకూడదు. ఓపరమగురో అతిచపల స్వభావముగల మనస్సును నిగ్రహించుట వాయువు యొక్క నిరోధమువలెనే శక్యముగాదని తలంచెదను. యనిన ఓయి శిష్యా నీవలెనే తలచిన అర్జునునిగూర్చి అభ్యాస వైరాగ్యములచేత మనోనిరోధమును చేయవచ్చునని శ్రీకృష్ణమూర్తిచేత నుత్తరము చెప్పబడినందున మనోనిరోధము చేయుటకు శక్యమైయుండదని శంకింపదగదు॥

ఇందుకుప్రమాణము॥

శ్లో॥ అసంశయంమహాబాహో మనోదుర్నిగ్రహంచలం।

అభ్యాసేనతుకౌంతేయ వైరాగ్యేణచగృహ్యతే॥

తా॥ ఓఅర్జునా మనస్సు అతిచంచలమైనది నిగ్రహించుటకు శక్యమైనదికాదు ఇందుకు సంశయములేదు గాని అభ్యాసముచేత వైరాగ్యముచేత మనస్సు నిగ్రహింపబడును అనగా హఠయోగముచేత నిగ్ర

హింప శక్యముకాదు గాని మృదుయోగముచేత సాధ్యమైయుండునని శ్రీకృష్ణభగవానులానతిచ్చి యున్నారు॥

ఓయిశిష్యా ఉపాయముచేత యోగముసాధ్యమై యుండునని శ్రీగౌడ పాదాచార్యులవారిచేకూడా చెప్పబడినది॥

శ్లో॥ ఉత్సేక ఉదధేర్యద్వ త్కుశాగ్రేణైక బిందునా ।
మనసోనిగ్రహ స్తద్వ ద్భవేదపరి ఖేదతః ॥ ❋

తా ॥ దర్భాగ్రముచేత నొక్కొకబిందువును వెలుపలకివిసుకు నొందకుండ చల్లుతూవుంటే యేప్రకారము సముద్రముయొక్క జలమును యావత్తు నిశ్శేషముగా నివర్తింపజేయనగునో ఆప్రకారము మనోనిగ్రహోపాయములయందు విసుకులేక ప్రవర్తించేవానిచేత మనస్సు నిగ్రహింపబడును॥

ఓయి శిష్యరత్నమా ఈప్రకారమే పరమధర్మమైన మనోనిరోధమునందు ప్రయత్నముచేయు పురుషుడు విసుకులేక జేసేపక్షమందు వానిని పరమేశ్వరు డనుగ్రహించి త్వరగా మనోనిరోధను కలిగేలాగునచేయును. కావున ఈయభిప్రాయముతోనే వసిష్ఠమహర్షి చెప్పియున్నారు॥

శ్లో॥ చిత్తస్యభోగై ర్ద్వౌభాగౌ శాస్త్రేణైకం ప్రపూరయేత్ ।
గురుశుశ్రూష యాభాగ మవ్యుత్పన్నస్య సంక్రమః॥ ❋

తా ॥ వివేకములేని మనస్సుకు వివేకము కలుగజేయు నపుడు మొదట చిత్తముయొక్క రెండుభాగములను భోగములచేతను ఒక్కభాగమును శాస్త్రముచ్చేతను మరియొకభాగమును గురు శుశ్రూషచేతను నింపింపవలయును॥

శ్లో॥ కించిద్వ్యుత్పత్తి యుక్తస్య భాగంభోగై ప్రపూరయేత్ ।
గురుశుశ్రూషయా భాగౌ భాగౌశాస్త్రార్థ చింతయా॥ ❋

తా ॥ కొంచము వివేకము గలిగనతరువాత నొకభాగమును భోగముచేత రెండుభాగములను గురుశుశ్రూషచేత మరియొకభాగమును శాస్త్రవిచారముచేత నింపింపవలయును॥

శ్లో॥ వ్యుత్పత్తి మనుయాతస్య పూరయేచ్ఛే తసోన్వహం।
ద్వౌభాగౌ శాస్త్రవైరాగ్య ర్ధ్యాన గురుపూజయా॥

తా॥ విశేషముగా వివేకమును బొందినతరువాత ప్రతిదినము చిత్తముయొక్క రెండుభాగములను శాస్త్రవిచార వైరాగ్యములవలనను రెండుభాగములను తత్వానుసంధానమువలనను నిండింపవలయును॥

గనుక ఓయిశిష్యా ఈనిరోధమను చతుర్థ భూమికాభ్యాసమును గౌడపాదాచార్యుల వారిచేకూడా చెప్పబడినది॥

శ్లో॥ ఉపాయేన నిగృహ్ణీయా ద్విక్షిప్తం కామభోగయోః।
సుప్రసన్నం లయేచైవ యథాకామో లయ స్తథా॥*

తా॥ కామభోగములయందు విక్షేపమును బొందుచున్న చిత్తమును ఉపాయమువలన మరలించవలయును లయమునందు ప్రవేశించు చిత్తమును ఆయాసము లేకపోయినా ప్రబోధమును పొందించవలయును. లయముఏటువంటిదో కామముకూడా అటువంటిది॥

శ్లో॥ దుఃఖంసర్వ మనుస్మృత్య కామభోగా న్నివర్తయేత్।
అజంసర్వ మనుస్మృత్య జాతంనైవతు పశ్యతి॥ *

తా॥ ద్వైతప్రపంచమంతయు నవిద్యా విజృంభితంబగుటవలన దుఃఖరూపమని విచారించి కామభోగములనుంచి చిత్తమునునిరోధించవలయును. సర్వప్రపంచము బ్రహ్మస్వరూపముగా భావించుటచేత ద్వైతప్రపంచమును చూడకయుండును॥

శ్లో॥ లయేసంబోధయే చ్చిత్తం విక్షిప్తం శమయేత్పునః।
సకషాయం విజానీయా త్సమప్రాప్తం నచాలయేత్॥

తా॥ లయావస్థలోచేరిన చిత్తమును బోధించవలయును. విక్షేపము నొందినచిత్తమును శమింపజేయవలయును. కషాయావస్తను బొందిన చిత్తమును గుర్తెరిగి సామ్యావస్థను పొందించవలయును. సామ్యావస్థనుబొందినతర్వాత నాచిత్తమును నాయవస్థలోనుంచి కదలనివ్వకూడదు॥

శ్లో॥ యథా న విద్యతేచిత్తం నచవిక్షిప్యతే పునః ॥
అసంగ నమనాభాసం నిష్పన్నం బ్రహ్మత త్తదా॥

టీ ॥ ఈప్రకారముగా నిగ్రహింపబడినచిత్తము యెప్పుడును సుషుప్తియందు లయమును బొందదో విషయములయందు విక్షేపములను బొందదో చలనమును పొందదో కల్పితపదార్థములచేత ప్రకాశించకయుండునో అప్పుడు బ్రహ్మస్వరూపముగా చిత్తము పర్యవసించినదని తెలియవలయును. కాబట్టి ఓయిశిష్యా ఈయోగసిద్ధికి వైరాగ్యము రెండువిధములు. అపరవైరాగ్యమనియు పరవైరాగ్యమనియు. ఇందులో పరవైరాగ్యము॥ యతమానమని వ్యతిరేకమని ఏకేంద్రియమని వశీకారమని నాలుగువిధములు. యతమానవైరాగ్యమనగా॥ ఈప్రపంచమందు సారమైనదియేదియో సారములేనిదియేదియో వీటిని గురూపదేశశాస్త్రవిచారములచేత తెలుసుకొనుదునని ప్రయత్నపడుట యతమానవైరాగ్య మనంబడు॥ ౧.॥

వ్యతిరేకవైరాగ్యమనగా॥

తనచిత్తమందు పూర్వము కలిగియున్న దోషములలో యభ్యసించబడే వివేకముచేత నిప్పటికి యెన్ని నివర్తించినవి ఇకయెన్నిదోషములు మిగిలియున్నవియని ప్రతిదినము పరిశీలనచేయుట వ్యతిరేకవైరాగ్యమనంబడు. యేకేంద్రియ వైరాగ్యమనగా॥

దృష్టాదృష్ట విషయములలో ప్రవర్తించుట దుఃఖరూపమని తెలసియాప్రవృత్తిని విడచిపెట్టి మనస్సునందు మాత్రము విషయరుచి కలిగియుండుటయే యేకేంద్రియ వైరాగ్య మనబడును॥

వశీకార వైరాగ్యమనగా॥

ఇట్టి మానసిక విషయరుచికూడా దృష్టాదృష్ట విషయములలో లేకయుండుట వశీకార వైరాగ్యమనబడును॥

కావున ఓయిశిష్యా ఈయపరవైరాగ్యము అష్టాంగయోగములయందు ప్రవర్తింపజేయునది గనుక సంప్రజ్ఞాతసమాధికి యంతరంగ

ముగానుండును. అసంప్రజ్ఞాత సమాధికి బహిరంగము అసంప్రజ్ఞాతస మాధికి పరవైరాగ్య మంతరంగముగా నుండును॥

గుణత్రయములయందును వాటివలనబుట్టిన సమస్తపదార్థముల యందును కలిగే వైరాగ్యము పరవైరాగ్య మనబడును॥

ఓయిశిష్యాతీవ్రవైరాగ్యముచేత సమాధిసిద్ధిస్వల్పకాలములోనే కలుగును. యిందు మృదుసంవేగులని మధ్యసంవేగులని తీవ్రసంవేగులని యోగులు మూడువిధము॥

తీవ్ర వైరాగ్యముగల యోగులలో॥

మృదుతీవ్ర వైరాగ్యమని మధ్యతీవ్ర వైరాగ్యమనిన్ని అతితీవ్ర వైరాగ్యమని ఈతీవ్రవైరాగ్యమే మూడువిధములుగా నున్నది॥

ఇందులో మృదు తీవ్రవైరాగ్యము గలవారికంటె మధ్యతీవ్రవై రాగ్యముగలవారికి అంతకంటె అతితీవ్రవైరాగ్యముగలవారికిని సమాధి త్వరగా సిద్ధించునని దెలియుము॥

ఓయిశిష్యా ఉత్తమోత్తములైన జనకప్రహ్లాదాదులు అతితీవ్ర వైరాగ్యముగలవారు. గనుకనే నొకముహూర్తమాత్రము తత్వవిచా రము చేసినమాత్రమున ధృఢసమాధిని బొందిరి॥

ఉద్దాలకుడు మొదలగు యోగులు మృదుతీవ్ర వైరాగ్యముగల వారుగనుకనేసంతతాభ్యాసమువలనగానిసమాధిసిద్ధినొందరైరి॥యనిన

ఓగురుస్వామీ యిట్లు మనోనాశము కలుగగానే జీవన్ముక్తినిల చియుండక విదేహమోక్షమే కలుగునను సందేహము తోచుచున్నదిగా న మదీయ సందేహంబు నివర్తింపజేయదేవరవారేకర్తలని వేడుకొనిన॥

ఓయిశిష్యా మనోనాశముకలిగినా జీవన్ముక్తి నిలచియుండునని శ్రీరామ వసిష్ఠులయొకట-ప్రశ్నప్రతివచనములనునిర్ణయింపబడియున్నది॥

శ్రీరాములవారిప్రశ్నము.

శ్లో॥ వివేకాభ్యుదయాచిత్త స్వరూపేంతర్హితేమునే।
మైత్ర్యాదయోగుణాఃకుత్ర జాయంతేయోగినాంవరా॥

తా॥ ఓమునివర్యా వివేకముమిగుల పెంపొందుటవలన చిత్తమునశించగా మైత్రీకరుణాది శుభవాసనలు యోగులగువారికి యెచ్చటబుట్టును॥ ఇందుకు వసిష్ఠమహర్షియొక్క ప్రతివచనము॥

శ్లో॥ ద్వివిధశ్చిత్తనాశోస్తి సరూపోరూపయేవచ।
జీవన్ముక్తౌస్సరూపస్స్యా దరూపోదేహముక్తిగః॥

తా॥ మనోనాశము సరూపమనిన్ని అరూపమనిన్ని రెండువిధములు అందులో జీవన్ముక్తియందు మనోనాశము సరూపముగానుండును విదేహముక్తియందు అరూపముగానుండును॥

శ్లో॥ ప్రాకృతంగుణసంభారం మమేతిబహుమన్యతే।
సుఖదుఃఖాద్యవష్టబ్ధం విద్యమానంవిదోవిదుః॥

తా॥ సుఖదుఃఖాదులకు కారణములై వర్తించు గుణత్రయాత్మకప్రకృతి సంబంధములైన రాగద్వేషాది గుణములను తనవిగా అభిమానించే పదార్థమును మనస్సునుగా చెప్పుదురు॥

శ్లో॥ చేతసఃకథితాసత్తా మయారఘుకులోద్వహ।
అస్యనాశమిదానీంత్వం శృణుప్రశ్నవిదాంవర॥

తా॥ ఓరఘువంశప్రతిష్ఠాపకుడవైన రామచంద్రా మనస్సుయొక్క సత్తను చెప్పితిని. —ఈమనస్సుయొక్క నాశమునుచెప్పెదను వినుము॥

శ్లో॥ సుఖదుఃఖదశాధీరం సామ్యన్నప్రోద్ధరంతియం।
నిశ్వాసాఇవశైలేంద్రం తస్యచిత్తమృతంవిదుః॥

తా॥ బ్రహ్మతత్వసాక్షాత్కారముగలిగి నిరంతరబ్రహ్మానుసంధానముగల యేపురుషునినిట్టూర్పు వాయువులు పర్వతమును కదలించలేనట్టు సుఖదుఃఖాద్యవస్థలు కదిలించనేరవో యాపురుషునియొక్క చిత్తము నశించినదని యెరుంగవలయును॥

శ్లో॥ ఆపత్కార్పణ్యముత్సాహో మదోమాంద్యంమహోత్సవః।
యంనయాంతినవైరూప్యం తస్యనష్టంమనోవిదుః॥

తా॥ పుత్రకళత్రాది నాశరూపమైన యాపదయును దారిద్ర్యమును పుత్రజన్మాదులవలనగలుగు సంతోషమును ధనపాండిత్యములవలన గలుగుగర్వమును అలసత్వమును వివాహాదిమహోత్సవ దర్శనమువలన గలుగు హర్షమును ఏపురుషునియందు సంగతములుకావో ఇవి ఏపురుషుని వైరూప్యమును బొందించనేరవో ఆపురుషునికి మనస్సునశించినదని తెలియవలయును॥

శ్లో॥ చిత్తమాశాభిదానంహి యదానశ్యతిరాఘవ।
మైత్ర్యాదిభిర్గుణైర్యుక్తం తదాసత్వముదేత్యలం॥

తా॥ ఆశయేచిత్తమనంబడును ఇట్టిచిత్తమెప్పుడు నశించునో అప్పుడు చిత్తము మైత్ర్యాదిగుణములతోగూడి సత్వగుణప్రధానమై యావిర్భవించును రాగద్వేషాదిరూపములు నశించగానే మైత్రీ ముదితాదిగుణములతోకూడా చిత్తముయొక్క సత్వాంశము వృద్ధినొందునని భావము॥

శ్లో॥ భూయోజన్మవినిర్ముక్తం జీవన్ముక్తస్యతన్మనః।
సరూపోసౌమనోనాశః జీవన్ముక్తస్యవిద్యతే॥

తా॥ జీవన్ముక్తునియొక్క మనస్సు పునర్జన్మకు కారణముగాకయుండును ఇదియే సరూపమనే మనోనాశము ఇట్టిమనోనాశము జీవన్ముక్తునికి కలిగియుండును॥

శ్లో॥ అరూపస్తుమనోనాశో యోమయోక్తోరఘూద్వహ।
విదేహముక్తావేవాసౌ విద్యతేనిష్కలాత్మకః॥

తా॥ ఏఅరూపమనే మనోనాశము నాచేతచెప్పబడెనో అది ప్రయోజనములేనిదై విదేహముక్తియందే కలిగియుండును॥ అనగా జీవన్ముక్తియందుగల మనోనాశము మైత్రీ ముదితాది గుణముల కాశ్రయమయియుండును విదేహముక్తియందుగల మనోనాశము ఆత్మమాత్రశేషముగానున్నందునను ఆత్మస్వరూపము నిర్గుణమైనందునను మైత్ర్యాదిగుణాశ్రయత్వముకూడా లేకయుండునని భావము॥

శ్లో॥ సమగ్రాగ్ర్యగుణాధార మపితత్ర ప్రధీయతే।
విదేహముక్తావమనే పదేపరమపావనే॥

తా॥ విదేహముక్తియనగా నిర్మలమై పరమపవిత్రమైన పరబ్రహ్మస్వరూపమే దానియందు సర్వశ్రేష్టముత్తైన సమస్త మైత్ర్యాదిగుణములతోగూడా తదాశ్రయమయిన మనస్సునశించును. ఇదియే అరూపమనోనాశము॥

గనుక ఓయిశిష్యా జీవన్ముక్తులగు మహాత్ములకు సరూపమనోనాశసమాధి కలిగియుండునని ఇదియే జీవన్ముక్తిసాధనమని సిద్ధము॥

మనోనాశనిరూపణము సమాప్తము.

* జీవన్ముక్తిఫల నిరూపణము. *

ఓపరమగురో జీవన్ముక్తిసిద్ధించినందున నేమి ప్రయోజనముకలదో యనుసంశయము కలుగుచున్నది గనుక ఈసందేహము నివారణజేయ దేవరవారే కర్తలని వేడుకొనిన శిష్యునింజూచి॥

ఓయిశిష్యా॥ ఈజీవన్ముక్తి సిద్ధించినందున జ్ఞానస్ఫురణము తపస్సు విసంవాదాభావము దుఃఖనాశము సుఖావిర్భావములను ప్రయోజనములుకలవు॥

ఓపరమగురో నిత్యనిర్దోషమయిన వేదాంతప్రమాణముచేత గల్గిగిన తత్వజ్ఞానమునకు బాధ యసంభావితమయి యుండగా తత్వజ్ఞాన రక్షణము జీవన్ముక్తి ప్రయోజనమనుటయందు శంకకలుగుచున్నదనిన॥

ఓయిశిష్యా చిత్తవిశ్రాంతి జీవన్ముక్తి సిద్ధిచేతకలుగును గనుక జీవన్ముక్తి చిత్తవిశ్రాంతిద్వారా సంశయవిపర్యయములను నివర్తింపజేసి తత్వజ్ఞానమును సుస్థిరముగాజేయును గనుక జీవన్ముక్తికి తత్వజ్ఞానరక్షణము ప్రయోజనమనిచెప్పుట యుక్తముగానేయున్నది॥

చిత్తవిశ్రాంతిలేనియెడల సంశయవిపర్యయములు తత్వజ్ఞానబాధకములుగా సంభవించును ఆయసంశయవిపర్యములు చిత్తవిశ్రాంతిచేత నివర్తించును॥

ఓ యిశిష్యా శ్రీరాములవారికి తత్వజ్ఞానము కలిగియున్నప్పటికి చిత్తవిశ్రాంతికి పూర్వమునందు సంశయము కలిగియున్నట్లు వాసిష్ట రామాయణములో విశ్వామిత్రమహర్షి వలన చెప్పబడియున్నది॥

శ్లో॥ నరాఘవతవాస్త్యన్యత్ జ్ఞేయంజ్ఞానవతాంవర।
స్వయైవసూక్ష్మయాబుద్ధ్యా సర్వంవిజ్ఞాతవానసి॥

తా॥ ఓరామచంద్రా నీవుచెప్పినసంగతులను విచారించగా నీవు తెలుసుకోవలసినసంగతి మరియొకటిలేదు నీవుసూక్ష్మమయిన స్వబుద్ధి చేతనే సమస్తమును తెలుసుకుంటివి॥

శ్లో॥ భగవద్వ్యాసపుత్రస్య శుకస్యేవమతిస్తవ।
విశ్రాంతిమాత్రమేవాత్ర జ్ఞాతజ్ఞేయాప్యపేక్షతే॥

వ్యాసమహర్షికుమారుడైన శుకమహర్షియొక్క బుద్ధివలె నీబుద్ధికూడా తెలుసుకోవలసిన యర్థమును యావత్తు తెలుసుకొనియు న్నప్పటికిని విశ్రాంతిమాత్ర మపేక్షించుచున్నది।

ఓయిశిష్యా శుకమహర్షి స్వబుద్ధిచేతనే తత్వమును సమగ్ర ముగా తెలుసుకొని స్వాగతార్థమునందు సంశయముగలవాడై తండ్రి యగు వ్యాసమహర్షిని ప్రశ్నచేయగా వారుతనకు తెలిసినప్రకారమే చెప్పినందున అప్పటికిని సంశయించి జనకమహారాజు సన్నిధికిపోయి ఆ యనవలనకూడా నీప్రకారమే యుపదేశింపబడి యాజనకరాజునుగూ ర్చి యీప్రకారముగా చెప్పెను॥

శ్లో॥ స్వయమేవమయాపూర్వ మేతత్ జ్ఞాతంవివేకతః।
ఏతదేవచపృష్టేన పిత్రామేసముదాహృతం॥

తా॥ ఓజనకమహారాజా మీరుచెప్పిన ఈతత్వార్థమును నేనిది వరకే వివేకయుక్తమయిన బుద్ధిచేత తెలుసుకొనియుంటిని మాతండ్రి యగు వ్యాసమహర్షిని యడుగగా వారునిదియేచెప్పిరి॥

శ్లో॥ భవతాప్యేషఏవార్థః కథితోవాగ్విదాంవర।
ఏషఏవచవాక్యార్థః శాస్త్రేషుపరిదృశ్యతే॥

తా ॥ మీచేతకూడా ఈయర్థమే చెప్పబడినది. సమస్తశాస్త్రములయందు విచారించగా ఈయర్థమే కనుబడుచున్నది॥

శ్లో॥ యథాయం సవికల్పోత్థః స్వవికల్ప పరిక్షయాత్।
క్షీయతేదగ్ధ సంసారః నిస్సార ఇతినిశ్చయః॥ ✻

తా ॥ నిస్సారమైన ఈసంసారము స్వభ్రాంతిచేత కలిగిన దనిన్ని స్వభ్రాంతి నివర్తించగా సంసారము నివర్తించునని నేనునిశ్చయించుకున్న యర్థము. ఈయర్థమే మాతండ్రిగారిచేత మీచేత శాస్త్రములచేతకూడా చెప్పబడినది॥

శ్లో॥ తతఃమేత న్మహాబాహో సత్యంబ్రూహి మమాచలం।
త్వత్తోవిశ్రామమాప్నోమి చేతసాభ్రమతా జగత్॥ ✻

తా ॥ ఓజనక మహారాజా నేన్నునిశ్చయించుకున్న యర్థమున్ను మీరుచెప్పిన యర్థమున్ను వాస్తవమా, నాకు సత్యముగాచెప్పుముజగత్తునుగురించి నేనునిశ్చయించుకున్న యర్థము వాస్తవమా అవాస్తవమాయని భ్రమించు చిత్తముగల నేను మీఉపదేశముచేత విశ్రాంతిని పొందెదను॥　　　జనకమహారాజు చెప్పుచున్నారు॥

శ్లో॥ నాతః పరతరః కశ్చి న్నిశ్చయో స్త్యపరో మునే।
స్వయమేవత్వ యాజ్ఞాతం గురుభిశ్చ యథాశ్రుతం॥

తా ॥ ఓశుకమహామునీ ఇదియేవాస్తవార్థము. ఇంతకుమించిన వాస్తవములేదు. నీవు స్వబుద్ధిచేతనే ఈయర్థమును తెలుసుకొంటివి. మీతండ్రిగారిచ్చేతకూడా వినియుంటివి॥

శ్లో॥ అవ్యచ్ఛిన్న శ్చిదాత్మైకః పుమానస్తీ హ నేతరత్।
స్వసంకల్ప వశాద్బద్ధః నిస్సంకల్పస్తు ముచ్యతే॥✻

తా ॥ దేశకాలవస్తు పరిచ్ఛేదములేని చిద్రూపుడైన పరమపురుషు డొకడేకలడు. మరియొకటిలేదు ఆపురుషుడుతనసంకల్పమనేమాయాశక్తిచ్చేతనే బద్ధుడై సంసారము ననుభవించును. సంకల్పశూన్యుడాయెనా ముక్తుడగును॥

శ్లో॥ తేనత్వం యాస్ఫుటం జ్ఞాతం జ్ఞేయంస్వస్య మహాత్మనః।
భోగేభ్యో విరతిర్జాతా దృశ్యాద్వా సకలాదిహ॥ *

తా॥ తెలియదగిన నీయర్థము నీకు బాగుగా తెలిసెను మహానుభావుడవైన నీకు సమస్తభోగములయందు సమస్త ప్రపంచమందును విరక్తికలిగెను॥

శ్లో॥ ప్రాప్తం ప్రాప్తవ్య మఖిలం భవతా పూర్ణచేతసా।
నదృశే తపసిబ్రహ్మాన్ ముక్తస్త్వం భ్రాంతిముత్సృజ ॥

తా॥ పరిపూర్ణ చిత్తముగల నీచేత పొందవలసిన ఫలమంతయు పొందబడినది. నీవు ఈమిధ్యా ప్రపంచమ్ందాసక్తి గలవాడవు కాకపోతివి. గనుకనే నీవు ముక్తుడవు భ్రాంతిని విడువుము॥

ఓయిశిష్యా మహాత్ముడైన జనకమహారాజుచే నుపదేశింపబడి స్వపరమాత్మయందు సర్వవ్యాపారో పరమ పూర్వకంబుగా పరమాత్మస్వరూపమందు నిస్సంశయముగా నిష్టగలవాడై యుండెను. గనుక తత్వజ్ఞానము పుట్టినప్పటికి విశ్రాంతిలేని పక్షమందు శుకమహామునికి శ్రీరాములవారికివలె సంశయము కలుగుచుండును. అట్టిసంశయము అజ్ఞానమువలె తత్వజ్ఞానమునకు ప్రతిబంధకమై యుండును॥

గనుకనే భగవద్గీతలయందు చెప్పబడినది॥

శ్లో॥ అజ్ఞశ్చా శ్రద్ధదానశ్చ సంశయాత్మా వినశ్యతి।
నాయం లోకో స్తి నపరో నసుఖం సంశయాత్మనః॥

తా॥ అజ్ఞాన విపర్యయ సంశయములుగల పురుషుడుపురుషార్థమును పొందక నశించిపోవును. అజ్ఞాన విపర్యయములు గలవాడు ఇహలోకమందైనా కొంచెము సుఖమునుపొందును. సంశయచిత్తుడు ఈ లోకమందుగాని పరలోకమందుగాని సుఖము నెప్పటికి పొందనేరడు॥

ఓయిశిష్యా అజ్ఞాన విపర్యములు మోక్షమునుమాత్రము ప్రతిబంధించును. సంశయము భోగమోక్షములను రెంటెని బ్రతిబంధించును॥

సంశయమనగా దేనియందునునిశ్చయబుద్ధిలేకపోవుట. గనుకనే

యెప్పుడు సంసార సుఖములయందు ప్రవర్తించునో అప్పుడు మోక్ష మార్గబుద్ధి సంసారసుఖ ప్రవృత్తి బుద్ధిని నిరోధించును॥

ఎప్పుడు మోక్షమార్గమునందు ప్రవర్తించునో అప్పుడు సంసారబుద్ధి యామోక్షమార్గ ప్రవృత్తబుద్ధిని నిరోధించును॥

గనుక సంశయాంతఃకరణము గలవాడు ఇహలోక పరలోకములయందును నొకసుఖమైనా పొందనేరడు॥

ఓయిశిష్యా ఈసంశయ విపర్యయములకే అసంభావనావిపరీత భావనలను పేర్లుగలవు॥

శ్లో॥ భావనా విపరీతాయా యాచా సంభావనా శుక ।
కురుతే ప్రతిబంధం సా తత్వజ్ఞానస్య చాపరా॥ అని॥

తా॥ విపరీత భావనయనేదిన్ని అసంభావన యనేదిన్ని తత్వజ్ఞానమునకు ప్రతిబంధకములు. ఇవిగాక నితరములు ప్రతిబంధకములు కానేరవు. జీవాభిన్న బ్రహ్మస్వరూపమును ప్రపంచ మిథ్యాత్వమును కేవలజ్ఞానముయొక్క మోక్షసాధనత్వమున్ను శాస్త్రము ప్రతిపాదించనేరదనేబుద్ధి అసంభావనయని చెప్పబడును. శాస్త్రము జీవేశ్వరభేదమును ప్రపంచ సత్యత్వమును కర్మసముచ్చిత జ్ఞానముయొక్క మోక్షసాధనమునే తాత్పర్యముచేత ప్రతిపాదించుననేబుద్ధివిపరీతభావన యనబడును॥

గనుక ఓయిశిష్యా ఈభావనాత్రయ నివారణముగల మహానుభావునిగురించి శ్రీభాగవతమునందుకూడా చెప్పబడియున్నది॥

శ్లో॥ దేహంచ నశ్వర మవస్థిత ముత్థితంవా।
సిద్ధో నపశ్యతి యతోధ్య గమత్స్వరూపం।
దైవా దుపేత మథదైవ వశాదపేతం।
వాసోయదా పరికృతం మదిరా మదాంధః॥

తా॥ బ్రహ్మతత్వ సాక్షాత్కారముగల మహానుభావుడు నిరంతరము బ్రహ్మానుసంధాన తత్పరుడైయున్నందున నశించు స్వభావముగల యీశరీరము కూర్చొనియుండినా లేక నిలచియుండినా ప్రారబ్ధ కర్మప్రాబల్యమువలన తనతోకూడియుండినా లేక తన్నువిడచిపోయినా

దీనిని మద్యపానపరవశుడైన పురుషుడు తనపైవస్త్రము నేప్రకారము నెరుగకయుండునో ఆప్రకారముగానే యెరుగక యుండును॥

వసిష్ఠమహామునియు నీప్రకారముగానే చెప్పియున్నారు॥

శ్లో॥ పార్శ్వస్థ బోధితాసంతః పూర్వాచార క్రమాగతం।
ఆచార మాచరంత్యేవ సుప్తబుద్ధవ యాదిహా॥

తా॥ బ్రహ్మవేత్తలగువారు బ్రహ్మస్వరూపానుసంధానమగ్నులైనందున బాహ్యప్రపంచము నేమియు నెరుగకయుండి పార్శ్వమందున్న శిష్యులచేత బోధించబడినవారై సాధనదశయం దాచరించిన క్రమము ననుసరించి నిత్యనైమిత్తికకర్మలను శరీరయాత్రోపయుక్తవ్యాపారములను సుప్తప్రబుద్ధునివలె నీలోకమునం దాచరించుచుందురు॥

ఇందుకు శ్రుతికూడా చెప్పుచున్నది॥

శ్రుతి॥ ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావా నేష బ్రహ్మవిదాంవరిష్టః॥

తా॥ బ్రహ్మతత్వజ్ఞానముగల పురుషుడు చిత్తవిశ్రాంతితారతమ్యముచేత ఆత్మక్రీడుడని ఆత్మరతుడని క్రియావంతుడని బ్రహ్మవిద్వరిష్ఠుడని నాలుగు విధములుగా చెప్పబడునని శ్రుత్యర్థము॥

ఓయిశిష్యా ఇచ్చట నలుగురు బ్రహ్మవేత్తలు తెలియబడుచున్నారు. అందులో మొదటివాడు బ్రహ్మవేత్తయని రెండవవాడు బ్రహ్మవిద్వరుడని మూడవవాడు బ్రహ్మవిద్వరీయుడని నాలుగవవాడు బ్రహ్మవిద్వరిష్ఠుడని చెప్పబడును॥

ఓయిశిష్యా ఈనలుగురు యోగభూమిక లేడింటిలో నాలుగవభూమి మొదలుకొని క్రమముగా నాలుగుభూమికలను పొందినవారని తెలియుము॥

ఈయోగభూమిక లేడింటిని శ్రీవసిష్ఠమహర్షి చెప్పియున్నారు॥

౧॥ శుభేచ్ఛ॥ శ్లో॥ స్థితఃకిం మూఢఏవాస్మి ప్రేక్షేహంశాస్త్రసజ్జనైః।
వైరాగ్యపూర్వమిచ్ఛేతి శుభేచ్ఛేత్యుచ్యతేబుధైః॥

తా॥ నేను మూఢుడనై యెందుకు నిలచితిని సజ్జనసహవాసముచేత సచ్ఛాస్త్రశ్రవణముచేత తత్వమును దెలిసికొనుటకుయత్నిం

చెదననివైరాగ్యపూర్వకముగా కలుగునట్టి ఇచ్ఛ శుభేచ్ఛయని పండితులచే చెప్పబడినది॥

శ్లో॥ శాస్త్రసజ్జనసంపర్క వైరాగ్యాభ్యాసపూర్వకం।
సద్విచారప్రవృత్తిర్యా ప్రోచ్యతేసావిచారణా॥

తా॥ వేదాంతశాస్త్రములనువిని సాధుజన సహవాసముచేసి ఇహలోక పరలోకవములయందు వైరాగ్యమునుపొంది బ్రహ్మవిచారమునందు ప్రవర్తించుట॥ విచారమనబడును॥ 3 తనుమానసి॥

శ్లో॥ విచారణాశుభేచ్ఛాభ్యా మింద్రియార్థేష్వసక్తతా।
యత్రసాతనుతామేతి ప్రోచ్యతేతనుమానసా॥

తా॥ విచారణచేతను శుభేచ్ఛచేతను విషయవైరాగ్యముతో గూడిన చిత్తము యేదశయందు సూక్ష్మార్థగ్రహణ సామర్థ్యరూపమయిన తనుత్వమునుపొందునో ఆదశ తనుమానసయని చెప్పబడును॥

శ్లో॥ భూమికాత్రితయాభ్యాసంచ్చిత్తేర్థవిరతేర్వశాత్।
సత్వాత్మనిస్థితేశుద్ధే సత్వాపత్తిరుదాహృతా॥

తా॥ ఈచెప్పబడిన మూడుభూములనభ్యసించుటవల్లను విషయములయందుగలిగిన వైరాగ్యదార్ఢ్యమువలనను సత్యజ్ఞానానందాత్మకమయి అవిద్యాది దోషసూన్యమయిన పరమాత్మస్వరూపమునందు చిత్తముదృఢముగానిలుచుట సత్వాపత్తి యనబడును॥

శ్లో॥ దశాచతుష్టయాభ్యాసా దసంసర్గఫలాతుయా।
రూఢసత్వచమత్కారా ప్రోక్తాసంసక్తినామికా॥

తా॥ శుభేచ్ఛాదిభూమికా చతుష్టయాభ్యాసమువలన సర్వవిషయములయందును బొత్తిగా సంసర్గ లేకయుండి పరమాత్మయందు రూఢమయినస్థితి యసంసక్తియనబడును॥

శ్లో॥ భూమికాపంచకాభ్యాసా త్స్వాత్మారామతయాభృశం।
అభ్యంతరాణాంబాహ్యానాం పదార్థానామభావనాత్।
పరప్రయుక్తేనచిరం ప్రయత్నేనావబోధనం।
పదార్థాభావినినామ షష్ఠీభవతిభూమికా॥

తా॥ శుభేచ్ఛాది భూమికాపంచకము నభ్యసించి కేవలస్వస్వరూపమునందే దృఢముగాచేరి యానందించు చిత్తమునకు బాహ్యావిషయములుగాని అంతరవిషయములుగాని కనిపించకయుండుటచేత పరులయొక్క ప్రయత్నముచేతనే చిరకాలమునకు వ్యుత్థానముబొందు పురుషునియొక్క దశపదార్థభావినియను ఆరవభూమికగాచెప్పబడును॥

౭వభూమి॥

శ్లో॥ భూమిషట్కచిరాభ్యాసా ద్భేదస్యానుపలంభనాత్।
యత్స్వభావైకనిష్ఠత్వం సాజ్ఞేయాతుర్యగాగతిః॥

తా॥ వెనక ఆరుభూముల నభ్యాసము చేసినందున భేదప్రపంచమెప్పటికిని తోచనందున సర్వకాలసర్వావస్థలయందు పరబ్రహ్మస్వరూపమునందు నిష్ఠకలిగియుండి పరప్రయత్నమువలననైనా వ్యుత్థానమును పొందకయుండుటతురీయమనే యేడవభూమికగాచెప్పబడును

ఓయిశిష్యా మొదటిభూమికాత్రయమునందును ప్రపంచము తోచుచుండును గనుక నీమూడుభూమికలును జాగ్రదవస్థయనబడును॥

నాలవభూమియందు ప్రపంచము స్వప్నమువలె తోచుచుండును గనుక ఈనాలవభూమికను వసిష్టమహామునివలన చెప్పబడినది॥

శ్లో॥ అద్వైతేస్థైర్యమాయాంతే ద్వైతేప్రశమంగతే।
పశ్యంతిస్వప్నవల్లోకం చతుర్థీంభూమికామితాః॥

తా॥ చిత్తమునం దద్వితీయపరబ్రహ్మస్వరూపము స్థైర్యమును పొందగానే ద్వైతప్రపంచమంతయు ప్రకాశించక శాంతిని పొందియుండును॥

ఇట్టినాలుగవ భూమికను పొందినమహానుభావుడు ఈప్రపంచమును స్వప్నప్రపంచమును జూచినట్లు మిథ్యగాచూచుచుండును॥

ఓయిశిష్యా ఈయోగభూమికలు దేవత్వాదిప్రాప్తి సాధనములనే యర్థము కృష్ణార్జునులయొక్క రామవసిష్ఠులయొక్కయు ప్రశ్నిప్రతివచనములవల్ల తెలియబడుచున్నది॥

శ్లో॥ అయతిఃశ్రద్ధయోపేతః యోగాచ్చలితమానసః।
అప్రాప్యయోగసంసిద్ధిం కాంగతింకృష్ణగచ్ఛతి॥

తా॥ మోక్షమార్గమునందు అల్పప్రయత్నమును చేసినపురుషుడు గురు వేదాంతవాక్యములయందు శ్రద్ధయును్ను శమదమాది గుణములును్ను కలవాడై గురుసమీపమునకుబోయి వేదాంతవాక్య శ్రవణమును చేయుచుండి తత్వసాక్షాత్కారమును పొందకనే మధ్యకాలమునందు మృతిబొందిన నేమిగతిని పొందును॥

శ్లో॥ కచ్చిన్నోభయవిభ్రష్టః ఛిన్నాభ్రమివనశ్యతి।
అప్రతిష్ఠోమహాబాహో విమూఢోబ్రహ్మణఃపథి।

తా॥ బ్రహ్మాత్మైక్యజ్ఞానములేనివాడైనందున ముక్తినిబొందక కర్మలను ఉపాసనలను విడచినందున స్వర్గలోకబ్రహ్మలోకములనుబొందక ఉభయభ్రష్టుడై చెదరిపోయిన మేఘమువలె నశించిపోడుగదా॥

* శ్రీకృష్ణమూర్తిచే చెప్పబడిన యుత్తరము. *

శ్లో॥ పార్థనైవేహనాముత్ర వినాశస్తస్యవిద్యతే।
నహికల్యాణకృత్కశ్చి ద్దుర్గతింతాతగచ్ఛతి॥

తా॥ ఓయర్జునా బ్రహ్మవిద్యావిచారము చేయుపురుషుడు ఈ లోకమునందుగాని పరలోకమునందుగాని చెరుపునుపొందడు॥

పుణ్యకార్యములను జేయువానికి యీలోకమున నపకీర్తిగాని పరలోకమునందు నరకముగాని కలుగనేరదు॥

శ్లో॥ ప్రాప్యపుణ్యకృతాంలోకా నుషిత్వాశాశ్వతీస్సమాః।
శుచీనాంశ్రీమతాంగేహే యోగభ్రష్టోభిజాయతే॥

తా॥ బ్రహ్మసాక్షాత్కారముకొరకు ప్రయత్నమునుచేయుచు సాక్షాత్కారము కలుగకముందే మరణించినపురుషుడు మరణకాలమునందు భోగవాసనలు కలవాడై మరణించిన అశ్వమేధాది మహాపుణ్యకార్యములనుచేసిన మహానుభావులుపొందే బ్రహ్మలోకాదిలోకములను అర్చిరాది మార్గమువలన ప్రవేశించి యచ్చట సమస్తభోగములను

అనుభవించి తరువాత నీలోకమునందు ఆచారవంతులై మహాసాం
మ్రాజ్యముగల క్షత్రియోత్తముల వంశములయందు జన్మించును॥

ఇట్టిజన్మ జనకాదులకుకలదు॥

ఓయిశిష్యా భోగవాసనలులేకనే కేవలముగామరణించిన మర
ణానంతరమవ్యహిత కాలమునందే బ్రహ్మజ్ఞానముగల బీదబ్రాహ్మణుల
యొక్క వంశమునందు శ్రీశుక జడభరతాదులవలె జన్మించును॥

రాజవంశములో జన్మించుటదుర్లభము బీదబ్రహ్మజ్ఞానుల వంశ
మందు జన్మించుట యంతకంటే నిండాదుర్లభము॥

ఓశిష్యా ఈవిషయమునందే శ్రీరాములువసిష్ఠమహర్షినినడుగుచున్నారు

ఓస్వామీ సత్వాపత్తియనే నాలవభూమికను పొందినవానికి
విదేహకైవల్యము నిశ్చయముగా గలదుగాని శుభేచ్ఛయనే మొదటి
భూమికనుగాని విచారణయను రెండవభూమికనుగాని తనుమానస
యను మూడవభూమికనుగాని పొంది అప్పుటనే మృతినొందినవానికి
యేమిగతిగలుగును॥ ఇందుకు వసిష్ఠమహర్షి చెప్పుచున్నారు॥

శ్లో॥ యోగభూమికయోత్క్రాంత జీవితస్యశరీరిణః।
భూమికాంశానుసారేణ క్షీయతేపూర్వదుష్కృతం॥

ఓరామచంద్రా మొదటియోగభూమికలు మూడింటిలో మర
ణించినవానికి ఆయాభూమికా స్వభావము ననుసరించి పూర్వపాప
ములు నశించును అనగా మొదటిభూమికలోనుండి మృతినొందినవానికి
కొంచెముపాపమున్ను రెండవభూమికలోనుండి మరణించినవానికి మ
రికొంత యెక్కువపాపమున్ను మూడవభూమికలోనుండి మృతినొందిన
వానికి యింకాయెక్కువపాపమున్ను నశించును॥

శ్లో॥ తతస్సురవిమానేషు లోకపాలపురేషుచ।
మేరూపవనకుంజేషు రమతేరమణీసఖః॥

తా॥ పాపనాశతారతమ్యము ననుసరించి దేవతల విమాన
ములయందు ఇంద్రాది లోకపాలకుల పట్టణములయందు మేరుపర్వత
దివ్యోద్యానములయందు రంభాద్యప్సరలతో క్రీడించును॥

శ్లో॥ తతస్సుకృతసంభారే దుష్కృతేచపురాకృతే।
భోగక్షయంపరిక్షీణే జాయంతేయోగినోభువి॥
శుచీనాంశ్రీమతాంగేహే గుప్తేగుణవతాంసదా॥

తా॥ ఈప్రకారముగా ననేకసంవత్సరములు క్రీడించినతరువాత పూర్వజన్మకృతపుణ్యమున్ను పాపమున్ను నశించగానే తిరిగి భూమిలో సదాచారసంపన్నులయి మహారాజైశ్వర్యముగల క్షత్రియోత్తముల వంశములో జన్మించుదురు॥

ఓయిశిష్యా ఈజన్మమందు పూర్వజన్మములో నభ్యసించిన భూమికలను అనాయాసముగా లభించి వాటికి పైభూమికలను సాధనాభ్యాసక్రమముచే పొందును॥ ఓయిశిష్యా యిందుచేత యోగభూమికలు పుణ్యలోకప్రాప్తి సాధనములని తెలియుచున్నది. యసిన॥ ఓపరమగురో యోగభూమికలు పుణ్యలోక సాధనలని యంగీకరించదగియున్నదిగాని ఈయోగభూమికలు తపస్సనిచెప్పుటకు ప్రమాణములేదేయని సందేహించగా॥ ఇందుకు ప్రమాణము శ్రుతి తైత్తిరీయశాఖ॥

శ్రుతి॥ తపసాదేవా దేవతామగ్రఆయన్ తపసర్షయస్సువరన్వవిందన్॥

తా॥ పూర్వకల్పమునందు కొందరుపురుషులు దేవత్వమునుపొందనిచ్ఛగలవారై తపస్సునాచరించి ఈకల్పముయొక్క మొదటను దేవత్వమునుబొందిరి భృగ్వాదిఋషులు తపస్సుచేతనే స్వర్గలోకమునుబొందిరని శ్రుత్యర్థము॥ ఓయిశిష్యా ఈసప్తభూమికలను తపస్సని నిస్సందేహముగా చెప్పతగియున్నది॥ గనుకనేస్మృతియందుచెప్పియున్నది॥

శ్లో॥ మనసశ్చేంద్రియాణాంచ ఏకాగ్ర్యంపరమంతపః।
తజ్జ్యాయస్సర్వధర్మేభ్యః సధర్మఃపరఉచ్యతే॥

తా॥ మనస్సు చక్షురాదింద్రియములు ఏకాగ్రములై ఉండుటయే శ్రేష్టమయినతపస్సు ఇదిసర్వధర్మములకంటె ఉత్తమమైనధర్మము ఇదియేపరమధర్మమని మునులచే జెప్పబడినది॥ ఓయిశిష్యా విచారించగా ఈన్యాయప్రకార మీతపస్సుచేత పొందతగిన జన్మాంతరములేదు అయినా లోకసంగ్రహము కొరకు నిర్వికల్పసమాధి తపస్సని చెప్పబడినది॥

గనుక భగవద్గీతలయందు శ్రీకృష్ణమూర్తిచే చెప్పబడినది॥

శ్లో॥ లోకసంగ్రహమేవాపి సంపశ్యన్‌కర్తుమర్హసి॥

తా॥ లోకసంగ్రహమునైనా యపేక్షించి నిష్కామ కర్మయోగాది యోగములను ఉత్తమాదికారి యనుష్ఠించవలయునని భావము॥

ఓయిశిష్యా లోకసంగ్రమనగా సన్మార్గమునందు లోకులను ప్రవర్తింపజేయుట ఇట్టిసన్మార్గమందుప్రవర్తింప తగినలోకులు సిష్యుడని భక్తుడని తటస్థుడని మూడువిధములు అందులోశిష్యుడు యోగాభ్యాసరతుడైన గురువు అంతర్ముఖుడైయుండెనా అట్టిగురువునందు ప్రామాణికత్వబుద్ధి విశేషముగాగలిగి యాగురువుచేత నుపదేశింపబడిన తత్వార్థమునందు పరమ విశ్వాసముగలిగినవాడై శీఘ్రముగా చిత్తవిశ్రాంతిని బొందును॥ కనుకన్నేశ్రుతియందీప్రకారము చెప్పబడినది॥

శ్రుతి॥ యస్యదేవేపరాభక్తి ర్యథాదేవేతథాగురౌ।
తస్యైతేకథితాహ్యర్థాః ప్రకాశ్యంతేమహాత్మనః॥

తా॥ ఎవనికి పరమేశ్వరునియందు పరమభక్తిగలిగియుండునో పరమేశ్వరునియందువలె గురువునందుకూడా పరమభక్తి గలిగియుండునో అట్టిమహాత్ముడైనవానికి గురువువలన నుపదేశింపబడిన యర్థములు విస్పష్టముగాప్రకాశించును॥

ఈయర్థము స్మృతియందుకూడా చెప్పబడినది॥

శ్లో॥ శ్రద్ధావాన్‌లభతేజ్ఞానం తత్పరస్సంయతేంద్రియః।
జ్ఞానంలబ్ధ్వాపరాంశాంతి మచిరేణాధిగచ్ఛతి॥

తా॥ బాహ్యేంద్రియాంతరేంద్రియ నిగ్రహముగల పురుషుడు గురువునందును గురూపదిష్టార్థమునందును శ్రద్ధకలవాడై తత్వజ్ఞానమును పొందును తత్వజ్ఞానముపొంది త్వరలోనే సర్వాధికమైన చిత్తవిశ్రాంతిని పొందును॥ ఓయిశిష్యా యికను భక్తుడగుపురుషుడు అన్నప్రదాన సివాసకల్పనాది పూజలవలన యోగిని సేవించి ఆయోగియొక్క తపస్సును తానుగ్రహించును॥

ఈయర్థముశృతియందు చెప్పబడినది॥

శ్రుతి॥ తస్యపుత్రా దాయముపయంతి। సుహృదస్సాదుకృత్యాం।ద్విషంతః పాపకృత్యాం॥ అని॥

తా॥ ఆతత్వజ్ఞుడగు యోగియొక్క గృహక్షేత్రాది ద్రవ్యమును పుత్రులు గ్రహింతురు అన్నదానాది పూజలచేత వారిని ఆదరించు స జ్జనులు వారియొక్క పుణ్యమును గ్రహింతురు అధిక్షేప తిరస్కార ప రిహాసాదుల యోగులన నాదరించువారు ఆయోగులయొక్క పాపకృ ములను గ్రహింతురనియర్థము॥ తటస్థుడగువాడు ఆస్తికుడని నాస్తికుడని రెండువిధములు ఆస్తికుడనగా పరలోకము కలదని ఈశ్వరుడు కలడని వేదశాస్త్రములు సత్యములనే జ్ఞానముకలవాడు॥ నాస్తికుడనగా యివి యేవియు లేవనువాడు॥ ఇందులో ఆస్తికుడు యోగియొక్క సన్మార్గా నుష్ఠానమునుజూచి తానుకూడా అట్టి సన్మార్గమునందు సంచరించుచుం డును॥ ఓయిశిష్యా జీవన్ముక్తికి రెండవప్రయోజనము తపస్సనియేర్పడి నది॥ మూడవప్రయోజనము విసంవాదాభావము॥ విసంవాదాభావమ నగా నితరజనులతో వివాదములేకపోవుట॥ ఈవిసంవాదము కలహ మని నిందయని రెండువిధములు॥ యిందులో క్రోధాదివాసనలు నశిం చి శుద్ధసత్వప్రధానుడైన యోగితో లౌకికపురుషులు కలహించుట కవకాశమే యుండనేరదు॥

స్మృతి॥ శ్లో॥ క్రుధ్యంతంనప్రతిక్రుధ్యే। దాకృష్టః కుశలంవదేత్।
అతివాదాంతితిక్షేత నావమన్యేతకంచన॥

తా॥ యోగాభ్యాసపరుడైనపురుషుడు తనయందుకోపగించు చునే వానిగూర్చి తిరిగి కోపగించుకొనగూడదు ఇతరుల కోపవాక్య ములన్నిటిని తనకు కుశలవాక్యములని పలుకవలయును ఇతరులు తన్ను తిట్టుటను సంహించవలయును యెటువంటి మనుష్యునైనా అవమాన పరచకూడదు॥ ఈయోగియొక్కస్థితి ఒకస్మృతియందుచెప్పబడినది॥

శ్లో॥ యన్నసంతునచాసంతం నాశ్రుతంనబహుశ్రుతం।
నసువృత్తంనదుర్వృత్తం వేదకశ్చిత్సబ్రాహ్మణః॥

తా॥ ఏపురుషుడు మరియొకపురుషుని ఉత్తమజాతికలవాడనిగాని మూర్ఖుడనిగాని హీనజాతికలవాడనిగాని పండితునిగాగాని మంచియాచారముగలవానిగాగాని దూరబారముకలవానిగా గాని యెరుగడో అట్టిపురుషుడే యతియని జీవన్ముక్తుడని చెప్పబడును॥ ఓపరమగురో శాస్త్రజ్ఞుడు యోగితోటి శాస్త్రార్థమందు వివాదమునుపొందునా లేక యోగయొక్క చరిత్రమునందు వివాదమునుబొందునా॥

శ్రుతి॥ తమేవైకంజానదాత్మానమన్యావాచోవిముంచథ॥

శ్రుతి॥ నానుధ్యాయేద్బహూన్‌శబ్దాన్ వాచోవిగ్లాపనంహితత్॥

తా॥ అనుశృతులననుసరించి యోగీశ్వరుడు పరశాస్త్రప్రమేయములను దూషించడుగనుక శాస్త్రవేత్తకు యోగితోటి శాస్త్రప్రమేయమందు విసంవాదమునంభవించదు పరశాస్త్రప్రమేయములను దూషించితేగదా పరశాస్త్రవేత్తలు కలహించుదురుద్యుభూమ్యాదిప్రపంచమున కధిష్ఠానమైన యాపరమాత్మ నొకనినే తెలుసుకోనుడీ ఇతరమైన వాక్యములను విడువుడీ బ్రహ్మజ్ఞానోపయుక్తములుగాని వాక్యములనన్నిటిని విడువవలయును ఇతరవాక్యముల నుచ్ఛరించుట వాగింద్రియమున కాయాసమేగదాయని శృతిద్వయమున కర్థము॥

యోగయొక్క గుణములను వసిష్టమహర్షి చెప్పియున్నారు॥

శ్లో॥ అర్చ్యతాహృద్యతామైత్రీ సౌమ్యతాముక్తతాజ్ఞతా।
సమాశ్రయంతితంనిత్యం మంతఃపురమివాంగనాః॥

తా॥ ఏయేగుణములు యోగీశ్వరునియందు ప్రవేశించుననగా పూజ్యత్వము సకలజనమనోహరత్వము సకలలోకస్నేహాభావము చంద్రునివలెప్రియదర్శనము సర్వశాస్త్రపరిజ్ఞానము ఇవిమొదలయినగుణములు స్త్రీజనమంతఃపురము నాశ్రయించినట్లు యోగీశ్వరుని నాశ్రయించును॥ సుఖావిర్భావమునుగురించి॥

శ్రుతి॥ సోశ్నుతేసర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా॥అని॥

తా॥ బ్రహ్మాత్మజ్ఞానముగల పురుషుడు అసంకుచిత జ్ఞానస్వరూపమైన బ్రహ్మముతానేఅయి సకలమైనకామములను పొందునని శ్రు

త్యర్థము. ఓయిశిష్యా సద్రూపముచేతను చిద్రూపముచేతను ఆనందరూపముచేతను సర్వపదార్థములయందు ననుగతమైయున్నస్వస్వరూపము ననుసంధించువానికి సర్వభోక్తృత్వముకలదని తైత్తిరీయోపనిషత్తులోవినబడుచున్నది॥ శ్రుతి॥ అహమన్న మహమన్న మహమన్న అహమన్నాదోహ మన్నాదోహ మన్నాదః॥

తా॥ బ్రహ్మతత్వజ్ఞానముగలిగిముక్తినొందినపురుషుడు తనకృతార్థత్వమునుదలచి విస్మయముతో అద్వితీయమై నిరంజనమైన ఆత్మను నేనేఅయినప్పటికి యీలోకమునందుగల అన్నమునుభోక్తను నేనేననిఅనుసంధించుచుండుననిభావము. ఓయిశిష్యా సుఖావిర్భావము మూడువిధములు ౧ - సర్వకామావాప్తి కృతకృత్యత్వము ప్రాప్తప్రాప్తవ్యము అనగా పొందదగినదానిపొందుట ఇందులో సర్వకామావాప్తి సర్వసాక్షిత్వమని సర్వత్ర అకామహతత్వమని సర్వభోక్తృరూపత్వమని మూడువిధములు బ్రహ్మమొదలు స్థావరమువరకుగల సర్వదేహములయందు ననుగతమైన సాక్షిచైతన్యరూపమైన యేబ్రహ్మకలదో అట్టి పరబ్రహ్మను నేనేనని తెలుసుకొనియున్న పురుషుడు సర్వదేహములయందును సర్వకామములకుసాక్షియైయుండుననిభావము. ఓస్వామీ యీలోకములోనొకపురుషుడు తత్వజ్ఞానముగలవాడై లోకవ్యవహారముల చేయుచువిశ్రాంతికలవాడై యుండును మరియొకడు యేకాంతమునందుండి సమాధిచేయుచుండును వీరిద్దరిలోనెవ్వడుశ్రేష్ఠుడుగానుండును. ఈయర్థమువిశధముగాజెప్పవలయుననిన॥

వసిష్ఠమహాముని చెప్పినఉత్తరము.

శ్లో॥ ఇమంగుణ సమాహార మనాత్మత్వే నపశ్యతః ।
అంతశ్శీత లతాయాసౌ సమాధిరభి ధీయతే ॥

తా॥ ఈఆనిత్యమైన దేహేంద్రియమనఃప్రాణాది ప్రపంచమును ఆత్మకాదని తెలుసుకొనియుండే పురుషునకు హృదయమునందు గలిగే యేశీతలత్వముగలదో అనగా రాగద్వేషాదిశూన్యత్వము అదియేసమాధియని చెప్పబడును॥

శ్లో॥ దృశ్యైర్నాస్య సంబంధ ఇతినిశ్చిత్య శీతళః।
కశ్చిత్సం వ్యవహారస్థః కశ్చిద్ధ్యాన పరాయణః॥

తా॥ దృశ్యవస్తువులన్ని కల్పితములైనందున వాటితోటి సంబంధము నాకులేదని తెలిసి అంతఃకరణమునందు రాగద్వేషాదులు లేనివాడై యొకపురుషుడు లోకవ్యవహారములను యథేచ్ఛముగాచేయుచుండును. మరియొకడు సమాధిపరతుడై యుండును॥

శ్లో॥ ద్వావేతౌ రామసుసమౌ అంతశ్చే త్పరిశీతళౌ ।
అంతశ్శీత లతాయాస్స్యా తదనంత తపఃఫలం॥ *

తా॥ వీరిద్దరు నంతఃకరణమునందుసీతళత్వముకలవారైయుండిరా సింహాసమానులుగానేయుండుదురు. అంతశ్శీతళత్వమనునది అనేకతపస్సులయొక్క ఫలము. ఓ ఋశిష్యా శీతళత్వమనగా తృష్ణాదివాసనానివృత్తియని వసిష్ఠమహాముని చెప్పియున్నారు॥

శ్లో॥ అంతశ్శీత లతాయాంతు లబ్ధాయాం శీతలంజగత్ ।
అంతస్తృష్ణోప తప్తానాం దావదాహ మిదంజగత్॥

తా॥ హృదయమునందు శీతళత్వముపుట్టినపక్షమం దీజగత్తుశీతళమైయుండి హృదయములో హాయినికలుగజేయును. తృష్ణయనగా ఆశ ఆయాశచేత హృదయమునందు బాధింపబడువారికి దవాగ్నివలె నీప్రపంచము విదాహమును బుట్టించును॥

శ్లో॥ సమాధిస్థాన కస్థస్య చేతశ్చే ద్వృత్తిచంచలం।
తత్తస్యతు సమాధానం సమమున్మత్త తాండవైః॥

తా॥ సమాధియందుచేరినపురుషునియొక్కచిత్తమువిషయాంతరములనుగ్రహించే వృత్తులచేత చపలమైయుండెనాఅట్టిపురుషునియొక్కసమాధి పిచ్చివాడుచేసేతాండవముతో సమానమైయుండును.అనగా నిష్ప్రయోజనమని భావము.

శ్లో॥ ఏకఏవ విశేషోస్య నసమో మూఢబుద్ధిభిః।
సర్వత్రాస్థా పరిత్యాగా నీరాగ మమలంమనః॥

తా॥ యోగియైన తత్వజ్ఞానముగల జీవన్ముక్తునకు మూర్ఖులతో:

సమానముగాని విశేషమిదియొకటిమేకలదు. అదియేదియనగా బ్రహ్మ లోకాంతైశ్వర్యములయందు అభిలాషలేనందున రాగములేక నిర్మలమైన మనస్సుగలిగి యుండుట॥

శ్రుతి॥ యత్పూర్ణానందైకబోధస్తద్బ్రహ్మాహమస్మీతికృత కృత్యోభవతి॥ ❋

తా॥ యేబ్రహ్మ వేదాంతములయందు పూర్ణానందజ్ఞానస్వరూపుడని పరమాత్మయని ప్రతిపాదింపబడియున్నదో ఆబ్రహ్మనునేనేననిసర్వదాఅనుభవించుచుండే యోగియైన నీపరమహంససన్యాసికృతకృత్యుడైయుండును॥ ఓయిశిష్యా ఈజ్ఞానులు అనేకవిధములుగానుందురు. అదెట్లనిన॥

శ్రుతి॥ ప్రనతద్జ్ఞానో బాలోన్మత్తపిశాచవజ్జడవృత్యా లోకమాచరేత్॥

తా॥ తత్పదార్థమైనబ్రహ్మమును యెరింగిన నతడు బాలునివలెను వెఱ్ఱివానివలెను పిశాచమువలెను వివేకములేనివానివలెను లోకమందుచరింతురు॥ బ్రహ్మవిష్ఠులు నానావిచిత్రచరిత్రంబులనుందురనుటకు దృష్టాంతము॥ జనక, శుక, శౌనక, భరత, యాజ్ఞవల్క్య, వామదేవ, ప్రహ్లాద, గౌతమ, వసిష్ఠ, వాల్మీకి, విశ్వామిత్ర, దూర్వాస, వ్యాస, నారద, కపిలాదులవర్తమానభేదంబులే నిదర్శనంబులుగా నెరుంగునది ఓయివత్సా జ్ఞానామృతముచేత కృతకృత్యుడైనయోగికి దేహవర్ణాశ్రమాది కర్తవ్యంబులేదు. ఇందుకు ఆచార్యస్వాములు చెప్పియున్నారు॥

శ్లో॥ నాహంజాతోన ప్రవృద్ధోననష్టః॥ అనియుమహావాక్యరత్నావళియందు॥ శ్లో॥ జన్మమృత్యుసుఖదుఃఖవర్జితంజాతినీతికులగోత్రవిదూరం॥ అనిచెప్పియున్నదిగనుక కర్తవ్యమువుండినట్లాయెనా తత్వవేత్తగాడు॥ ఈగ్రంధమును యెవరుచదువుచున్నారో వినుచున్నారోవారిసంసారసముద్రమునుసులభముగాదాటిసంసారానకు పరమైనముక్తిపొందుదురు॥ ఈయర్థమందు వసిష్ఠమహాముని శ్రీరామునకుపదేశించినధర్మ మేదనిన॥

శ్లో॥ మహానుభావ సంపర్కా స్సంసారార్ణవ లంఘనే ।
యుక్తస్సం ప్రాప్యతే రామ యధానా రివనావికాత్॥

అనగా మహానుభావుల సాంగత్యము సముద్రమునునోడయెటు వలెదాటించునో అటువలెనే సంసారసముద్రమునుబ్రహ్మవేత్తలుదాటింతురు॥ వత్సా శుభకార్యములకు అనేకవిఘ్నములుకల్గునని గురుగీతలయందుచెప్పియు:

శ్లో॥ [illegible] యత్ర పూ[illegible]ంతి యోగినాం తత్రపూజ్యతా ।
శ్రే[illegible]యాంసి బహువిఘ్నాని శిష్యజాగ్రత జాగ్రత॥ *

తా॥ అనగాపరబ్రహ్మమే తటస్థలక్షణచ్చేత గురురూపమునవచ్చి శిష్యులకు మోక్షమిచ్చుచున్నాడు. కనుక శిష్యులైనయోగులునగుణోపాస్తిగా గురువులనెంతభయభక్తి విశ్వాసములుగల్గి పూజింతురో ఆ యోగ్యులు త్రిలోకములయందున్ను విశేషముగాపూజింపబడుదురు. శుభకార్యములకు అనేకవిఘ్నములుకలుగు గావున శిష్యా బహుజాగ్రతజాగ్రత యనెను॥ శిష్యుండును లేచి [illegible]న యానందబాష్పంబులచే శ్రీగురుచరణారవిందంబుల కభిషేకంబుచేసి హృదయపద్మమందు పుష్పముచేపూజించి పునఃపునః ప్రణామంబులాచరించి మీరద్వితీయులౌటచే స్తుతిచేయంజాలనని అద్వితీయ బ్రహ్మనిష్ఠాభినయముచే స్తుతిగనపరచి శ్రీగురుపాదములపైబడియున్న శిష్యునిదయచేతలేవనెత్తి మోక్షసాంబ్రాజ్య పట్టాభిషిక్తుడవై సత్యజ్ఞానానందాద్వయ బ్రహ్మనిష్టచేనుండుట నీకుస్వభావమేగనుక నీనిష్టకు యేదొకవిఘ్నములేకపోవును గాకయని యాశీర్వదించినీవుబ్రహ్మనిష్ఠుండవని నామమిచ్చి అంతర్ధానంబునొందె॥ అంతటశిష్యుండానందభరితుండై నిరంతర నిత్యానందాద్వయ బ్రహ్మనిష్ఠచే యథేచ్ఛముగానుండెను॥ జీవన్ముక్తిఫలనిరూపణము సమాప్తము.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీబృహద్వాసిష్ఠసిద్ధాంత నిర్ధారణులైన భూమానంద అవధూతస్వాములకు భూమానంద వెంకటరామవిద్యానందనాథులకు ప్రియశిష్యుడనగు బు. కోండలరాయ చిదానందయోగివిరచితంబైన సర్వవేదాంతపరమరహస్య భూమానందబోధప్రకాశిక సమాప్తము॥ ఓంతత్సత్ బ్రహ్మార్పణమస్తు.

భూమానందబోధప్రకాశిక సమాప్తము.